జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 05, ఏప్రిల్ 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



ఏపీ మాడ్యులర్ ఫర్నిచర్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ నూతన డైరీని శుక్రవారం విజయవాడలో ఏపీ చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ బీవీఎన్ రెడ్డి, సెక్రటరీ బీవీ సుబ్బారావు, ట్రెజరర్ ఎస్. సుబ్బారావు, ఈసీ మెంబర్స్ కె.రాజు, ఎన్. శ్యామ్ రెడ్డి పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లు.. రాజ్యసభలో

# పార్టీల దొంగాట

(భూమా బాబు)

ఎట్టకేలకు సునాయాసంగా రాజ్యసభలో వక్ఫ్ బిల్లు ఆమోదం పొందింది. ముస్లింలను నమ్మించి క్రాస్ ఓటింగ్ చేసిన బ్లాక్షీప్ పార్టీలు ఏవి?

వక్ఫ్ (సవరణ) బిల్లు, 2025 రాజ్యసభలో చాలా సుదీర్ఘమైన చర్చ తర్వాత ఓటింగ్‌కు పెట్టబడింది. సుమారు 14 గంటల పాటు సాగిన వాదనలు మరియు చర్చల అనంతరం, 2025 ఏప్రిల్ 4వ తేదీ తెల్లవారుజామున ఈ బిల్లుపై ఓటింగ్ జరిగింది.

వక్ఫ్ బిల్లుపై రాజ్యసభలో జరిగిన ఓటింగ్‌లో ఏయే పార్టీలు అనుకూలంగా ఓటు వేశాయి, అలాగే ఓట్ల మధ్య అంత భారీ వ్యత్యాసం ఎందుకు వచ్చింది అనే వివరాలను తెలుసుకుందాం:



### అనుకూలంగా ఓటు వేసిన పార్టీలు:

ప్రధానంగా, అధికారంలో ఉన్న నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (NDA) కూటమికి చెందిన పార్టీలు ఈ బిల్లుకు మద్దతు తెలిపాయి. ఇందులో భారతీయ జనతా పార్టీ (BJP) ముఖ్యమైనది.

అలాగే, AIADMK వంటి కొన్ని ఇతర పార్టీలు కూడా ఈ బిల్లులోని కొన్ని అంశాలను సమర్థిస్తూ ఓటు వేశాయి. ముఖ్యంగా, మైనారిటీల సంక్షేమానికి తమ పార్టీ కట్టుబడి ఉందని AIADMK సభ్యులు చర్చల సమయంలో తెలిపారు. దీనిని బట్టి వారు బిల్లుకు అనుకూలంగా ఓటు వేసి ఉండవచ్చు. ప్రభుత్వ వాదనలను సమర్థిస్తూ, ఈ బిల్లు ముస్లిం సమాజంలోని పేదవారి సంక్షేమం కోసమేనని బీజేపీ పార్టీ తెలిపింది.

### ఓట్ల మధ్య భారీ వ్యత్యాసానికి కారణాలు:

ప్రభుత్వ బలమైన స్థానం: కేంద్రంలో అధికారంలో ఉన్న NDA కూటమి రాజ్యసభలో కూడా బలమైన స్థానంలో ఉంది. దీంతో, తమకు మద్దతుగా ఉన్న పార్టీల ఓట్లతో బిల్లును సుల భంగా ఆమోదింపజేసుకోగలిగింది.

**వివిధ పార్టీల మద్దతు:** కొన్ని ప్రాంతీయ పార్టీలు కూడా ఈ బిల్లులోని సంస్కరణలను సమర్థించాయి. దీనివల్ల ప్రభుత్వానికి ఎక్కువ ఓట్లు లభించాయి. వైకాపా లాంటి పార్టీలు పైకి వ్యతి రేకంగా మాట్లాడి విప్ జారీచెయ్యకుండా క్రాస్ ఓటింగ్ చేయ దంతో రాజ్యసభలో సులభంగా వక్ఫ్ బిల్లు పాస్ అయ్యింది.

**సంస్కరణల అవసరం:** వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శ కత, జవాబుదారీతనం పెంచేందుకు ఈ బిల్లు అవసరమని ప్రభుత్వం వాదించింది. ఈ వాదనను చాలామంది సభ్యులు సమర్థించారు.

**మైనారిటీల సంక్షేమం:** ఈ బిల్లు మైనారిటీల సంక్షేమానికి ఉపయోగపడుతుందని ప్రభుత్వం చెప్పడం వలన కూడా ఎక్కువ మంది సభ్యులు మద్దతు తెలిపారు.

**విపక్షాల వాదనలు:** అయితే, ప్రతిపక్షాలు ఈ బిల్లును "ముస్లిం వ్యతిరేక" మరియు "రాజ్యాంగ విరుద్ధం" అని విమర్శించాయి. కానీ, వారి వాదనలను మెజారిటీ సభ్యులు ఓటింగులో అంగీకరించలేదు.

ముఖ్యంగా, వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరుల సభ్యులని చేర్చడం, అలాగే ప్రభుత్వ ఆస్తుల మీద వాక్ఫ్ బోర్డులు క్లైయిమ్స్ చెయ్యడం వంటి అంశాల మీద తీవ్ర వాదనలు జరిగాయి. ఈ కారణాల వల్లనే రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఎక్కువ ఓట్లు వచ్చాయి.


రాజ్యసభలో దొంగాట ఆడిన పార్టీల విషయం బట్టబయలైంది. రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు 2023 ఆమోదం పొందింది. రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు 2023పై జరిగిన ఓటింగ్‌లో, బిల్లుకు అనుకూలంగా 128 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 95

మిగతా.. 2లో

## ప్రతి నియోజక వర్గంలో

# 100 పడకల ఆసుపత్రి

- పీహెచ్‌సీ, సీహెచ్‌సీలో వర్చువల్ వైద్యసేవలు
- వైద్యారోగ్య శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి:** రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100 పడకల నుంచి 300 పడకల సామర్థ్యంతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు స్థాపించేలా కార్యాచరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మొత్తం 175 నియోజకవర్గాలకు గాను 100 పడకలకు పైగా సామర్థ్యం ఉన్న ఆస్పత్రులు ఇప్పటికే 70 వరకు ఉన్నాయని, మిగిలిన 105 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ నిర్మాణం జరిగేలా త్వరితిగతిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నిర్మించి, నిర్వహించేలా ఆలోచన చేయాలని, ఇందుకోసం ముందుకొచ్చే సంస్థలకు పరిశ్రమల తరహాలోనే సబ్సిడీలు ఇచ్చే విధానం రూపొందించాలని చెప్పారు. శుక్రవారం సచివాలయంలో ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తృత పరచాలని చెప్పారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని చెప్పారు.

### వర్చువల్ వైద్య సేవలు

విద్య-వైద్య రంగాలు తమ ప్రాధామ్యాలుగా చెప్పిన ముఖ్యమంత్రి...గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులకు చెప్పారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలో వైద్యులు అందుబాటులో లేని సమయంలో రోగులకు వర్చువల్ విధానంలో ప్రాథమిక సేవలు అందేలా చూడాలన్నారు. అనారోగ్యం బారిన పడిన తర్వాత వైద్యసేవలు

మిగతా.. 2లో

## బట్టబయలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫెవికాల్ బంధం

10 లో





## బర్డ్ ఫ్లూపై ఆందోళన అవసరం లేదు

- బాలిక మృతి ఘటనపై ఐసీఎంఆర్ బృందం అధ్యయనం
- వ్యాధి నిరోధక శక్తి లేకపోవడం, అపరిశుభ్ర వాతావరణం, లెప్టోస్పిరోసిస్ కూడా కారణమని నిర్ధారణ
- ఐసీఎంఆర్ బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**అమరావతి:** నరసరావుపేటలో బర్డ్ ఫ్లూ వైరస్ (H5N1) లక్షణాలతో ఇటీవల బాలిక మృతి చెందిన ఘటనపై అధ్యయనం కోసం రాష్ట్రానికి వచ్చిన ఐసీఎంఆర్(ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్) ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. నరసరావుపేటలో పర్యటన అనంతరం తనను కలిసిన ఐసీఎంఆర్ బృందంతో బాలిక మృతికి గల కారణాలను చర్చించారు. బాలిక నుంచి సేకరించిన నమూనాలలో H5N1 లక్షణాలు బయటపడినప్పటికీ, ఇతర అనారోగ్య కారణాలు కూడా బాలిక మృతి చెందడానికి దారితీశాయని బృందం సభ్యులు చెప్పారు. ఉడికించని మాంసం తినడం, చిన్నారి కావడంతో వ్యాధి నిరోధకశక్తి లేకపోవడం, లెప్టోస్పిరోసిస్(ఎలుకల విసర్జన వల్ల వ్యాపించే వ్యాధి), అపరిశుభ్ర వాతావరణం కూడా మృతికి కారణాలుగా తమ

మిగతా.. 2లో



## మంగళగిరిలోని మెజార్టీయే

# నా బలం!

- నాకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పా
- బహిరంగ మార్కెట్ లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై శాశ్వత హక్కు
- కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని బాబుకి చెప్పా
- మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటాం
- మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తా...
- యర్రబాలెంకు చెందిన 248 కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేష్

**మంగళగిరి, మహానాడు:** బహిరంగ మార్కెట్‌లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై పేద ప్రజలకు శాశ్వత హక్కు కల్పిస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేష్.. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం మంగళగిరి డాన్ బాస్కో ఉన్నత పాఠశాల పక్కన ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో యర్రబాలెం గ్రామానికి చెందిన 248 మంది పేద కుటుంబాలకు బట్టలు పెట్టి శాశ్వత ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. తొలుత బొక్కసం సంధ్య, పూర్ణచంద్రరావు దంపతులకు నూతన వస్త్రాలు పెట్టి శాశ్వత ఇంటి పట్టా అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. జీవితంలో మనం తీసుకున్న కొన్ని నిర్ణయాలు మనల్నే మార్చివేస్తాయి. 2019 ఎన్నికల్లో నేనొక

మిగతా.. 10లో



## మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు విధాన పత్రం రూపొందించండి

- జీవన నైపుణ్యాలు పెంపొందించే దిశగా విద్యా విధానం ఉండాలి
- భాష, విషయ పరిజ్ఞానం రెండూ ప్రధానమే
- విద్యా కమిషన్ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు.

క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని, అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం హితవు పలికారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు.

విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు.

ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన

మిగతా.. 2లో





## ఇక 10 నిమిషాల్లోనే

# రిజిస్ట్రేషన్ పూర్తి

- గంటల కొద్ది వేచి ఉండాల్సిన అవసరం లేదు
- స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించిన మంత్రి అనగాని సత్యప్రసాద్
- ప్రస్తుతం 26 జిల్లా కేంద్రాల రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రారంభం
- 296 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దశల వారీగా అమలు
- నాలా బకాయిలన్నీ వన్ టైమ్ సెటిల్మెంట్
- మాది డబ్బు కోసం గడ్డి తినే ప్రభుత్వం కాదు

**అమరావతి:** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ సేవలను శుక్రవారం అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ

మిగతా.. 2లో




4 లో

### రేవంతూ.. ఆ భూముల్ని వదిలేయకూడదూ!



3 లో

### మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం..



## ఆయనేం అన్న.. ఆయనేం మేనమామ?

- మేనకోడలి ఆస్తులు కాజేసిన మేనమామ
- తల్లి, చెల్లిని మోసం చేసిన కొడుకు
- మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్ చరిత్రలో మిగిలిపోతారు
- జగన్‌పై శివమెత్తిన చెల్లి షర్మిల

**అమరావతి:** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌పై ఆయన చెల్లి షర్మిలారెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. మేనకోడలి ఆస్తులను కొట్టేసిన అతనేం మేనమామ? తల్లిని, చెల్లిని కోర్టుకు లాగిన ఆయనే కొడుకు?

మిగతా.. 2లో

## వక్ఫ్ సవరణ బిల్.. సాక్షి సంపాదకీయం


దేశంలోని పెద్దశాతం ప్రజలైన హిందువుల రక్షాణార్థం కేంద్ర ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం వక్ఫ్ సవరణ బిల్. ఇది ఉభయ సభల్లోనూ ప్రజాస్వామ్యబద్ధంగా (లోగడ కాంగ్రెస్ చేసిన ఎమర్జన్సీ చట్టంలా కాకుండా) ఆమోదాన్ని పొందింది.

స్వతంత్ర భారతంలోనే కాదు. గత వెయ్యేళ్లలో హిందువులకు జరిగిన పెనుమేలు ఈ వక్ఫ్ సవరణ చట్టం. ఈ చారిత్రిక ఘట్టానికి ఆనందించకుండా, దేశ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఇవాళ సాక్షి పత్రిక సంపాదకీయం రాసింది. గర్హనీయంబీ గర్హనీయంబీ గర్హనీయం ఇది.

సంపాదకీయం అన్నది పూర్తిగా పత్రిక మాట. ఎడిట్ పేజీలో వచ్చే ఇతర వ్యాసాలు ఆ వ్యాసాల రచయితల మాటలుగా పరిగణించవచ్చు. కానీ సంపాదకీయం మాత్రం పత్రిక మాటే.

వక్ఫ్ సవరణ బిల్ పా(ర్)లమంట్లో ఆమోదం పొందడాన్ని జీర్ణించుకోలేని సాక్షి పత్రిక తన అయిష్టాన్ని, అక్కసును, హిందూ వ్యతిరేకతను వెళ్లగక్కుతున్నట్టు స్పష్టంగా తెలియవస్తోంది! దారుణం ఇది.

దేశంలోని హిందువుల దీర్ఘకాల ఆకాంక్షను





నెరవేర్చిన కేంద్ర ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతను తెలియజెయ్యాల్సిన పాత్రికేయం, ఇలాంటి సంపాదకీయం రాయడం హిందువుల ఆకాంక్షలను, ఆశలను ఆమోదించలేకపోవడమే. ఇందుమూలంగా సాక్షి తన హిందూ వ్యతిరేకతను బహిరంగంగా చాటుకుంటోందా?

ఈ వక్ఫ్ సవరణ చట్టం ప్రజా చట్టంబీ హిందు ప్రజలు కావాలనుకున్న చట్టంబీ హిందు ప్రజలకు కావాల్సిన చట్టం. ఈ దేశంలోని పెద్దశాతం ప్రజలు హిందువులే. ప్రజాస్వామ్య

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 05, ఏప్రిల్ 2025 ‖

## వక్ఫ్ బిల్లు.. రాజ్యసభలో పార్టీల దొంగాట

మొదటి పేజీ తరువాయి..

ఓట్లు వచ్చాయి. దీంతో ఈ బిల్లు ఆమోదం పొందింది.

మద్దతు తెలిపిన పార్టీలు: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మరియు దాని మిత్రపక్షాలు (ఎన్డీఏ) సభలో చర్చలో ఈ బిల్లును వ్యతిరేకించిన ప్పటికీ, చివరి నిమిషంలో తమ విప్‌ను జారీ చేయకుండా మద్దతుగా ఓటేసి దొంగాట ఆడిన పార్టీలు:

బీజూ జనతాదళ్ (బీజేడీ) – 7 మంది సభ్యులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్సీపీ) – 7 మంది సభ్యులు జనతాదళ్ (సెక్యులర్) (జేడీఎస్) – 1 సభ్యుడు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) – 3 సభ్యులు

### వ్యతిరేకించిన పార్టీలు:

ఇండియా కూటమి (ఇండి) – 88 మంది సభ్యులు
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) – 4 మంది సభ్యులు
అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (అన్నాడీఎంకే) – 3 మంది సభ్యులు

### సభకు హాజరు కానివారు:

పట్టాలి మక్కల్ కట్చి (పీఎంకే) సభ్యులు.. నామినేటెడ్ సభ్యులతో సహా మొత్తం 13 మంది ఎంపీలు సభకు హాజరు కాలేదు.

### వివాదాంశాలు:

ఈ బిల్లుపై రాజ్యసభలో తీవ్రచర్చ జరిగింది. ప్రతిపక్ష పార్టీలు ఈ బిల్లులోని కొన్ని అంశాలను వ్యతిరేకించాయి. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ, వాటిపై నియంత్రణకు సంబంధించిన కొన్ని నిబంధన లపై వారు



అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అయితే, ప్రభుత్వం మాత్రం ఈ బిల్లు వక్ఫ్ ఆస్తుల సంరక్షణకు, వాటిని సక్రమంగా వినియోగించడానికి దోహదపడుతుందని వాదించింది.

### చివరి నిమిషంలో మద్దతు:

బీజేడీ, వైఎస్సార్సీపీ, జేడీఎస్, ఎన్సీపీ వంటి పార్టీలు చివరి నిమిషంలో మద్దతు తెలపడం ఈ బిల్లు ఆమోదానికి కీలకంగా మారింది. ఈ పార్టీలు తమ విప్‌ను జారీ చేయకుండా మద్దతు తెలపడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.

ఈ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో, వక్ఫ్ ఆస్తుల నిర్వ హణలో మార్పులు రానున్నాయి. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి.

## ప్రతి నియోజక వర్గంలో 100 పడకల ఆసుపత్రి

మొదటి పేజీ తరువాయి..

అందించే పరిస్థితి నుంచి... ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఆహారపు అలవాట్లను, జీవన విధానాన్ని మార్చుకోవడం ద్వారా హైపర్ టెన్షన్, డయాబెటిస్ వంటి వ్యాధుల నుంచి చాలావరకు బయటపడవచ్చన్నారు.




క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు.

### కొత్తగా 13 డ్రగ్ డీ అడిక్షన్ సెంటర్లు

రూ.32.5 కోట్లతో 25 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయడంతో పాటు, కొత్తగా మరో 13 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సమావేశంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఏజెన్సీ ఏరియాలోని పీహెచ్‌సీల్లో వైద్య ఖాళీల భర్తీ, విజయనగరంలో కొత్తగా 8 డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు, ఎన్టీఆర్, విజయనగరం, బాపట్ల జిల్లాల్లో డయాలసిస్ మెషిన్లు పెంచడం, కొవ్వూరు-నిడదవోలు సీహెచ్‌సీలను అప్‌గ్రేడ్ చేయడం తదితర అంశాలపైన మార్గదర్శకాలు జారీ చేశారు.

### కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్

కుప్పంలో అమలు చేస్తున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అభివృద్ధి చేసిన వినూత్న ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం డిజిటల్ నెర్వ్ సెంటర్ పురోగతి గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి ఆరోగ్య సంరక్షణ అందించడానికి డిజిటల్ నెర్వ్ సెంటర్ దోహదపడుతుంది. దేశంలోనే అత్యధికంగా 4.47 కోట్ల (88 శాతం) మందికి రాష్ట్రంలో అభా కార్డులు జారీ అయ్యాయి.

అలాగే, పీఎం జన్మాన్‌లో భాగంగా టీబీ ఎలిమినేషన్ కింద 82,693 గిరిజనులకు ప్రత్యేకంగా స్క్రీనింగ్ చేయగా 5,072 మందికి పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 10,11,461 మంది గిరిజనులకు స్క్రీనింగ్ చేయగా 1,977 మందికి సికిల్ సెల్ ఎనీమియా పాజిటివ్‌గా తేలింది. రాష్ట్రంలో 95.60 శాతం జనన, మరణాల నమోదు జరిగింది. 13,26,621 శిశు ఆధార్‌లు జారీ అయ్యాయి.

## మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు విధాన పత్రం రూపొందించండి

మొదటి పేజీ తరువాయి..

మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. మనకు



ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు.

వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనాధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు.

విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్.. సాక్షి సంపాదకీయం

మొదటి పేజీ తరువాయి..

ప్రమాణాల పరంగా హిందువుల మాటే నెగ్గాలి హిందువులదే దేశంలో 'పై చేయి' అవాలి. అదే అయింది. హిందువుల ఆకాంక్ష ఫలించింది. వక్ఫ్ సవరణ బిల్ నెరవేరడం అన్న దేశ ప్రయోజనకర పరిణామంలో, ప్రధాన భాగమైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై సాక్షి విషం కక్కింది. దారుణం ఇది. హిందువుల ఓట్లతో ఐదేళ్ల ప్రభుత్వం చేసిన వై.సి.పి. ఈ బిల్ కు వ్యతిరేకం అవడం క్షమార్హం కాదు.

చంద్రబాబు నాయుడు ఈ చట్టానికి అనుకూలంగా వ్యవహరించి.. దేశ హిందూ ప్రజల, రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందారు. ఈ చట్టాన్ని ఆమోదించి చంద్రబాబు తన రాజకీయ జీవితంలో అత్యున్నతమైన పని చేశారుబీ సరైన రాజకీయ నాయకుడుగా నిలిచారు. ఆయనకు అభినందనలు.

హిందు, దేశ ప్రయోజనకర బిల్ పై వ్యతిరేకత వెళ్లగక్కిన సాక్షి ఇకనైనా ఆత్మ సమీక్ష చేసుకోవాలి. హిందువులు కొంటూంటేనే సాక్షి పత్రిక నడుస్తోంది. సాక్షి సంపాదకుడికి, ఎడిట్ పేజ్ ఇన్చార్జ్ కు జీతాలు హిందువుల డబ్బుతోనే వస్తున్నాయి. హిందువుల సొమ్ము తింటూ వాళ్ల రొమ్మే గుద్దుతున్నట్టుగా సాక్షి పాత్రికేయం ఉండడాన్ని ఏమనాలి? ఏం చెయ్యాలి?

ముస్లీములు, క్రిస్టిఅనులు, కమ్యూనిస్టులు మాత్రమే కొంటే సాక్షి ఆదాయం, సంపాదక వర్గం జీతాలు ఇప్పుడున్న మేరకు ఉంటాయా? సాక్షి కార్యాలయంలో కూర్చోడానికి కుర్చీలైనా ఉంటాయా?

సాక్షి యాజమాన్యం, సంపాదక వర్గం మాకు 'హిందువుల డబ్బు వద్దు' అని, సిగ్గున్న నిర్ణయం తీసుకుని ఇలాంటి రాతలు రాయాలి.

'హిందు ప్రజలకు, హిందూ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసే ఏ పాత్రికేయమైనా అధమమైన పాత్రికేయం ఔతుంది'.

సాక్షి తన తప్పుల్ని దిద్దుకుని భవిష్యత్తులోనైనా దేశంలోని పెద్దశాతం ప్రజలతోనూ, ప్రజా ప్రభుత్వాలతోనూ కలిసి పని చెయ్యం నేర్చుకోవాలి. విదేశీ మతం కాదు 'ఏ పాత్రికేయానికైనా దేశ ప్రయోజనాలు మాత్రమే ముఖ్యం, లక్ష్యంగా ఉండాలి'.



- రోచిష్మాన్
9444012279

## ఆయనేం అన్న.. ఆయనేం మేనమామ?

మొదటి పేజీ తరువాయి..

అంటూ శివమెత్తారు.

తల్లి తర్వాత తల్లి అంతటి వాడు మేనమామని, అటువంటి వ్యక్తే తన బిడ్డలకు అన్యాయం చేశారని వైఎస్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. సరస్వతి పవర్ షేర్ల ఎంవోయూపై వైసీపీ అధ్యక్షుడు జగన్ స్వయంగా సంతకం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఇప్పటి వరకు ఒక్క ఆస్తి కూడా జగన్ తనకు ఇవ్వలేదని చెప్పారు.

సరస్వతి పవర్ ప్రాజెక్ట్ షేర్లపై వివాదం నడుస్తున్న నేపథ్యంలో ఆమె మరోసారి తన సోదరుడు జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'షేర్లు బదిలీ చేసుకోవడం కోసం తప్పుడు తేదీలతో దొంగ పత్రాలు సృష్టించారు. మాకు తెలియకుండానే మా పేరిట ఉన్న 51 శాతం వాటాను బదిలీ చేసుకున్నారు. ఈ బదిలీని రద్దుచేసి తమ వాటా తమకే ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ జగన్, భారతి, వారి కంపెనీ క్లాసిక్ రియాల్టీ హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్సీఎల్టీ)లో పిటిషన్ దాఖలు చేశారు' అని షర్మిల చెప్పారు.

ఏప్రిల్ 3 గురువారం ఈ పిటిషన్‌పై రాజీవ్ భరద్వాజ్, సంజయ్ పూరితో కూడిన బెంచ్ విచారణ చేపట్టింది. జగన్, భారతి, క్లాసిక్ రియాల్టీ తరపున సీనియర్ న్యాయవాది, వైసీపీ రాజ్యసభ ఎంపీ ఎస్ నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. 'మా మధ్య సంబంధాలు బాగున్నప్పుడు ప్రేమ, అభిమానంతో సరస్వతీ పవర్‌లో షేర్లు బహుమతిగా ఇచ్చేందుకు ఎంవోయూ జరిగింది. ఆ ఎంవోయూ షరతులతో కూడిన ఒక ఒప్పందం. ఆదాయానికి మించి ఆస్తుల వ్యవహారమై సీబీఐ, ఈడీ పెట్టిన కేసుల్లో భాగంగా ఈడీ ఆ ఆస్తులను అటాచ్ చేసింది. ఆ అటాచ్‌మెంట్లపై హైకోర్టు స్టేటస్ కో విధించింది. ఆ ఆస్తులన్నీ విడుదలయిన తర్వాత షేర్లు గిఫ్ట్‌గా ఇస్తానని ఒప్పందం చేసుకున్న మాట వాస్తవం' అని జగన్ తరఫు న్యాయవాది చెప్పారు.

దీన్ని షర్మిల వ్యతిరేకించారు. "విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను జగన్ గిఫ్ట్‌డీడ్ కింద ఇచ్చారు. ఇచ్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని ఆయన కోర్టుకు వెళ్లారు. స్వయంగా తల్లినే జగన్ మోసం చేస్తున్నారు. తల్లిపై కేసు వేసిన కుమారుడిగా.. మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసిన మేనమామగా ఆయన చరిత్రలో మిగిలిపోతారు. జగన్‌కు విశ్వసనీయత ఉందో.. లేదో.. వైసీపీ వారే ఆలోచించాలి" అని షర్మిల వ్యాఖ్యానించారు.









## సచివాలయంలో అగ్నిప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

**అమరావతి:** వెలగపూడి సచివాలయంలోని రెండవ బ్లాక్‌లో తెల్లవారు జామున చోటు చేసుకున్న అగ్నిప్రమాద ప్రదేశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హెూంమంత్రి అనిత, జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనాతో కలిసి సీఎం చంద్రబాబు పరిశీలించారు. అగ్నిప్రమాదం ఎలా జరిగిందని, ఏ సమయంలో చోటు చేసుకుందని సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రతిచోటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్ బృందం ఎన్ని గంటలకు వచ్చిందని అడిగారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అవసరమైన ఆధారాలను సేకరించిందీ లేనిది అడిగారు.

సచివాలయంలో అన్ని చోట్లా భద్రతా ప్రమాణాలన్నీ పాటిస్తున్నారా లేదా అన్నది ఆడిట్ చేయాలని సూచించారు. అనంతరం మొదటి బ్లాక్‌లోని బ్యాటరీ రూమ్‌ను కూడా సీఎం పరిశీలించారు. ఇటువంటి బ్యాటరీ గ్యాలరీనే రెండవ బ్లాక్‌లో అగ్నిప్రమాదానికి గురైందని సీఎంకు సీఎస్ వివరించారు.

అనంతరం సీఎంఆర్ఎఫ్ విభాగాన్ని పరిశీలిం చారు. అక్కడి అపరిశుభ్రతపై అసంతృప్తిని వ్యక్తం చేసిన సీఎం, 24 గంటల్లో చెత్తనంతా క్లీన్ చేయాలని ఆదేశించారు. పని ప్రదేశాల్లో ఎక్కడా తాత్కాలికంగా కూడా చెత్త కనబడటానికి వీల్లేదని అన్నారు.

## బర్డ్ ఫ్లూపై ఆందోళన అవసరం లేదు

మొదటి పేజీ తరువాయి..

అధ్యయనంలో తేలిందన్నారు. ప్రస్తుతం ఆ పరిసర ప్రాంతంలో ఎలాంటి బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవని, 8 బృందాలతో సర్వే చేపట్టామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. చిన్నారి కుటుంబ సభ్యులతో పాటు... బంధువులు, స్థానికుల నమూనాలు పరీక్షించామని... ఎవరికీ బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవని చెప్పారు. దీనిపై ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదని చెప్పారు. భవిష్యత్‌లో ఇలాంటి కేసులు నమోదుకాకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో యాంటీవైరల్ డ్రగ్స్ సిద్ధం చేశామని అధికారులు తెలిపారు.

## ఇక 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి

మొదటి పేజీ తరువాయి..

మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోడియా, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ ఐజీ హరి నారాయణ, అడిషనల్ ఐజీ ఉదయ భాస్కర్, జాయింట్ ఐజీలు రవికుమార్, సరోజలతో కలిసి స్లాట్ బుకింగ్ అవగాహన కరప్రతాన్ని, పోస్టర్ ను మంత్రి సత్యప్రసాద్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సులభతరంగా సేవలు అందించాలనే సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు చెప్పారు. రిజిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్ అధికారిక వెబ్ సైట్ లో స్లాట్



బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏ రోజు వీలుంటే ఆరోజు ఆ సమయానికి కొచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దీని ద్వారా ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వేచి ఉండాల్సిన అవసరం లేదన్నారు.

అమ్మకందారులు, కొనుగోలుదారులు, సాక్ష్యులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు తమకు కుదిరిన సమయాల్లో వచ్చి పని పూర్తి చేసుకోవచ్చన్నారు. స్లాట్ ఆధారిత అపాయింట్మెంట్లు మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గిస్తాయన్నారు. ఈరోజున మొత్తం 26 జిల్లా ప్రధాన కార్యాలయాల రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని, మొత్తం 296 సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో ఈ స్లాట్ బుకింగ్ సిస్టమ్ దశలవారీగా అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

ఇప్పటికే గాంధీనగర్, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేశామని, ప్రజల నుండి సానుకూల స్పందన వస్తోందని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానం ద్వారా అన్లైన్ లో డేటా ఎంట్రీ చేసి డాక్యుమెంట్ ప్రీపేర్ చేసుకొని ఫీజు కూడా కట్టేసి ఆ తర్వాత స్లాట్ బుక్ చేసుకుంటే సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వచ్చిన 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తయిపోతుందన్నారు. ఒక వేళ స్లాట్ బుకింగ్ చేసుకోలేకపోయిన వారు సబ్ రిజిస్టార్ ఆఫీసుకు వస్తే సాయంత్రం ఐదు గంటల తర్వాత రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు.

ప్రభుత్వ సెలవు రోజుల్లో కూడా రూ.ఐదు వేల రూపాయల ప్రత్యేక ఫీజు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేస్తా మని చెప్పారు. ఉగాది,రంజాన్ పండుగల సందర్భంగా వరుసగా వచ్చిన మూడు రోజుల సెలవుల్లో దాదాపు రూ.74 కోట్ల రూపాయల రిజిస్ట్రేషన్ ఆదాయం లభించిందన్నారు. రిజిస్ట్రేషన్ తర్వాత ఆటోమ్యూటేషన్ను సులభతరం చేయడం కోసం రిజిస్ట్రేషన్ సాఫ్ట్ వేర్ ను రెవెన్యూ డేటాబేస్ తో అనుసంధానం చేశామన్నారు. MA & UD, DTCP వంటి ఇతర శాఖలతోనూ అనుసంధానం ప్రారంభించామని, ఈ ప్రక్రియ 2025 ఏప్రిల్ 15వ తేదీ నాటికి పూర్తవుతుందని తెలిపారు.

ఈ అనుసంధానంతో ఆస్తిపై యాజమాన్యం ఉన్న వ్యక్తి మాత్రమే రిజిస్ట్రేషన్ చేయగలుగుతారని చెప్పారు. డబుల్ Registration, impersonation, మరియు నకిలీ డాక్యుమెంట్ల సృష్టి లాంటి రియల్ ఎస్టేట్ మోసా లను నివారించేందుకు శాఖ అనేక చర్యలు తీసుకుం దన్నారు. Aadhaar సేవలను Registration ప్రక్రి యలో అనుసంధానం చేయడం జరిగిందన్నారు. డాక్యుమెంట్లను సమర్పించినప్పుడు పార్టీల డిజిటల్ సంతకాలు కూడా తీసుకోబడతాయని, ఈ విధంగా Aadhaar ఆధారంగా Registrationలో ఆధారిత గుర్తిం పును ప్రారంభించిన మొదటి రాష్ట్రం కేంద్ర ప్రభుత్వ భూ వనరుల శాఖ నుండి ప్రశంసలు అందుకున్నామని చెప్పారు.

పేద ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో రెవెన్యూ శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామ న్నారు. అభివృద్ధికి ఆటంకంగా ఉన్న, భూ యజమా నులకు ఇబ్బందిగా ఉన్న నాలా యాక్ట్ ను రద్దు చేస్తున్నామన్నారు. నాలా యాక్ట్‌కు సంబంధించి ఇప్పటి వరకు ఏవైనా బకాయిలు, అపరాధ రుసుములు ఉంటే వన్ టైమ్ సెటిల్మెంట్ చేస్తామన్నారు.

2024–25 ఏడాదికి రిజిస్ట్రేషన్ ఆదాయం తగ్గిందని అవినీతి పుత్రిక సాక్షి వార్తలు రాసిందని, అయితే డబ్బు కోసం గడ్డితినే ప్రభుత్వం మాది కాదని అన్నారు. పేదల అభ్యున్నతి తోపాటు, అభివృద్ధిని కూడా సాధిస్తూ ఆదాయాన్ని పెంచుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వం భూ అరచాకాలు చేసిందని, ఫ్రీ హెూల్డ్ పేరుతో పెద్ద కుంభకోణానికి పాల్పడిందని విమర్శించారు.

రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోదియా మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ల శాఖలో వరుసగా తీసుకొస్తున్న సంస్కరణల కారణంగా అవినీతి తగ్గిపోయి పారదర్శకత పెరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఫేస్ లెస్, పేపర్ లెస్, క్యాష్ లెస్‌గా రిజిస్ట్రేషన్లు జరపాలనేది తమ లక్ష్యమని చెప్పారు.

### స్లాట్ బుకింగ్ విధానం ఇలా:

రిజిస్ట్రేషన్ల శాఖ అధికారిక వెబ్ సైట్ registration.ap.gov.in లోని పబ్లిక్ డేటా ఎంట్రీ సిస్టమ్ ద్వారా డేటా అంతా ఎంట్రీ చేసి అప్లికేషన్ నెంబర్ ను పొందాలి. ఆ తర్వాత స్లాట్ బుకింగ్ మాడ్యూల్ లో అప్లికేషన్ నెంబర్ ను ఎంటర్ చేసి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది.

ఆ తర్వాత ఆరోజు నుండి 15 రోజుల వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు. ఈ 15 రోజుల్లో ఖాళీగా ఉన్న స్లాట్ ను డైనమిక్ గా వైబ్ సైట్ ఎప్పుడూ చూపిస్తూ ఉంటుంది.

## గ్రేటర్ నేతలతో కేసీఆర్ భేటీ

### - బీఆర్ఎస్ రజతోత్సవ సభపై చర్చ

**హైదరాబాద్:** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో అధినేత కేసిఆర్ అధ్యక్షతన, హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం జరిగింది.

శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో... పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ తో సహా...మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబిత ఇంద్రా రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్ రావు, వాణి దేవి, దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే లు, మాధవరం కృష్ణ రావు, మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మా రెడ్డి, డి. సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేష్,, మాజీ ఎమ్మెల్యేలు పార్టీ నేతలు, కొప్పుల మహేష్ రెడ్డి, డా. మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి, మన్నె గోవర్ధన్ రెడ్డి, జయసింహ ,మాజీ చైర్మన్ మన్నె



కృశాంక్, మాజీ చైర్మన్ గజ్జెల నగేష్, కుమారి నివేదిత సాయన్న, పంజుగుల శ్రీశైల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి, పార్టీ నేత కల్వకుంట్ల వంశీధర్ రావు... తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 05, ఏప్రిల్ 2025



## కిషన్‌రెడ్డి గారూ.. అన్నీ మీకేనా?

- గులాంగిరి చేసేవాళ్లకే టికెట్లు ఇస్తారా?
- ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై ఎమ్మెల్యే రాజాసింగ్ ఆగ్రహం

**హైదరాబాద్:** బీజేపీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతమ్ రావును ప్రకటించడంపై గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పార్లమెంటు నియోజకవర్గానికే పదవులు ఇస్తారా? హైదరాబాద్‌లో ఇంక బీజేపీ అభ్యర్థులే లేరా? అని కిషన్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. మిగతా నేతలను పక్కన పెడుతున్నారని ఆరోపించారు. పార్టీ అధిష్ఠానానికి సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఎందుకు కనిపించడం లేదని నిలదీశారు. మీకు గులాంగిరి చేసేవారికే పదవులు, టిక్కెట్లు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు.









# మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం..

- ఇళ్ల పట్టాల పంపిణీ తొలి అడుగు మాత్రమే
- పట్టాల కోసం గతంలో జిరాక్స్ లకే వేలు వెచ్చించిన పరిస్థితి
- అయినా ఎవరూ న్యాయం చేయలేదు, నేడు రూపాయి అవినీతి లేకుండా పట్టాల పంపిణీ
- మంగళగిరి బాధ్యతను నా భుజస్కంధాలపై మోస్తున్నా....
- ఇచ్చిన హామీ నిలబెట్టుకునేందుకే ఈ రోజు మీ ముందుకు వచ్చా...
- నీరుకొండలో 99, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన 199 కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి నారా లోకేష్


**మంగళగిరి, మహానాడు:**
ఇళ్ల పట్టాల పంపిణీ తొలి అడుగు మాత్రమే అని, అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేష్.. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం మంగళగిరి డాన్ బాస్కో ఉన్నత పాఠశాల పక్కన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో నీరుకొండ గ్రామం, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన పేద కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలను మంత్రి లోకేష్ బట్టలు పెట్టి స్వయంగా అందజేశారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం





ఉంటున్న నీరుకొండకు చెందిన 99 మంది, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన 199 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఒక ఐడియా జీవితాన్నే మార్చేస్తుంది.

2019లో మంగళగిరిలో పోటీచేయాలనే ఐడియా వచ్చింది. నాకు పరిచయం లేని నియోజకవర్గం ఇది. 21 రోజుల ముందు నాకు టికెట్ ఇచ్చారు. నేనేంటో మీకు తెలియదు, మీ సమస్యలేంటో నాకు అర్థం కాలేదు. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయా. దాంతో కసి పెరిగింది. ఓడిపోయిన రెండో రోజు నుంచే కష్టపడి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని ఆనాడే నిశ్చయించుకున్నాను. ప్రతిపక్షంలో ఉన్న ఐదేళ్లు మీకోసమే అహర్నిశలు కష్టపడ్డా. 26 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ఎన్టీఆర్ సంజీవని పెట్టి ఉచితంగా వైద్యం అందించాం. ఇంట్లో పెళ్లి జరిగితే బట్టలు పెట్టాం. నీటి సమస్య ఉంటే వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు అందించాం. నైపుణ్య శిక్షణ అందించి యువతకు ఉద్యోగాలు కల్పించాం. సొంత నిధులతో మంగళగిరి ప్రీమియర్ లీగ్‌ను ఏర్పాటుచేసి క్రికెట్‌ను ప్రోత్సహించాం. వర్షాకాలంలో



గ్రామాలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోతే గ్రావెల్ ను, డస్ట్‌ను అందించాం.

### మంగళగిరి ప్రజలు చరిత్ర తిరగరాశారు

2024 ఎన్నికల సందర్భంగా రచ్చబండ నిర్వహించి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకున్నా. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఆనాడు ప్రజలు నన్ను కోరారు. మేం నివసిస్తున్న ఇళ్లకే పట్టాలు ఇవ్వాలని కోరారు. దూరంగా ఇస్తే పనులకు వెళ్లేందుకు ఇబ్బందులు పడతామని చెప్పారు. 53వేల మెజార్టీతో నన్ను గెలిపించాలని అప్పుడు కోరా. ఎన్నికల సమయంలో సర్వేలు చేస్తారు. ఆ సర్వేల్లో కుప్పం, మంగళగిరిని చూస్తే.. మన మెజార్టీ తక్కువగా కనపడేది. నేను చంద్రబాబు గారితో పోటీ పడేందుకు ప్రయత్నిస్తా. ఇంత చేసినా తక్కువ మెజార్టీ ఏంటని అనుకున్నాం. ఎన్నికల తర్వాత కుటుంబ సభ్యులం బయట దేశానికి వెళ్లాం. అప్పుడు కుప్పం కంటే ఒక్క ఓటైనా నాకు ఎక్కువగా వస్తుందని బాబుగారితో చెప్పా. కుర్రోళ్లు స్పీడ్ కాబట్టి.. అంత సీన్ లేదన్నారు. మంగళగిరి ప్రజలు చరిత్ర తిరగ రాశారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మంగళగిరిలో నాకు భారీ మెజార్టీ కట్టబెట్టి శాసనసభకు పంపారు.

### మంగళగిరి బాధ్యతను భుజస్కంధాలపై మోస్తున్నా

మంగళగిరి ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించడంతో నాపై బాధ్యత పెరిగింది. ఇంటి పట్టాలు ఒకరోజుతో అయ్యేపని కాదు. సులభంగా జరిగేవాటికి కొంతమందికి మొదటి ఏడాదిలోనే పట్టాలు ఇస్తామని చెప్పా. కొంతమందికి రెండేళ్లు, మూడేళ్లు పట్టవచ్చని ఆనాడే చెప్పా. గౌరవంగా కొత్త బట్టలు పెట్టి, పసుపు, కుంకుమతో పట్టాలు ఇస్తానని చెప్పా. 3 వేలు పట్టాలు ఇచ్చేందుకు 6 రోజులు పడుతోంది. ఇచ్చిన హామీ నిలబెట్టుకునేందుకే ఈ రోజు లోకేష్ మీ ముందుకు వచ్చాడు. మీరు ఏ బాధ్యత అయితే నాపై పెట్టారో ఆ బాధ్యతను నా భుజస్కంధాలపై మోస్తున్నా. మీరు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పా. అప్పుడే బాబుగారితో, పవనన్నతో పోరాడి నిధులు తెచ్చేందుకు బలమొస్తుందని చెప్పా. ఈ రోజు నాకు ఆ బలం, శక్తి ఇచ్చారు. అందుకే కేబినెట్ లో మంగళగిరికి వంద పడకల ఆసుపత్రి గురించి అడిగితే ఎవరూ కాదనలేదు.

### మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం

పార్క్ లు, చెరువులు అభివృద్ధి చేస్తున్నాం. కల్యాణ మండపాలు కడుతున్నాం. డ్రైనేజీకి శాశ్వత పరిష్కారం కోసం భూగర్భ డ్రైనేజీ, నీరు, భూగర్భ గ్యాస్ అందిస్తాం. భూగర్భ కరెంట్ కూడా అందిస్తాం. మీరు పవిత్రమైన కార్యక్రమం కోసం వచ్చారు. దశాబ్దాలుగా అనేకమందికి శాశ్వత పట్టాల కోసం విజ్ఞాపనలు అందించారు. జిరాక్స్ ల కోసమే వేల రూపాయలు ఖర్చుపెట్టారు. ఎవరూ న్యాయం చేయలేదు. వేదికపై ఉన్న జనసేన, బీజేపీ, తెలుగుదేశం కలిసికట్టుగా మీ ఇంటికి వచ్చి కచ్చితమైన కొలతలు తీశారు. మీ వద్ద నుంచి టీ కూడా తాగకుండా పారదర్శకంగా పట్టాలు అందజేస్తున్నాం. 3వేల కుటుంబాలకు వెయ్యి కోట్ల రూపాయల విలువైన పట్టాలు ఎన్డీయే ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోంది. ఇది తొలి అడుగు మాత్రమే. చరిత్ర రాసేందుకు వచ్చా. మీ అందరి ఆశీస్సులతో అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం.

### స్వచ్ఛ భారత్ లోనూ....

స్వచ్ఛ మంగళగిరి కోసం అధికారులు బాగా కష్టపడుతున్నారు. పూడిక, చెత్తను తొలగిస్తున్నారు. 30 రోజుల్లో వెయ్యిటన్నుల చెత్త బయటపడింది. స్వచ్ఛ భారత్‌లో మంగళగిరిని నెం.1గా చేయడమే నా లక్ష్యం. అధికారులు, ప్రజాప్రతినిధులుగా మేము కష్టపడతాం. ప్రతిరోజు చెత్త ఎత్తే కార్యక్రమం తీసుకుంటాం. పారిశుధ్య కార్మికులు బాగా కష్టపడుతున్నారు. దయచేసి తిరిగి చెత్తవేయవద్దని కోరుతున్నా. చెత్తను రోడ్లపై వేయకుండా డస్ట్ బిన్ లలో వేయాలని కోరుతున్నా. సంవత్సరం ఓపిక పడతా. ప్రజల్లో చైతన్యం తీసుకువస్తా.

రెండో ఏడాది కర్ర పట్టుకుని తిరుగుతా. ఎవరి ఇంటి ముందైనా చెత్త కనపడితే మిమ్మల్నే నిలదీస్తా. ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. మనలో కూడా మార్పు రావాలి. నాపై పెద్ద బాధ్యత పెట్టారు. ఎన్నో ఆశలతో నన్ను గెలిపించారు. మొదటి పది నెలల్లోనే శాశ్వత పట్టాలు అందిస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు, నేను వ్యక్తిగతంగా ఇచ్చిన హామీలు నెరవేరుస్తా. వంద పడకల ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో నిర్మిస్తాం. అందుకు మీ అందరి సహకారాలు కావాలి. నేను ఎక్కడికి వెళ్లినా మంగళగిరి నా గుండెల్లో ఉంటుందని చెప్పారు.











# ముస్లింలను వంచించిన జగన్ రెడ్డి

- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు విమర్శ

**మంగళగిరి, మహానాడు:**
వైపీపీ డబుల్ గేమ్ ఆడుతోంది. మాట తప్పడం మడమ తిప్పడం జగన్ పేటెంట్. ఇది జగమెరిగిన సత్యం. గతంలో నా మైనారిటీలు, నా ముస్లింలు అని పదే పదే చెప్పి వాళ్ళ ఓట్లు దండుకొని అందలమెక్కారు. నేడు మళ్లీ వారి ఓట్ల కోసం జగన్ రెడ్డి రకరకాల నాటకాలు ఆడుతున్నారు. పార్లమెంట్ సాక్షిగా ముస్లింలకు జగన్ ద్రోహం



చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఘాటుగా విమర్శించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ముస్లిం సమాజానికి సంబంధించిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ పార్లమెంట్ సాక్షిగా డబుల్ గేమ్ ఆడుతోంది. ఈ విషయం పార్లమెంట్ సాక్షిగా బట్టబయలైంది. మోడీ అరెస్టు చేయిస్తాడేమో అని ఒకపక్క భయం. ముస్లిం మైనార్టీలో ఓట్లు ఎక్కడ పోతాయే అని ఇంకో రకమైన భయం.

పార్లమెంట్‌లో వక్ఫ్ సవరణ బిల్లుకి వైసీపీ వ్యతిరేకం అని చెప్పాడు. లోక్ సభలో వ్యతిరేకంగా ఓటు వేశారు. రాజ్యసభకు వచ్చేసరికి అనుకూలంగా ఓటు చేసి ఓటింగ్ అయిపోయిన తర్వాత పార్టీ నుంచి విప్ జారీ చేశారు. పార్లమెంటు చరిత్రలో ఇప్పటివరకు ఓటింగ్ అయిన తర్వాత విప్ జారీ చేసిన సంఘటనలు గాని జారీ చేసిన పార్టీలు గాని లేవు. ముస్లింల విషయంలో జగన్ ఇటు వంటి దుశ్చర్యలకు పాల్పడ్డాడు. ఇంతటి మోసానికి జగన్ తెగబడ్డాడు. జగన్ చేసిన మోసం దేశమంతా చూస్తోంది. నేషనల్ మీడియా కోడై కూస్తోంది. జగన్ సూచనలతో రాజ్యసభలో వైసీపీ ఎంపీలు వక్ఫ్ బిల్లుకు మద్దతుగా ఓటు వేశారు. ఎన్డిఏ ప్రభుత్వానికి లోక్ సభలో పూర్తి మెజారిటీ ఉంది. జగన్ ఏ స్టాండ్ తీసుకున్నాడో ఆ స్టాండ్ కి రాజ్య సభలో కట్టుబడి ఉండాలి.

జగన్ కప్పదాటు వ్యవహారం చేశాడు. లోక్ సభలో వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఓటు వేసి రాజ్య సభలో అనుకూలంగా ఓటు వేశారు. ఇది ముస్లింలను మళ్లీ మోసం చేయడం కాదా? వ్యతిరేకంగా ఓటు చేయమని విప్ జారీ చేశాను అని జగన్ అంటూనే మళ్ళీ విప్ వెనక్కి తీసుకున్నారు. రకరకాల డ్రామాలు ఆడారు. అసలు వైసీపీ ఎంపీల స్టాండ్ ఏంటి అనేది స్పష్టంగా చెప్పే ధైర్యం లేదు. ఒక రాజకీయ పార్టీకి ఒక అంశంపై స్పష్టమైన అవగాహన ఉండాలి. ఒక స్టాండ్ తీసుకోవాలి. పార్లమెంట్ సాక్షిగా ముస్లిం సమాజం పట్ల జగన్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి బయటపడింది. తల్లి, చెల్లిని మోసం చేసిన జగన్ రెడ్డికి ఓట్ల కోసం వర్గాలను వాడుకొని మోసం చేయడం పెద్ద లెక్కేమీకాదని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఘాటుగా విమర్శించారు.

# మంగళగిరిని మంత్రి లోకేష్ శాశ్వతంగా ఏలాలి

- లోకేష్ పేరు చెప్పుకుని సంతోషంగా బతుకుతాం
- గత వైసీపీ ప్రభుత్వంలో పేదల ఇళ్లను కూల్చేశారు
- శాశ్వత ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారుల్లో హర్షాతిరేకాలు

**మంగళగిరి, మహానాడు:**
మంగళగిరి నియోజకవర్గాన్ని మంత్రి నారా లోకేష్ శాశ్వతంగా ఏలాలని ఆయన చేతుల మీదుగా శాశ్వత ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు ఆకాంక్షించారు. కొండ, చెరువు, కాలువ పోరంబోకు, రైల్వే, ఎండోమెంట్ భూముల్లో దశాబ్దాలుగా నివాసముంటున్న నిరుపేద కుటుంబాలకు మంత్రి నారా లోకేష్ మన ఇల్లు-మన లోకేష్.. పేదలకు పట్టాభిషేకం పేరుతో శాశ్వత ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. మొదటి విడతలో మూడు వేల మందికి శాశ్వత ఇళ్ల పట్టాలను అందజేస్తున్నారు. గురువారం ఉదయం ఉండవల్లి అమరారెడ్డి నగర్‌లోని రాజమండ్రి గోవిందు, సీతామహాలక్ష్మి ఇంటికి స్వయంహా వెళ్లిన మంత్రి లోకేష్.. కొత్త వస్త్రాలు పెట్టి మొదటి శాశ్వత ఇంటి పట్టా అందజేశారు. శుక్రవారం నాడు యర్రబాలెం గ్రామానికి చెందిన 248 మంది లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలను మంత్రి లోకేష్ అందజేశారు. దీంతో స్వయంగా మంత్రి లోకేష్ చేతుల మీదుగా శాశ్వత ఇళ్ల పట్టాలను అందుకున్న లబ్ధిదారుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

### లోకేష్ పేరు చెప్పుకుని సంతోషంగా బతుకుతాం

మంగళగిరినియోజకవర్గం యర్రబాలెం గ్రామంలో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన కుంభా తిరుమల, గోపీ దంపతులు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శాశ్వత ఇంటి పట్టా అందుకున్నారు. తిరుమల అనే మహిళ స్పందిస్తూ.. నా భర్త పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గత పదేళ్లుగా ఇద్దరు పిల్లలతో కలిసి



యర్రబాలెం ట్యాంక్‌వద్ద పూరిపాకలో నివాసం ఉంటున్నాం. వైసీపీ ప్రభుత్వంలో ఇళ్లను తొలగిస్తుండటంతో లోకేష్‌ని కలిసి మా ఆవేదన వ్యక్తం చేశాం. లోకేష్ మమ్మల్ని ఓదార్చి తమ ప్రభుత్వంలో శాశ్వత పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అన్నట్లుగానే



ఇంటి పట్టా అందించారు. మాకు ఎంతో ఆనందంగా ఉంది. లోకేష్‌గారి పేరు చెప్పుకుని సంతో షంగా బతుకుతాం.

### మంగళగిరిని లోకేష్ శాశ్వతంగా ఏలాలి

తమకు శాశ్వత ఇంటి పట్టా అందించిన మంత్రి నారా లోకేష్ శాశ్వతంగా మంగళగిరిని ఏలాలని యర్రబాలెం గ్రామానికి చెందిన 70 ఏళ్ల కాజ్జా భారతి అనే వృద్ధురాలు ఆకాంక్షించారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన తాము కుమార్తెతో కలిసి యర్రబాలెం ఆంజనేయస్వామి గుడి వద్ద పూరిపాక ఏర్పాటుచేసుకుని 17 ఏళ్లుగా నివాసం ఉంటున్నాం. నా కుమార్తెకు ఇద్దరు సంతానం. భర్త లేడు. ప్రభుత్వం నాకు పెన్షన్ అందిస్తోంది. పూరిల్లు కావడంతో వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మంత్రి నారా లోకేష్ ఇప్పుడు శాశ్వత పట్టా మంజూరుచేయడంతో నూతన ఇల్లు నిర్మించుకుంటామని సంతోషంగా చెప్పారు. పట్టా అందించి అండగా నిలిచిన మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 05, ఏప్రిల్ 2025 ||


# కూటమి పాలనలో గ్రామీణ రోడ్లకు మహర్దశ

◆ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గండేపల్లి, మహానాడు: జగ్గంపేట నియోజకవర్గంలో గ్రామీణ రోడ్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అందిస్తున్న సహకారంతో మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మల్లేపల్లి నుండి సుబ్బయ్యమ్మపేట వెళ్లే కిలోమీటరు రహదారికి 60 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం జరుగుతోంది. శుక్రవారం జ్యోతుల నెహ్రూ పనులను పరిశీలించారు. పంచాయతీరాజ్ డీఈ ఉమా శంకర్, జేఈ నారాయణ మూర్తిలను పనుల వివరాలను అడిగి తెలుసుకుని నాణ్యత ప్రమాణాలతో రోడ్డు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, సుంకవిల్లి రాజు, దిడ్డి చిన్న శ్రీను, శిలామంతుల వీరబాబు, తెలగ రెడ్డి భద్రరావు,



సింగలూరి రామ్ దీప్, గండేపల్లి ఎస్సై శివ నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల నిర్మాణాల్లో అక్రమార్కులను వదిలిపెట్టం

◆ జిల్లాలో రూ.120 కోట్లు కాజేశారని విజిలెన్స్ విచారణలో తేలింది
◆ అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం
◆ కాంట్రాక్టర్ల ఆస్తుల నుంచి రికవరీ చేసైనా పేదల ఇళ్లు నిర్మిస్తాం
◆ రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి
◆ వరిగొండ, పొదలకూరులో హౌసింగ్ లేఅవుట్లను పరిశీలించిన మంత్రి

నెల్లూరు: గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన పేదల ఇళ్ల నిర్మాణాల్లో కోట్లాది రూపాయలు దోచుకున్న ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో కలిసి తోటపల్లి గూడూరు మండలం వరిగొండలో, పొదలకూరు సమీపంలోని చిట్టేపల్లి తిప్ప వద్ద హౌసింగ్ లేఅవుట్లను మంత్రి పార్థ సారథి, గృహనిర్మాణశాఖ ఎండి రాజబాబు పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులతో ముఖా ముఖిగా మాట్లాడి పలు సమస్యలను తెలుసుకున్నారు.



ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి తాము నష్టపోయా మని, తమ అకౌంట్లో పడిన డబ్బులను కూడా సంతకాలు పెట్టించుకుని తీసుకున్నారని... పనిచేయకుండానే బిల్లులు పెట్టి డబ్బులు కాజేశారని, ల్యాండ్ లెవెలింగ్ పేరుతో కోట్ల రూపాయలు కాజేశారని, స్టీలు, సిమెంటు, కిటికీలు, తలుపులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారని, తమకు ఇల్లు కట్టించకుండా అన్నివిధాలుగా మోసం చేశారని మంత్రి ఎదుట పలువురు లబ్ధిదారులు తమ గోడు వెళ్లబోసు కున్నారు.

ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి గృహ నిర్మాణ పథకాన్ని అభాసుపాలు చేసిందన్నారు. నెల్లూరు జిల్లాలో మంత్రులు, స్థానిక శాసనసభ్యుల ఫిర్యాదుల మేరకు గత ప్రభుత్వం నిర్మించిన ఇళ్ల నిర్మాణాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేసాం... ఈ ఎంక్వయిరీ లో 120 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు గుర్తించినట్లు మంత్రి పార్థసారథి తెలిపారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో కోట్లాది రూపాయల దోచుకున్న ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇళ్ల నిర్మాణాలను నాసిరకంగా నిర్మించి, నిరుపేదలు, అమాయకుల్కెన గిరిజనులను మోసం చేసి దోచుకున్న కాంట్రాక్టర్లు, గత ప్రభుత్వ నాయకులపై క్రిమినల్ కేసులు పెట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఇప్పటికే చాలామంది కాంట్రాక్టర్లపై కోర్టుల్లో కేసులు వేసామని చెప్పారు. రెవిన్యూ రికవరి యాక్ట్ ప్రకారం దోచుకున్న డబ్బును తిరిగి రికవరీ చేసి, పేదలకు నాణ్యత గల ఇల్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ 2.50 లక్షలు పేదల ఇళ్లకు మంజూరు చేసి పెద్ద ఎత్తున ఎన్టీఆర్ గృహనిర్మాలను నిర్మించినట్లు చెప్పారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 1.80 లక్షల నిధులను మాత్రమే ఖర్చు చేసి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని చెప్పారు. హౌసింగ్ పథకాన్ని ఒక దోపిడీ పథకంగా మార్చేశారని, పేదల కడుపు కొట్టారని మంత్రి పార్థసారథి మండిపడ్డారు.

పేదల ఇళ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఎస్సీలు, బీసీలకు 50,000, ఎస్టీలకు 75000 అదనపు సహాయాన్ని మంజూరు చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఇళ్ల నిర్మాణాలు అర్హత ఉన్న పేదలందరికీ నిర్మించి ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి పేర్కొన్నారు. ఈ మార్చి నుంచి నూతన ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 1.50 లక్షల రూపాయలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు మొత్తం రూ. 2.50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఇళ్ల నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా అందజేస్తామని చెప్పారు. డ్వాక్రా మహిళా సంఘాలకు అదనంగా రుణ సౌకర్యం కూడా కల్పిస్తామని చెప్పారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు చొప్పున పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని చెప్పారు.



గృహనిర్మాణాల్లో అక్రమాలకు పాల్పడిన వారిని శిక్షించే వరకు పోరాటం ఆగదు : సోమిరెడ్డి

సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇల్లు నిర్మించకుండానే అమాయకుల్కెన గిరిజనుల నుంచి వేలిముద్రలు వేసుకుని డబ్బులు దోచుకున్నారన్నారు. పదికాలాల పాటు పేదలు నివసించే ఇళ్లన నాసిరకంగా నిర్మించారని, బెస్‌మెంటును కూడా పిల్లర్లు లేకుండా, చాలా తక్కువ లోతులో నిర్మిం చారని, ఇలా ఇల్లు కడితే అది కూలిపోవడం ఖాయమ న్నారు. ఈ ఇళ్ల నిర్మాణాలను చూస్తుంటే కడుపు మండి పోతుందన్నారు. గత ప్రభుత్వ పాలకులు మాత్రం కోట్లాది రూపాయల ఖరీద్కెన భవంతులు నిర్మించుకున్నారని, పేదలు నివసించే ఇళ్లను మాత్రం పట్టించుకోలేదన్నారు.

గ్రావెల్ తోలకుండానే చదునుచేసినట్లు కోట్లాది రూపాయలు కాజేశారన్నారు. ఇళ్ల నిర్మాణాల కోసం తమ ప్రభుత్వం ప్రకటించిన ఎస్సీ, బీసీ, ఎస్టీలకు అందిస్తున్న అదనపు ఆర్థిక సాయాన్ని అర్హులకే అందించాలని, గత ప్రభుత్వ బినామీలకు ఇవ్వకుండా చూడాలని మంత్రి పార్థసారధిని కోరారు.

పేదల ఇళ్ల నిర్మాణాల్లో అక్రమాలకు పాల్పడిన కాంట్రా క్టర్లను, గత ప్రభుత్వ నాయకులను హౌసింగ్ కాలనీల ముందు దోషులుగా నిలబెట్టి పిల్లర్లు లేకుండా, నాసిరకంగా ఇళ్లు ఎందుకు కట్టారో లబ్ధిదారుల సమక్షంలో నిలదీయాలని, కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే చాలామంది గృహనిర్మాణశాఖ అధికా రులు లక్షల్లో జీతాలు తీసుకుంటూ పేదల ఇళ్ల నిర్మాణాల పట్ల నిర్లక్ష్యం వహించారని, భారీగా అక్రమాలకు పాల్ప డ్డారని ఎమ్మెల్యే మండిపడ్డారు. గృహనిర్మాణాల్లో అక్రమా లకు పాల్పడిన వారిని శిక్షించే వరకు తన పోరాటం ఆగదని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వేణుగోపాల్, ఆర్‌డ బ్ల్యుఎస్ ఎస్ఈ వెంకటరమణ, హౌసింగ్ ఈఈ మోహన్ రావు, డిఇ జకీర్, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

◆ తెలంగాణ సమాజం కుల పిచ్చితో కూడుకున్న సమాజం కాదు
◆ చైతన్యం ఉండే సమాజం
◆ తేడా వస్తే కింద గోడ కుర్చీ వేయించేస్తారు



# రేవంతూ.. ఆ భూముల్ని వదిలేయకూడదూ!

హైదరాబాద్, మహానాడు:
తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను తీసుకుని వేలం వేసే పనిని మానుకోవాలి. ఆ భూములు యూనివర్సిటీవి కావు, ప్రభుత్వానివే అనే వాదన అప్రస్తుతం. ప్రభుత్వానివే అయినప్పటికీ కూడా అలాంటి ప్రయత్నం మానుకోవాలి.

ఎందుకంటే అవి ఏ ఖాయిలా పడ్డ పరిశ్రమకు చెందిన భూములో అయితే ఇలాంటి సెంటిమెంటు ఉండదు. అవి విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న భూములు. అక్కడ ధరలు పెరిగాయి కాబట్టి వాటిని అమ్ముకుంటే ప్రభుత్వ పథకాలకు నిధులు చేకూరతాయి కాబట్టి వాటిని అమ్మబోవటం సరికాదు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా పోతే పరిస్థితులు తారుమారవుతాయి.

తెలంగాణ సమాజం మా పవన్ కళ్యాణ్ చెప్పినట్టు కుల పిచ్చితో కూడుకున్న సమాజం కాదు. చైతన్యం ఉండే సమాజం. 20,000 ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉండి దాదాపుగా మూడు నాలుగు లక్షల కోట్ల కిమ్మత్తు కలిగిన మా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను ఏదో చిన్న రాగి చెంబు సంచిలో పెట్టేసు కున్నట్టుగా, మోడీ ప్రభుత్వం పెట్టేసుకోబోతే ఇక్కడ మా తెలుగు వీరులు ముగ్గురిలోనూ ప్రతి ఒక్కడు, మిగతా ఇద్దరిని ఆడిపోసుకుంటారే తప్ప, సరుకు ఎత్తుకుపోయే మోడీని మటుకు మాట అంటే ఒట్టు.

అలాంటి మహావీరులని నాయకులుగా కలిగిన మహోన్నత నేల మాది. వాళ్ళు ఎలాంటి వాళ్ళైనా వాళ్లతోనే మేము ముడిపడి ఉంటాం. కానీ మీ తెలంగాణలో అలా కుదరదుసుమీ. తేడా వస్తే కింద గోడ కుర్చీ వేయించేస్తారు. అందుచేత అలా అంటే జనం సెంటిమెంట్తో కూడుకున్న వ్యవహారాలు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. దుందుడుకుతనం కూడదు. ఈగోలకు అసలే పోకూడదు.

మనలో మన మాట, నిజంగా డబ్బే అవసరమైతే గనక అక్కడే మీరు కేసీఆర్ ఫామ్ హౌస్ కి వెళ్తే ఒక టీ ఇచ్చి అప్పు తెచ్చే పథకాలు అనేకం చెబుతాడు. ఒకవేళ అతను మీకు చెప్పకపోతే ఓ కారేసుకుని (ప్రత్యేక విమానాలవీ అనవసరం సుమీ)మా ఆంధ్ర వచ్చేస్తే ఇక్కడ మా జగను, చంద్రబాబు కూడా అలాంటి విషయాల్లో ఆరితేరిన వాళ్ళు. ఎన్ని లక్షల కోట్ల అప్పయినా ఇట్టే పుట్టించగలరు. అలాంటి వాళ్ళ సేవల్ని వాడుకొని హైదరాబాద్ యూనివర్సిటీ భూముల్ని వదిలేయటం మీకు మంచిది. మీ పార్టీ సానుభూతిపరుడిగా ఇది నా అభిప్రాయం.

- పేపకాయల రామకృష్ణ





# ఎడ్లబల ప్రదర్శన పోటీలతో రైతుల్లో పండుగ వాతావరణం

● ఎమ్మెల్యే, కన్నా లక్ష్మీనారాయణ

తెనాలి: ఒంగోలు జాతి ఎడ్లబల ప్రదర్శన పోటీలతో రైతుల్లో పండుగ వాతావరణం సంతరించుకుందని సత్తెనపల్లి ఎమ్మెల్యే, కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ఎడ్లబల ప్రదర్శన, పశుపాల పోటీలకు ఆరవరోజు సత్తెన పల్లి ఎమ్మెల్యే కన్నాలక్షిణారాయణ, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పలు కార్పొరేషన్ల చైర్మన్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

తొలుత దివంగత ఎన్టీఆర్, ఆలపాటి శివరామ కృష్ణయ్యల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కన్నా లక్ష్మీణా రాయణ మాట్లాడుతూ తెనాలిలో ఎడ్ల బల ప్రదర్శన పోటీలతో పండుగ వాతావరణం సంతరించుకుం దన్నారు. వ్యవసాయంలో పెరిగిన యాంత్రికరణతో పశుపోషణపై రైతుల్లో ఆసక్తి సన్నగిల్లుతుందన్నారు.

అటువంటి తరుణంలో ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు, పశు పాలపోటీలు నిర్వహిస్తూ రైతుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు తిరిగి పశు వుల పోషణ చేపట్టాలన్న ఆసక్తి పెంచేలా ఇటువంటి కార్యక్రమాలు జరపడం సంతోషంగా ఉందన్నారు. పలువురు కార్పొరేషన్ చైర్మన్లు వారి ప్రసంగాన్ని విని పించారు. కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు, పెద్దసంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల సొంతింటి కల సాకారం చేయండి

● పనులు చేయని కాంట్రాక్టర్లను తొలగించి కొత్త వారిని నియమించండి
● సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరు, మహానాడు: నియోజకవర్గం పరిధిలో ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశించారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి సమక్షంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆమె...

కోవూరు నియోజకవర్గ పరిధిలోని గృహ నిర్మాణ సమ స్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అప్పులు చేసి ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకున్న 869 మంది లబ్ధిదారులకు చెల్లించాల్సిన 2 కోట్ల 84 లక్షల 90 వేల బకాయిలు త్వరగా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కోవూరు నియోజక వర్గంలో 2,502 ఇళ్ళు నిర్మించేందుకు అగ్రిమెంట్ చేసుకున్న30 మంది కాంట్రాక్టర్లు ఐదేళ్లలో కేవలం 640 ఇళ్లు మాత్రమే పూర్తి చేశారన్నారు. సకాలంలో పనులు చేయని పాత కాంట్రాక్టర్లను తొలగించి కొత్త కాంట్రాక్టర్ల



ద్వారా మిగిలిన 1,862 ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందివ్వాలన్నారు.

ప్రధానమంత్రి ఆవాజ్ యోజన 2.0 పథకంలో భాగంగా 8,900 మంది దరఖాస్తు చేసుకొని ఉన్నార న్నారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీలు అధిక సంఖ్యలో వున్న కోవూరు నియోజకవర్గానికి అదనంగా మరో 10 వేల ఇళ్ళను మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మంత్రిని కోరారు. డెల్టా ఏరియా కావడంతో చాలా చోట్ల ప్రభుత్వ స్థలాల కొరత ఉందని, అటువంటి ప్రాంతాలలో ప్రైవేట్ భూమి కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆమె మంత్రి దృష్టికి తెచ్చారు.

ప్రభుత్వ కాలనీలలో రోడ్లు, విద్యుత్, మంచినీటి సదు పాయాలు కల్పించాలన్న ఎమ్మెల్యే సూచనతో స్పందించిన మంత్రి ప్రభుత్వ గృహ సముదాయాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఉదయగిరి, కావలి, సర్వేపల్లి ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో పాటు జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పోలవరంపై కేంద్రంతో రాజీపడ్డ చంద్రబాబు

◆ పోలవరం ఎత్తు 41.15 మీటర్లకే పరిమితం
◆ ఈ మేరకు జలశక్తిశాఖ వార్షిక నివేదికలో స్పష్టం చేసింది
◆ దీనిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నోరుమెదపడటం లేదు
◆ లోకేష్‌ను భవిష్యత్ సీఎంను చేయడానికి కేంద్రం ముందు సాగిలపడ్డ చంద్రబాబు
◆ మండిపడ్డ మాజీ మంత్రి అంబటి రాంబాబు
◆ చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌లో షర్మిలమ్మ పావు
◆ ఎప్పుడు కష్టాల్లో ఉన్నా చంద్రబాబును కాపాడేందుకు షర్మిలమ్మ యత్నం
◆ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కాకుండా.. వైయస్ జగన్‌పై కక్షసాధింపు లక్ష్యం
◆ షర్మిలమ్మ నైతికత ప్రశ్నార్థకం
◆ గుంటూరు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబు

గుంటూరు: లోకేష్‌ను భవిష్యత్ సీఎంగా చేసుకునేందుకు బీజేపీ అండకోసం పోలవరం ఎత్తుపై కేంద్రంతో చంద్రబాబు రాజీపడ్డారని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా కేంద్ర జలశక్తిశాఖ విడుదల చేసిన వార్షిక నివేదికలో పోలవరం ఎత్తును 41.15 మీటర్లకే పరిమితం చేస్తున్నామని స్పష్టం చేసినా సీఎం చంద్రబాబు నోరు మెదపడం లేదని అన్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరంను తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు.

పోలవరంకు రెండు లెవల్స్ ఉన్నాయి. మొదటి లెవల్ 41.15 మీటర్లు కాగా, రెండో లెవల్ 45.72 మీటర్లు. ఈ రెండో లెవల్ వరకు రిజర్వాయర్‌లో నీటిని నిలపగలిగితేనే పూర్తిస్థాయి సామర్థ్యంతో ప్రాజెక్ట్ ను వినియోగించుకునే అవకాశం ఉంటుంది. కృష్ణాడెల్టాకు కావాల్సిన 80 టీఎంసీలు, గోదావరి డెల్టా స్థిరీకరణ, విశాఖపట్నంలోని పారిశ్రామిక అవసరాలకు నీటిని, ఉత్తరాంధ్రకు తాగునీటిని అందించాలంటే ఖచ్చితంగా పోలవరం ఎత్తు 45.72 మీటర్లు ఉండాల్సిందే. అప్పుడే రిజర్వాయర్‌లో 194.6 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఏర్పడుతుంది.

## జలశక్తి వార్షిక నివేదికపై స్పందించండి

తాజాగా 41.15 మీటర్లకే ప్రాజెక్ట్ ఎత్తును పరిమితం చేస్తూ, దానికి మాత్రమే నిధులు ఇస్తామని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ తన వార్షిక నివేదికలో స్పష్టం చేసింది. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం అంగీకారం తెలిపారు. దీనికి గానూ రూ.12,157.53 కోట్లు ఇచ్చి ప్రాజెక్ట్ బాధ్యత నుంచి తప్పుకుంటున్నామని జలశక్తి శాఖ పేర్కొంది. ఇది తప్పని రాష్ట్రప్రభుత్వం చెప్పగలదా? తెలుగుదేశంకు వంతపాడే ఈనాడు, ఆంధ్రజ్యోతి దీనిని ఖండిస్తూ కథనం రాయగలవా? ప్రాజెక్ట్‌ను 45.72 మీటర్లకు ప్రాజెక్ట్ నిర్మాణం చేయాలంటే దానికి ఇంకా రూ.25వేల కోట్లు కేంద్రం ఇవ్వాల్సి ఉంది. దీనిని ఇవ్వడం కుదరదని కేంద్రప్రభుత్వం చేతెలెత్తేస్తే, సీఎం చంద్రబాబు దానికి అంగీకరించారు.

పోలవరం పోయినా ఫరవాలేదు, ఆయనకు ఉన్న



సొంత ప్రయోజనాలే ముఖ్యం. ఇది ఇలా ఉంటే కొత్తగా బనకచర్ల, గేమ్‌ఛేంజర్ అంటూ మరో కొత్త డ్రామాకు చంద్రబాబు తెరతీశారు. గోదావరిడెల్టా స్థిరీకరణకు కూడా నీరు అందించలేని స్థితికి పోలవరం ప్రాజెక్ట్‌ను తీసుకువస్తున్నారు. దీనిమీద గతంలోనే చాలాసార్లు మా ఆందోళనలను వెల్లడించాం. పోలవరం ఎత్తును తగ్గించేస్తున్నారంటే, లేదు తరువాత దీనిని మేం పూర్తి చేస్తామని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి రామానాయుడు సమర్థించుకుంటున్నారు.

రాష్ట్రం కాదు నిధులు ఇచ్చే కేంద్రంతో ఈ మాట చెప్పించాలని డిమాండ్ చేస్తే వారి నుంచి ఎటువంటి సమాధానం లేదు. చాలా దుర్మార్గమైన విధానాలకు పాల్ప డుతున్నారు. ముగ్గురు కేంద్రమంత్రులు ఉండి కూడా రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కనీసం మాట్లాడటం లేదు. పోలవరం ప్రాజెక్ట్‌కు వెన్నుపోటు పొడుస్తున్నారు. పోలవరం అనేది స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి గారి కల. ఈ రాష్ట్ర ప్రజల జీవనాడి. కేవలం 115.44 టీఎంసీలకు పరిమితమయ్యే పరిస్థితిని తీసుకువస్తున్నారు. దీనిపై పవన్ కళ్యాణ్ నోరు విప్పాలి.

## డైవర్షన్ పాలిటిక్స్‌లో షర్మిలమ్మదే సింహభాగం

చంద్రబాబు ఎప్పుడు ఇబ్బందుల్లో ఉన్నా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతుంటారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ రాజ్యసభలో వైయస్ఆర్‌సీపీ విప్ జారీ చేసింది. ముస్లింలకు అండగా ఉంటామనే మా నిర్ణయాన్ని పార్లమెంట్ సాక్షిగా గట్టిగా వినిపించాం. అదే క్రమంలో తెలుగుదేశం ముస్లింలకు అన్యాయం జరిగేలా రాజ్యాంగ విరుద్ధంగా చేసిన వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలికి మైనార్టీల ఆగ్రహానికి గురయ్యింది. దీని నుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి చంద్రబాబు తన రాజకీయ కుతంత్రాన్ని అమలు చేస్తున్నారు. చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌లో షర్మిలమ్మ సింహభాగంను పోషిస్తు న్నారు. మొన్న వరదల విషయంలో కూడా చంద్రబాబును కాపాడటానికి షర్మిలమ్మను డైవర్షన్ పాలిటిక్స్ కింద ప్రయోగించారు.

## చంద్రబాబు చేతుల్లో కీలుబొమ్మ

రాజకీయంగా వైఎస్ జగన్‌తో పోటీ పడాల్సిన అవసరం షర్మిలమ్మకు లేదు. వైయస్ఆర్ మరణం తరు వాత కాంగ్రెస్, చంద్రబాబులు కలిసి చేసిన దుర్మార్గమైన రాజకీయాల వల్ల వైయస్ జగన్ పదహారు నెలల పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. అలాంటి కాంగ్రెస్‌తో షర్మి లమ్మ చేతులు కలిపారు. తొలుత తెలంగాణలో సొంత పార్టీ పెట్టి, తరువాత కాంగ్రెస్‌లో చేరి, అక్కడి నుంచి ఏపీకి వచ్చి వైయస్ జగన్ పై యుద్ధం ప్రకటిస్తున్నారు. మీకు ఆస్తుల తగాదా ఉందా? రాజకీయ తగాదా ఉందా? లేదా రాజకీయంగా చంద్రబాబుకు సహాయం చేయాలనే కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారా?

చంద్రబాబు చేతుల్లో కీలుబొమ్మలా మారారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయాలనుకున్నప్పుడల్లా షర్మిలమ్మ వచ్చి మాట్లాడుతున్నారు. లడ్డూ వ్యవహారం సీరియస్ గా ఉన్నప్పుడు షర్మిలమ్మ వచ్చి వేరే అంశాలతో విషయాన్ని డైవర్ట్ చేశారు. ఆస్తి తగాదాలు ఉంటే కోర్ట్‌లో తేల్చు కోవాలి. ఎప్పుడైనా మీకు కంపెనీలో వాటాలు ఉన్నట్లు మీరు చూశారా? వివాహం జరిగి పాతికేళ్ళ కిందట వెళ్లిపోయిన చెల్లెలుకు వాటాలు ఇస్తారా? చంద్రబాబుకు కూడా ఇద్దరు చెల్లెల్లు ఉన్నారు. హెరిటేజ్‌లో వారికి వాటా ఇస్తారా?

వైయస్ఆర్ మరణం తరువాత వైయస్ జగన్‌కు చెందిన అన్ని ఆస్తులపైనా కేసులుండి అటాచ్ చేశారు. ఆ కేసులు తేలకుండానే నాకు ఆస్తిలో వాటాలు ఇవ్వాలని ఎలా అడుగుతున్నారు? అన్నకు ఇష్టం అయితే, ప్రేమ ఉంటే వాటా ఇస్తారే తప్ప, హక్కుగా మీకు వాటాలు ఎలా ఇస్తారు? ఇప్పటికే కోర్ట్‌కు వెళ్ళారు. అక్కడ తేల్చుకోవాలే తప్ప, వ్యక్తిగత కక్షతో చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌కు పావుగా ఉపయోగపడటం దురదృష్టకరం.

షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా వ్యవహరిం చాలే తప్ప, వైయస్ జగన్‌ని వేధించడమే లక్ష్యంగా పని చేయడం సరికాదు. ఎన్నికల సమయంలో వైయస్ జగ న్‌కి దెబ్బతగిలితే దానిపైన కూడా షర్మిలమ్మ చేసిన వ్యాఖ్యానాలు అందరినీ బాధించాయి. షర్మిలమ్మ నైతి కతను ప్రశ్నిస్తున్నాం.

వైయస్ఆర్ మరణం తరువాత కాంగ్రెస్‌పార్టీ వ్యవ హరించిన తీరు, వైయస్ జగన్‌ను పదహారు మాసాలు జైలుపాలు చేసిన కక్షసాధింపులు చూసి కూడా ఆ పార్టీలో ఎలా చేరారు? ఇదేనా మీ చిత్తశుద్ధి?

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 05, ఏప్రిల్ 2025

## 7నుంచి ఎన్టీఆర్ వైద్యసేవల నిలిపివేత

- ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె.విజయ్‌కుమార్




**మంగళగిరి:** నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్యసేవలను ఈ నెల 7నుంచి నిలిపివేస్తున్నట్లు ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె.విజయ్‌కుమార్ తెలిపారు.

ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రులకు దాదాపు రూ.3,500 కోట్లు బకాయిలు పెట్టిందని, దీనివల్ల తాము దుర్భర పరిస్థితుల్లో ఉన్నామని చెప్పారు. బకాయిల విడుదల కోసం ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్‌కు అనేకసార్లు విన్నవించామని, లిఖితపూర్వకంగానూ కోరామని తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తే కానీ మందులు, సర్జికల్ ఐటమ్స్ సరఫరా చేయలేమని ఆయా కంపెనీలు చేతులెత్తేస్తున్నాయని చెప్పారు.

వైద్యులు, సిబ్బందికి 2నెలలుగా జీతాలు నిలిపివేశామని చెప్పారు. దీనిపై గతనెల 7నే ట్రస్ట్‌కు లేఖ రాశామని, ప్రభుత్వం నుంచి స్పందన రాలేదని తెలిపారు. బకాయిలు విడుదల చేయాలంటూ గతేడాది జూలై నుంచి ప్రభుత్వానికి 26 సార్లు లేఖలు రాశామన్నారు. 2025-26 బడ్జెట్‌లో ఎన్టీఆర్ వైద్యసేవ పథకానికి రూ.4వేల కోట్లు కేటాయించగా, బకాయిలే రూ.3,500కోట్లు ఉన్నాయన్నారు. కనీసం రూ.1,500కోట్లు చెల్లిస్తే తప్ప సేవలు కొనసాగించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

ఆశా కార్యదర్శి డాక్టర్ అవినాశ్ మాట్లాడుతూ బీమా విధానంలోకి మారే క్రమంలో ఆయుష్మాన్ భారత్‌తో పథకాన్ని ఇంటిగ్రేట్ చేస్తామని అంటున్నారని, ఆయుష్మాన్ భారత్‌లోని 1,500 ప్రొసీజర్లు ఎన్టీఆర్ వైద్యసేవ కంటే తక్కువ ప్యాకేజీల్లో ఉన్నాయని తెలిపారు.

## రోజా గురించి మాట్లాడాలంటే రోతగా ఉంది

- మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**మంగళగిరి:** సిగ్గు శరం లేకుండా ఇష్టానుసారంగా నోటికి వచ్చినట్లు మాట్లాడుతుంటే ప్రజలు చీ కొట్టి 11సీట్లు ఇచ్చారు.రాష్ట్రంలో నుండి ప్రజలు తరిమి తరిమి కొట్టడానికి మరొక్కసారి సిద్ధంగా ఉన్నారు. గత వైసీపీ హయాంలో మహిళలపై జరుగుతున్న దాడులు మర్చిపోయి ఇప్పుడు సుద్దాపుసలాగా మాట్లాడుతుంది.
ఆడుదాం ఆంధ్ర పేరుతో కోట్లాది రూపాయల నయా పంథాలో దోపిడీ చేసి గురివింద సామెతలు చెబుతుంది. యువత పేరుతో అడుదాం ఆంధ్ర అని పెట్టి, వృద్ధుల పేర్లతో దోపిడీ చేసిన సంగతి బట్టబయలు అయినా ఇంకా మాట్లాడటం సిగ్గుచేటు. రోజా ఇప్పుడు గురివింద గింజ సమేత గుర్తుకు తెచ్చుకుంటే బాగుంటుంది.



వైసీపీ అక్రమ దోపిడీ అన్యాయాలు మరచిపోయి11సీట్లుఇచ్చినా సిగ్గులేకుండా మాట్లాడుతూ ఉండటం చూస్తే, ఇంగిత జ్ఞానం లేని వైసీపీ నేతలు మాటలు పట్టించుకోవాల్సిన అవసరంలేదు. మహిళలకు అమ్మకు వందనం ఇస్తాం,రైతు కుటుంబాలకు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పథకాలు జోరుగా అమలులోకి వచ్చాయి. వైసీపీ వాళ్ళకి రెడ్ బుక్ పేరుతోచెబితే భయపడి పారిపోతున్నారు. సంక్షేమం వేస్తున్న అభివృద్ధి కే పెద్దపీట కూటమి ప్రభుత్వం. వైసీపీ దౌర్జన్యం ప్రజలు చూశారు,అందుకే 11సీట్లు ఇచ్చారు. పరదాల పాలన, అక్రమ కేసులు, దౌర్జన్యం, ఇవ్వన్నీ వైసీపీ సొంత పాలన.

## మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి గెస్ట్‌హౌస్ స్థలం ప్రభుత్వానిదే

- తేల్చిన అధికారులు




**ధర్మవరం:** వైకాపా నేత, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి గెస్ట్‌హౌస్ స్థలం రాష్ట్ర ప్రభుత్వ భూమిగా అధికారులు గుర్తించారు.గుర్రాల కొండపై కేతిరెడ్డి గెస్ట్‌హౌస్ నిర్మించుకున్నారు. గెస్ట్‌హౌస్ నిర్మించిన స్థలం ప్రభుత్వ భూమి కాదని గతంలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సవాల్ చేశారు.రెండున్నర ఎకరాల అసైన్డ్ భూమిని కుటుంబసభ్యుల పేరుతో రిజిస్టర్‌చేసినట్లు తాజాగా అధికారులు గుర్తించారు. భూమిని స్వాధీనం చేసుకోవడానికి వీఆర్‌వోలు వెళ్లగా.. కొండపైకి వెళ్లే మార్గంలో గేటు వేసి ఉండడంతో వీఆర్‌వోలు వెనుదిరిగారు.

## సచివాలయం రెండో బ్లాక్‌లో అగ్నిప్రమాదం

- బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో అగ్ని ప్రమాదం

**మంగళగిరి:** సచివాలయంలోని రెండో బ్లాక్‌లో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. రెండో బ్లాక్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి వంగల



పూడి అనిత, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టూరిజం మంత్రి కందుల దుర్గేశ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కార్యాలయాలు ఉన్నాయి. బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగినట్లుగా సమాచారం. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలి వద్దకు చేరుకుని మంటలను ఆర్పివేశారు.

## హైకోర్టులో వర్మకు ఊరట

- తొందరపాటు చర్యలు తీసుకోవద్దని సీఐడీకి ఆదేశాలు



**మంగళగిరి:** దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు హైకోర్టులో ఊరట లభించింది.వర్మపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని సీఐడీకి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేయడం, మార్ఫింగ్ ఫోటోలను షేర్ చేసిన కేసులో విచారణకు హాజరుకావాలంటూ వర్మకు ఏపీ సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయితే, సీఐడీ ఇచ్చిన నోటీసులను హైకోర్టులో వర్మ సవాల్ చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు వర్మకు ఊరటనిచ్చింది.



**హైదరాబాద్: స్థానిక సంస్థల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎస్.గౌతమ్‌రావును ప్రకటిం చింది. బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఆయన పనిచేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఏప్రిల్ 23న పోలింగ్, ఏప్రిల్ 25న ఓట్లు లెక్కింపు జరుగుతాయి. నామినేషన్లకు చివరి తేదీ కాగా, ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన, ఏప్రిల్ 9న నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరి గడువు.**



**మధురా నగర్‌లోని కమిషన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కొత్త కోట సీతా దయాకర్ రెడ్డి.**

## ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టిని కలిసి వినతిపత్రం అందించిన ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు
- సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం
- త్వరలోనే విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం హామీ

**హైదరాబాద్:** ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం లభిస్తుందని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఉదయం ప్రజాభవన్‌లో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ ప్రతి నిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కనుకలిసి వినతిపత్రం అందజేశారు.



ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను లచ్చిరెడ్డి డిప్యూటీ సీఎం కు వివరించారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ తో పాటు రాష్ట్ర స్థాయిలో మా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ అనివార్యతను వివరించారు.

ఉద్యోగుల జేఏసీ చైర్మన్, నాయకుల వినతిపై సానుకూలంగా స్పందించిన బట్టి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని, త్వరలోనే పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేస్తామని హామీనిచ్చారు. డిప్యూటీ సీఎంను కలిసిన వారిలో డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు రాములు, జనరల్ సెక్రటరీ రమేష్ పాక తదితరులు ఉన్నారు.

## ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరం

- బాధిత విద్యార్థిని కుటుంబానికి కూటమి ప్రభుత్వ అండగా ఉంటుంది
- ఆత్మహత్యకు కారకుడిపై చట్ట ప్రకారం చర్యలుంటాయి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి:** రాజమండ్రిలో ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరం. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. ఆ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. కిమ్స్ ఆసుపత్రిలో ఇంటర్న్ గా ఉన్న నాగాంజలి తన సూసైడ్ నోట్‌లో కారకుడిగా పేర్కొన్న ఆసుపత్రి ఏజీఎం డా.దువ్వాడ దీపక్‌ను ఇప్పటికే అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియచేశారు.

కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి.



విద్యార్థినులు, యువతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంటుంది. ఇటువంటి ఘటనలు చోటు చేసుకొన్నప్పుడు పోలీసు శాఖ కూడా మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టడంతోపాటు బాధిత వర్గం ఆవేదనను, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోవాలి. తోటి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడితే విద్యార్థులు ఆందోళనకు లోనవుతారు. కోల్ కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న అత్యాచార, హత్య ఘటన సమయంలో మెడికోలు ఆందోళనలు చేయడాన్ని దృష్టిలో ఉంచుకోవాలి.

విద్యార్థులకు, యువతులకు భరోసా, ధైర్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులు తీసుకోవాలి. రాజమండ్రి ఘటన నేపథ్యంలో అనుసరించాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి హోమ్ శాఖ మంత్రి అనిత గారికీ, రాష్ట్ర డీజీపీ కీ తెలియచేస్తాను.

## రూ.11లక్షలతో యానిమేటర్ శ్యామల పరార్!

- గరికపాడులో సంఘటన
- న్యాయం కోసం రోడ్డెక్కిన డ్వాక్రా మహిళలు
- పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేసిన సీసీ

**అమరావతి, మహానాడు:**
మాకు న్యాయం చేయండి మహాప్రభో అని డ్వాక్రా మహిళలు రోడ్డెక్కారు. యానిమేటర్ చేతివాటంతో తామంతా నష్టపోయామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. డ్వాక్రా సొమ్ము 11 లక్షలతో యానిమేటర్ పరార్ అయ్యారని, తమకు న్యాయం చేయకపోతే తీవ్ర ఆందోళన చేస్తామని వారు అధికారులను హెచ్చరించారు. దీంతో పదోతేదీన మహిళలకు న్యాయం చేస్తామని సీసీ హామీ ఇచ్చారు. ఈ సంఘటన గుంటూరు జిల్లా, కాకుమాను మండలం గరికపాడులో చోటుచేసుకుంది.

డ్వాక్రా యానిమేటర్ శ్యామల డ్వాక్రా నగదును సొంతం చేసుకుంది. సరైన సమయానికి ఆ సొమ్మును బ్యాంకులో జమ చేయలేదు. మొత్తం రెండు గ్రూప్ లకు సంబంధించి 11 లక్షలు కాజేసినట్టు బాధితులు ఆరోపిస్తున్నారు. రెండున్నరేళ్లగా యానిమేటర్ కి నగదు ఇస్తున్నామని డ్వాక్రా సభ్యులు తెలిపారు.

చోరీ సంగతి తెలుసుకున్న మహిళలు న్యాయం కోసం ఏపీఎం కు ఫిర్యాదు చేశారు. యానిమేటర్ పై పోలీసులకు సీసీ సుబ్బారావు ఫిర్యాదు చేశారు. సీసీ హామీ మేరకు బాధితులు ఆందోళన విరమించారు.



## 6 నెలలకు ఒకసారి రక్త పరీక్షలు ఆరోగ్యానికి మేలు

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**గుడిపూడి, మహానాడు:** సత్తెనపల్లి రూరల్ మండలం గుడిపూడిలో కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం అపూర్వ హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కన్నాలక్ష్మి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఆరోగ్యం చాలా ముఖ్యమని, ఆరోగ్యంగా ఉండటానికి రక్త పరీక్షలు చాలా అవసరం అని తెలిపారు. ఎప్పుడూ ఎలా మార్పులు వస్తాయో తెలియదు... అందుకే ఆరు నెలలకు ఒకసారి అయినా అన్ని పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచించారు. పేద ప్రజలకు సరైన సదుపాయం లేక వైద్య పరీక్షలు చేయించుకోలేకపోతున్నారని ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈసీజీ, గుండె, స్కానింగ్, కిడ్నీ పరీక్ష, ఎకో, పరీక్షలు షుగర్, బీపీ, జనరల్ వైద్య పరీక్షలన్నీ ఉచితంగా చేస్తారని, ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తారని తెలిపారు.

### శ్రీ సీతారాముల వారికి ఎమ్మెల్యే పూజలు

దూళిపాళ్ళ గ్రామంలో శ్రీ సీతారాముల నూతన శిలాబింబ గణపతి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. స్వామివారికి విశేష పూజలు చేశారు.

## పథకాల అమలుకు ఇబ్బంది లేకుండా సిబ్బందిని వినియోగించండి

- మాజీ మంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మహానాడు:**
గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని ప్రజల అవసరాలు, ప్రభుత్వ పథకాలు, కార్యకలాపాల నిర్వహణకు తగినట్టుగా వినియోగించుకోవాలని, వారి సేవలు ఎక్కడ అవసరమో గుర్తించి, సిబ్బంది విలీన, బదిలీ ప్రక్రియను అధికారులు సమర్థవంతంగా చేపట్టాలని మాజీమంత్రి, శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.శుక్రవారం నియోజక వర్గంలోని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్‌తో మాజీ మంత్రి ప్రత్తిపాటి తన నివాసంలో సచివాలయాల విలీనం, సిబ్బంది బదిలీ, వారి పనితీరుపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ పథకాల అమల్లో ఎంపీడీవోలు బాధ్యతతో పనిచేయాలని, సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ, మంచి ఫలితాలు రాబట్టాలన్నారు.

ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమల్లో ఎలాంటి తప్పులు జరగడానికి వీల్లేదని, ప్రజల సంతృప్తి స్థాయి



పెంచేలా క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు ఉండాలని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పాలన ఉండాలని, అభివృద్ధిపనుల్లో వేగం పెంచాలని ఆయన తెలిపారు. సమావేశంలో నియోజకవర్గంలోని పట్టణ, మూడు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయి బాబు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, ఎంపీడీవో లు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వమే అంజలిని పొట్టన పెట్టుకుంది

- నిందితుడు దీపక్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త
- అందుకే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది
- ఆస్పత్రి మార్చమని కోరినా పట్టించుకోలేదు
- నిందితుడు పని చేసే ఆస్పత్రిలో వైద్యం వద్దని చెప్పాం
- యువతి తల్లిదండ్రుల అభ్యంతరాలను లెక్కచేయలేదు
- సీఎం, డిప్యూటీ సీఎం, హోంమంత్రి కనీసం స్పందించలేదు
- వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి

**తాడేపల్లి:** రాజమహేంద్రవరంలో ఆత్మహత్యా యత్నం చేసిన ఫార్మసీ విద్యార్థిని నాగ అంజలి, 12 రోజుల తర్వాత దుర్మరణానికి ప్రభుత్వమే కారణమని ఎమ్మెల్సీ, వైయస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అ్యధ్యక్షురాలు వరుదు కళ్యాణి ధ్వజమెత్తారు.

ఆ కేసులో ప్రధాన నిందితుడైన దీపక్ ఏజీఎంగా ఉన్న ఆస్పత్రిలోనే అంజలికి చికిత్స చేయొద్దని, వేరే ఆస్పత్రికి తరలించాలని కోరినా, ఆమె తల్లిదండ్రులు కూడా అభ్యంతరం చెప్పినా, ప్రభుత్వం పట్టించుకోలేదని, చివరికి 12 రోజుల్లో ప్రభుత్వం నుంచి ఎవరూ కనీసం పరామర్శించలేదని, తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన వరుదు కళ్యాణి తెలిపారు.


ఒక నరరూప రాక్షసుడి వేధింపులకు ఫార్మసీ విద్యార్థిని నాగ అంజలి అసువులు బాసింది. తన ఆత్మహత్యకు కిమ్స్ ఏజీఎం దీపక్ కారణమని సూసైడ్ నోట్ రాసి మరీ ఆత్మహత్యా యత్నం చేసిన అంజలి పన్నెండు రోజులుగా మృత్యువుతో పోరాడి చివరికి కన్నుమూసింది. ప్రభుత్వమే అంజలిని పొట్టన పెట్టుకుంది.

అంజలి కుటుంబానికి న్యాయం చేసే విషయంలో ప్రభుత్వ ఉదాసీనత కొట్టొచ్చినట్టు కనపడింది. ఏ ఆస్పత్రిలోనైతే ఆత్మహత్య ప్రయత్నం చేసిందో అదే ఆస్పత్రిలో వైద్యం అందిస్తే ఎలా న్యాయం చేసినట్టు అవుతుందని, పైగా ఇదే ఆస్పత్రిలో నిందితుడు దీపక్ ఏజీఎంగా పనిచేస్తున్నాడని అంజలి తల్లిదండ్రుల తరఫున వైయస్సార్సీపీ అనుమానం వ్యక్తం చేస్తూనే ఉంది. ఆస్పత్రి మార్చాలని కోరినా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. నిందితుడు దీపక్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త. అందుకే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది.

గత నెల 23న అంజలి ఆత్మహత్యాయత్నం చేస్తే ఈ 12 రోజుల్లో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోంమంత్రి అనితల్లో ఏ ఒక్కరూ ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి పట్టించుకున్న పాపానపోలేదు. ఆమె కుటుంబాన్ని పరామర్శించడానికి కూడా ప్రయత్నం చేయలేదు.

ఆడబిడ్డలకు అన్యాయం చేస్తే అదే వారికి ఆఖరి రోజు అని చంద్రబాబు, ఆడబిడ్డల మీద కన్నెత్తి చూస్తే తాట తీస్తానన్న పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి ఆడబిడ్డలు ప్రశాంతంగా నిద్రపోవచ్చని చెప్పిన హోంమంత్రి అనిత.. ఈ ముగ్గురూ అంజలి విషయంలో ఎందుకు మౌనం వహించారో సమాధానం చెప్పాలి.

వీళ్లు చేసిన వాగ్దానాలన్నీ మాటలకే పరిమితమని, చేతల్లో చేసేదేం ఉండదని అర్థం అవుతుంది. పోలవరం సందర్శన కోసం వచ్చిన చంద్రబాబు, పక్కనే అంజలి చికిత్స పొందుతున్న ఆస్పత్రి ఉన్నా కన్నెత్తి చూడలేదు.



కామెడీ నాటకాలు వేసుకుని వెకిలి నవ్వులు నవ్వడంలో ఉన్న శ్రద్ధ కూటమి నాయకులకు అమ్మాయిల రక్షణ మీద ఉండటం లేదు. పోలీసులను కూడా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడానికే వినియోగిస్తున్నారు తప్ప, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కాదని అంజలి ఆత్మహత్య వంటి పలు ఘటనలు స్పష్టం చేస్తున్నాయి. మొన్నటికి మొన్న ఇంట్లో ఉన్న తల్లీకూతుర్ల మీద ఉన్మాది దారుణంగా దాడి చేశాడు. ఈ ఘటనలో యువతి తల్లి మరణించింది.

మహిళల మీద ఎన్ని దాడులు, అఘాయిత్యాలు చేసినా మాకేం కాదన్న భరోసాతో ఉన్మాదులు స్వేచ్ఛగా నేరాలకు పాల్పడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితి ఎలా తయారైందంటే ఇంట్లో ఉన్నా, బడికెళ్లినా, పనికెళ్లినా, నడిచి వెళ్లినా.. మహిళలకు రక్షణ ఉండటం లేదు. వైయస్సార్సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన దిశ యాప్ పేరు మార్చడం మినహా, మహిళల రక్షణలో ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదని వరుదు కళ్యాణి ఆక్షేపించారుద.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 05, ఏప్రిల్ 2025



# టీటీడీ పాలనాపరమైన అంశాల్లో జోక్యం చేసుకోలేలేం: హైకోర్టు



మంగళగిరి: తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయ ప్రధాన అర్చక పదవి నుంచి, తనను తిరుమల శ్రీవారి ఆలయం ప్రధాన అర్చకుడిగా బదిలీ చేయాలంటూ పెద్దింటి కుటుంబానికి చెందిన శ్రీనివాస దీక్షితులు వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. టీటీడీ ఎక్కడ విధులు కేటాయిస్తే అక్కడ ఉద్యోగిగా విధులు నిర్వహించాలని శ్రీనివాస దీక్షితులుకు ఆదే శాలు జారీ చేసింది. శ్రీనివాస దీక్షితులు పిటిషన్ పై ఈరోజు విచారణ జరిపిన హైకోర్టు, టీటీడీ పాలనాపరమైన అంశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.



## పిఠాపురం నియోజకవర్గంలో
# అభివృద్ధి పండుగ

- నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన శాసన మండలి సభ్యులు నాగబాబు
- గొల్లప్రోలు తాగునీటి సరఫరా కేంద్రంలో పూర్తయిన అభివృద్ధి పనులు
- గొల్లప్రోలులో అన్న క్యాంటీన్ ప్రారంభం

పిఠాపురం: పిఠాపురం నియోజకవర్గంలో కోలాహలంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనపై గౌరవ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి సారించారు.

పవన్ కళ్యాణ్ చొరవతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. పిఠాపురం నియోజకవర్గ పర్యటనలో భాగంగా శాసన మండలి సభ్యులు కొణిదెల నాగబాబు పూర్తయిన పనులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. అందులో భాగంగా రూ. 28.5 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన గొల్లప్రోలు మండల నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని శాసన మండలిలో



ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం గొల్లప్రోలు హెడ్ వాటర్ వర్క్స్ లో రూ. 65.24 లక్షలతో మంచినీటి సరఫరా కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. పంప్ హౌస్ లో మోటార్ల పని తీరుని పరిశీలించారు. అనంతరం గొల్లప్రోలు పట్టణంలో ఏర్పాటు చేసినఅన్న క్యాంటిన్‌ని ప్రారంభించారు. క్యాంటిన్‌లో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజ నాన్ని వడ్డించారు. నాగబాబు తోపాటు ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ కుమార్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, జనసేన పార్టీ పిఠాపురం నియోజక వర్గం సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.



## సచివాలయంలో అగ్నిప్రమాదంపై
# విచారణ చేస్తాం

- ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని ప్రాథమిక నిర్ధారణ
- ఫోరెన్సిక్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తగు చర్యలు : హోంమంత్రి అనిత

అమరావతి: సచివాలయంలోని రెండో బ్లాక్‌లో జరిగిన అగ్నిప్రమాదం ఘటనపై విచారణకు ఆదేశించామని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. అగ్నిప్రమాద ఘటనా స్థలాన్ని ఆమె పరిశీలించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడి ఘటన పూర్వాపరాలు అడిగి తెలుసుకున్నారు.



అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఉదయం 6. 30 గంటల సమయంలో రెండో బ్లాక్ లోని బ్యాటరీల నుంచి పొగలు రావడాన్ని ఎస్పీఎఫ్ సిబ్బంది గమనించి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారన్నారు. కేవలం 10 నిమిషాలలోపే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారన్నారు. జీఏడీ, సీఆర్డీఏ శాఖల అధికారులు షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణమని ప్రాథమిక అంచనాకు వచ్చారని పేర్కొన్నారు.


ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదంలో కేవలం బ్యాటరీలు మాత్రమే దగ్ధమయ్యాయని.. అంతకుమించి ప్రమాదం ఏమీ లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల సిబ్బందిని ఆదేశించినట్టు తెలిపారు.


# వక్ఫ్ ఓటింగ్‌లో వైకాపా డబుల్ గేమ్

- వక్ఫ్ ఓటు పోటు + ఆపై ఈ ఫోర్జరీ విప్ మోసం

(బాబు భూమా)

అసలే వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు వేయించడంలో విజయం సాధించిన వైవీ బాబాయి తెల్లవారుజామున వచ్చి పడుకున్నారు. నిన్న రాత్రి వైకాపా విప్ జారీ చేయలేదని, క్రాస్ ఓటింగ్ జరగబోతోందని జాతీయ మీడియాలో పెద్ద దుమారం





రేగింది. తెల్లవారుజామున వివేకానంద రెడ్డిని చంపిన సమయంలో రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు వేస్తే ఎవరికి ఎలా తెలుస్తుందిలే అని వైకాపా భావించింది.

కానీ తెల్లారేసరికి రాజ్యసభలో ఎవరి బలం ఎంత, హాజరైన మరియు హాజరుకాని సభ్యుల వివరాలు, పార్టీల వారీగా జారీ చేసిన విప్‌లు, బిల్లుకు అనుకూలంగా మరియు వ్యతిరేకంగా వచ్చిన ఓట్లు, విప్ ఇచ్చిన ఎన్డీఏ & కాంగ్రెస్ పార్టీల ఓట్లను తీసివేసి జాతీయ మీడియాలో లెక్కలు తేల్చేశారు. వైకాపా కూడా ముస్లింలకు వెన్నుపోటు పొడిచిన బ్లాక్ షీప్ పార్టీ అని తేలిపోయింది.

ఈరోజు మధ్యాహ్నం నిద్ర లేచి బిత్తరపోయి గతుక్కుమన్న వైకాపా.. బాబాయిని తరువాత బలిపశువును చేసుకోవచ్చులే అని, చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా సోషల్ మీడియా వారికి పని




అప్పగించింది. వారు ఏమి చేశాడో చూడండి. బాబాయి సంతకాన్ని కత్తిరించి అతికించినా సరిపోయేది. ఫోర్జరీ చేసినట్లు ఒక విప్‌ను సృష్టించి, దానిని ఖండిస్తూ ఇప్పుడు వైకాపా సోషల్ మీడియాలో లేఖను విడుదల చేశారు.

ముస్లింలను మభ్యపెట్టడానికి కాకపోతే.. నిజంగా విప్ ఇచ్చి ఉంటే నిన్ననే ముస్లింలకు తెలిసేలా మీడియాకు ఆ సమాచారం ఇచ్చేవారు. సాక్షిలో స్క్రోలింగులు వేసి హోరెత్తించేవారు. పైగా ఆ తేదీని కూడా తొందర్లో నిన్నటిది వేశారు. ఏ పార్టీ అయినా ఆ రోజు ఓటింగ్‌కు వస్తుందంటే ఆ రోజే విప్ ఇస్తుందా?

చిత్తశుద్ధి ఉంటే కొన్నిరోజుల ముందే ఇచ్చేవారు. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటు వేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి రాజ్యసభలో చర్చ మొదలైన తేదీతో విప్ ఇవ్వరు. ముస్లింలను ఉభయసభల్లో మోసం చేసింది చాలక, మళ్లీ ఇప్పుడు మోసం చేసి బురిడీ కొట్టించడానికి ఈ నాటకం ఆడారు.

మొదటి చిత్రం ఈరోజు విడుదల చేసిన విప్‌లోనిది. రెండో చిత్రం గతంలో బాబాయి అవిశ్వాస తీర్మానం ఇచ్చినప్పటిది. సంతకాలను మీరే చూడండి.

# నాలుగు దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపిన పవన్ కళ్యాణ్

- పిఠాపురం రథాలపేటవాసులకు ఇళ్ల పట్టాలు
- 15 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన శాసన మండలి సభ్యులు నాగబాబు
- శ్రీ పాదగయ క్షేత్రం వద్ద నూతన బస్ షెల్టర్‌కు ప్రారంభోత్సవం

పిఠాపురం: సమస్య ఏదైనా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి చెప్పుకొంటే పరిష్కారం అయి తీరుతుందన్నది ప్రజల నమ్మకం. ఆ నమ్మకాన్ని మరోసారి నిలుపుకొంటూ పిఠాపురం పట్టణ పరిధిలోని రథాలపేట ప్రజలను దశాబ్దాలుగా వేధిస్తున్న సమస్యకు పరిష్కారం చూపారు. 15 మందికి శాశ్వత ఇళ్ల పట్టాలు మంజూరు చేయించారు. పిఠాపురం పర్యటనలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం స్థానిక సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతి గృహంలో జరిగిన ఓ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు కొణిదెల నాగబాబు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు.

పిఠాపురం నుంచి శాసన సభ్యునిగా ఎన్నికైన వెంటనే నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు పవన్ కళ్యాణ్ పర్యటించిన సందర్భంలో రథాలపేట వాసులు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఇళ్ల పట్టాల సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వారు నివాసం ఉంటున్న ఇళ్ల మధ్యకు తీసుకువెళ్లి తమ ఇబ్బందులు తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కి సూచించారు. ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు 15 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు సిద్ధం చేశారు. శుక్రవారం నాగబాబు చేతుల మీదుగా పట్టాలు అందజేశారు.

### అడిగిన వెంటనే వరాలిచ్చే దేవుడు పవన్ కళ్యాణ్

- కొత్తపల్లి అరుణ, లబ్ధిదారు, రథాలపేట

ఈ సందర్భంగా నాగబాబు నుంచి ఇళ్ల పట్టా స్వీకరించిన రథాలపేటకు చెందిన కొత్తపల్లి అరుణ అనే మహిళ మాట్లాడుతూ.. సుమారు 40 ఏళ్లుగా రథాలపేటలో నివాసం ఉంటున్నాం. మా ఇళ్లలోకి పాములు వస్తున్నాయన్నా, మాకు తాగేందుకు నీరు లేదని చెప్పుకున్నా ఇప్పటి వరకు స్పందించిన నాథుడు కనబడలేదు. ఓట్లు వేయించుకునే వారు, సమస్యలు చెప్పుకుంటే ఉన్న ఇళ్లు ఖాళీ చేసి పొమ్మనేవారు. మా సమస్య, మేము పడుతున్న అవస్థలు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి చూపాం. ఆయన తక్షణం స్పందించారు. తాగు నీటి ఇబ్బందులు చూసి వెంటనే కుళాయి వేయించారు. ఇప్పుడు ఇళ్ల పట్టాలు ఇప్పించారు. అడిగిన వెంటనే వరాలు ఇచ్చే దేవుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు.

### సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం ఆధునీకరణ

అభివృద్ధిలో పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే ఓ మోడల్ నియోజకవర్గంగా రూపొందిస్తానని హామీ ఇచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఒక్కో సమస్యకు పరిష్కారం చూపుతూ..

మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించారు. ఈ మేరకు సాంఘిక



సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిఠాపురంలో నిర్వహించబడుతున్న సమీకృత బాలికల వసతి గృహన్ని రూ. 36.5 లక్షల వ్యయంతో ఆధునీకరించారు. బాలికలు విశ్రాంతి తీసుకునే గదుల ఆధునీకరణతో పాటు సౌకర్యాలు మెరుగుపర్చారు.

శుక్రవారం శాసన మండలి సభ్యులు కొణిదెల నాగబాబు నూతన వసతులు కల్పించిన గదులను ప్రారంభించారు.


వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలు, సమస్యలపై బాలికలను ఆరా తీశారు. అనంతరం జేజేఆర్ గ్రూప్ సహకారంతో శ్రీ పాదగయ క్షేత్రం వద్ద జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ , ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ కుమార్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్తుమ్మల రామస్వామి, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, జనసేన పార్టీ పిఠాపురం నియోజక వర్గం సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాసరావు, భీమిలి ఇంఛార్జ్ డాక్టర్ పంచకర్ల సందీప్, గోదావరి ఈస్ట్రన్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకె జగదీష్ , ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దానం లాజర్ బాబు , పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ జయ కృష్ణ , యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క నారాయణ మూర్తి, ఏలేరు ప్రాజెక్ట్ వైస్ ఛైర్మన్ ఊట ఆది విష్ణు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, కో ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ చెల్లిబోయిన ప్రమీల నాగేశ్వరరావు, పార్టీ నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్, చల్లా లక్ష్మి, తెలగంశెట్టి వెంకటేశ్వర రావు, ఒదురి నాగేశ్వరరావు, తోలేటి శిరీష, కదారి తమ్మయ్య నాయుడు, డాక్టర్ పిల్లా శ్రీధర్, డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరిట, షేర్ మార్కెట్‌లో లాభాలంటూ రూ.లక్షల్లో టోకరా!

- నగదు మోసాలపై వెల్లువెత్తిన ఫిర్యాదులు
- వినతులు అందించి పరిష్కారం చూపాలంటూ బాధితులు విన్నపం
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, హౌసింగ్ బోర్డు ఛైర్మన్ బత్తుల

మంగళగిరి, మహానాడు: శ్రీకాకుళానికి చెందిన దేశెట్టి రమణ మూర్తి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ఉద్యోగాల పేరుతో 90 లక్షలు.. ఇతర మోసాలతో మరో కోటిన్నర డబ్బులను తీసుకొని నెల్లూరు జిల్లాకు చెందిన గొల్ల బెనర్జీ అనే వ్యక్తి తనతో పాటు చాలామందిని మోసం చేశాడని ఆరోపించారు. అతని మోసాలపై గతంలో అర్జీ ఇస్తే అధికారులు ఫిర్యాదును పరిష్కరించకుండా అర్జీని క్లోజ్ చేశారని.. అతనిపై ఎఫ్ఐఆర్ ను కూడా



నమోదు చేయలేదని.. దయ చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్య బాబులకు అర్జీ ఇచ్చి వేడుకున్నాడు.

బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం బోయినవారిపల్లె గ్రామానికి చెందిన నక్కల లక్ష్మి గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేస్తూ.. తాము చెల్లారెడ్డిపాలెం గ్రామంలో స్థలాన్ని కొనుగోలు చేసి ఇల్లు కట్టు కుంటుంటే పీట్టా పోలేరమ్మ, పోతిన వెంకటరావు, బొర్రా నాగేశ్వరరావు, బోయిన శ్రీనులు కట్టుకుంటున్న ఇంటిని ధ్వంసం చేయడమే కాకుండా.. తమపై దౌర్జన్యానికి వచ్చి చంపుతామని భయపెడుతున్నారని.. పోలీసులు కూడా అక్రమార్కులకే సహకరిస్తూ తమను ఇల్లు కట్టుకోకుండా బెదిరిస్తున్నారని.. దయ చేసి తమకు న్యాయం చేయాలని లేదంటే తమకు చావే శరణ్యమని ఆమె గ్రీవెన్స్‌లో నేతలకు అర్జీ ఇచ్చి ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీ సత్యసాయి జిల్లా ఓడిచెరువు మండలం నారప్పగారి పల్లి గ్రామానికి చెందిన వై. నాగిరెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..



2017 -2018 మధ్య ఎంజీఎన్ఆర్ఈఎస్ కింద తాము చేసిన పనులకు ఇంకా డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నామని.. దయ చేసి తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన రావెల్ల బాలసుబ్రహ్మణ్యం గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన ఫ్రెండ్ చిర్రా రమేష్ తన వద్ద రూ. 30 లక్షలకు పైగా డబ్బులు తీసుకొని తిరిగి ఇవ్వమంటే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని.. బ్యాంకులో లోన్ తీసుకొని డబ్బులు ఇచ్చానని.. లోన్ కట్టుకోవడానికి తనకు ఇబ్బందిగా ఉందని.. దయ చేసి తనకు సాయం చేయాలని అతని నుండి డబ్బులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

నంద్యాల జిల్లా, గడివేముల మండలానికి చెందిన దేశం సత్యనారాయణరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. కొర్రపోలూరు గ్రామంలో దాదాపు 700 ఎకరాల డిపట్టా భూములు కలవు.. ఈ భూములను ఊరికి చెందిన వ్యక్తులకు కాకుండా రెవెన్యూ అధికారులు డబ్బులు తీసుకుని ఇతరులకు పట్టాలు ఇచ్చారని వాటిని రద్దు చేసి గ్రామంలోని పేదలకు ఆ భూములను పంచాలని విజ్ఞప్తి చేశాడు. గడివేములకు చెందిన జెడ్‌పీటీసీ చంద్రశేఖర్ రెడ్డికి దాదాపు 50 ఎకరాల పట్టా భూమి ఉన్నా వారి కుటుంబ సభ్యులకు కొర్రపోలూరు



గ్రామ డిపట్టా భూములను కేటాయించారి.. ఇలాంటి వాటిని పేదలకు పంచాలని కోరారు. అలాగే గడివేములలో గత ప్రభుత్వంలో ఇచ్చిన జగనన్న కాలనీలో అనర్హులకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని వాటిపై విచారించి అర్హులకు కేటాయించాలని అభ్యర్థించారు.

కర్నూలు టౌన్‌కు చెందిన గద్ద ఎబినేజరు గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేస్తూ.. గుర్తు తెలియని వ్యక్తి 9111179316 అను నెంబర్‌తో తనకు ఫోన్ చేసి స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని నమ్మించి తన వద్ద నుండి రూ. 22 లక్షలు ఫోన్ పే ద్వారా అతని అకౌంట్ నెంబర్34681588946 కు డబ్బులు వేయించుకున్నాడని.. తరువాత అతని నుండి ఎటువంటి రెస్పాండ్ లేదని.. దయ చేసి తనను మోసం చేసి వ్యక్తిపై సైబర్ క్రైమ్ పోలీసులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఆయన, ఆయన కుటుంబం
# చల్లగా ఉండాలి

- 'మన ఇల్లు-మన లోకేష్' కార్యక్రమంలో ఓ వృద్ధురాలి భావోద్వేగం

మంగళగిరి, మహానాడు: మన ఇల్లు–మన లోకేష్ కార్యక్రమంలో మంగళగిరి రత్నాల చెరువుకు చెందిన అడిగొప్పల మల్లీశ్వరి అనే వృద్ధురాలు భావోద్వేగానికి గురయ్యారు. దాదాపు పదేళ్ల నుంచి మంగళగిరి రత్నాలచెరువులో నివాసం ఉంటున్నాం. రహదారి సౌకర్యం, మంచినీరు లేక ఇబ్బందులు పడ్డాం. అద్దె ఇళ్లలో జీవనం సాగించాం. ఎన్నికల సమయంలో రోడ్లు నిర్మిస్తామని, పట్టాలు ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. అన్నట్లుగానే రోడ్లు వేశారు, పట్టాలిచ్చారు. ఇబ్బందుల్లో ఉన్న మాలాంటి వారికి అండగా నిలిచిన ఆయన, ఆయన కుటుంబం చల్లగా ఉండాలి.



ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉంది. గత ప్రభుత్వంలో ఇళ్లలోకి నీరు వచ్చినా పట్టించుకున్న వారు లేరు. రత్నాల చెరువులో నివాసం ఉంటున్న వారికి లోకేష్ చేసిన సాయం మరువలేనిదంటూ కన్నీటిపర్యంతమయ్యారు. ఇంటి పట్టా అందుకునేందుకు వేదిక వద్దకు వచ్చిన వృద్ధురాలు నడవలేకపోవడంతో స్వయంగా మంత్రి లోకేష్.. మహిళ వద్దకు వెళ్లి ఇంటి పట్టా అందించారు. కన్నీటిపర్యంతమైన మహిళను ఓదార్చి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

07

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 05, ఏప్రిల్ 2025 ||

# సర్కారు స్కూళ్లను ప్రోత్సహించండి

- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు

**సికింద్రాబాద్:** ప్రభుత్వ స్కూల్ లను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాల్సి ఉందని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. దూద్ బావి లోని చిలకలగుడా ప్రైమరీ స్కూల్ లో రానున్న విద్యా సంవత్సరానికి ప్రవేశాల కరపత్రాలను పద్మారావు గౌడ్ శుక్రవారం సికింద్రాబాద్ లోని తన నివాసంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్ ల లో వివిధ సదుపాయాలను కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని, సికింద్రాబాద్ లో పేద విద్యార్థులకు ఉపకరించేలా జూనియర్, డిగ్రీ కాలేజీ లను సాధించుకున్నామని తెలిపారు. కొత్త భవనాల నిర్మాణానికి సైతం చురుకుగా ఏర్పాట్లు జరుపుతున్నామని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులు సైతం తమ స్కూల్‌లలో విద్యార్థుల సంఖ్యను



పెంచుకొనేందుకు, మెరుగైన ప్రమాణాలకు కృషి చేయాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం.. కూటమి ప్రభుత్వ లక్ష్యం

- యువ పారిశ్రామిక వేత్తలకు ఊతమిచ్చేలా ఇండస్ట్రీయల్ పాలసీ
- ఇప్పటికే రూ. 8.5 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకువచ్చాం
- పరిశ్రమల స్థాపనలో దేశంలోనే ఏపీని టాప్‌లో నిలుపుతాం
- రాష్ట్రంలో 175 ఇండస్ట్రీయల్ పార్క్ లు ఏర్పాటుకు సన్నాహాలు
- 2 నెలల్లోపే ప్రతి జిల్లాలో ఒక ఇండస్ట్రీయల్ పార్క్
- 20 లక్షల మందికి ఉద్యోగాల కల్పనే ధ్యేయం
- రాష్ట్ర మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ, మహానాడు:**

ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశంలో రాష్ట్రంలో యువ, నూతన పారిశ్రామిక వేత్తలకు ఊతమిచ్చేలా కూటమి ప్రభుత్వం ఇండస్ట్రీయల్ పాలసీని తీసుకువచ్చిందని, ఇప్పటి వరకు రాష్ట్రానికి రూ. 8.5 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకువచ్చినట్టు ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్, ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్ మెంట్, రిలేషన్స్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌లు తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, ఆర్థికాభివృద్ధి ప్రగతిశీల విధానాల కోసం కార్యాచరణ మార్గదర్శకాలను మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్ లు విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ లో శుక్రవారం విడుదల చేశారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా టి.జి. భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం నుంచి పారిశ్రామిక వేత్తలు పారిపోయారన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తున్నామని, వారికి అవసరమైన సహకారం అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఇండస్ట్రీయల్ పాలసీ తీసుకువచ్చింది కాని గైడ్ లైన్స్ రూపొందించలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో బకాయి ఉన్న సబ్సిడీలను కూడా అతి త్వరలోనే విడుదల చేయనున్నామని మంత్రి హామీ ఇచ్చారు. దేశంలోనే బెస్ట్ ఇన్సెంటీవ్ లను అందించే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం



చేపట్టిన తరువాత నూతన పారిశ్రామిక విధానం తీసుకురావడంతో పాటు గత ప్రభుత్వం విడుదల చేసిన పాలసీకి సైతం గైడ్ లైన్స్ రూపొందించినట్టు చెప్పారు.

కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మరో రెండు నెలల్లో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తామని, అలాగే మరో రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 175 ఇండస్ట్రీయల్ పార్క్‌ల ఏర్పాటు చేస్తామని తెలిపారు. కనీసం మండలానికో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నామని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగ కల్పనలో భాగంగా ఇప్పటి నుంచే పారిశ్రామిక అనుకూల విధానాలు అవలంభిస్తున్నామన్నారు.

దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచేలా ఇండస్ట్రీయల్ పాలసీ రూపొందించి అమలు చేయనున్నామని తెలిపారు. ఉపాధి, ఉద్యోగ కల్పనే ధ్యేయంగా సీఎం ఆధ్వర్యంలో ముందుకు వెళుతున్నామని వివరించారు. పి-3, పి-4 విధానంలో ఇండస్ట్రీయల్ పార్క్ లను అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. పారిశ్రామికంగా ప్రైవేటు పార్కులు ఏర్పాటు చేయాలన్న ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కూడా ప్రభుత్వం అవసరమైన ప్రోత్సహకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పరిశ్రమలు, వాణిజ్య, ఆహారశుద్ధి శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ లో భాగంగా ఇండస్ట్రీయల్ ఏర్పాటులో ఫీల్డ్ విజిట్ ను తొలగించాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఎర్లీబర్డ్ పోర్టల్ ద్వారా నూతన పారిశ్రామికవేత్తలు తమ యూనిట్ల వివరాలను అప్ లోడ్ చేయాలని సూచించారు. ఉద్యోగ కల్పనకు అధిక అవకావం ఉన్న పరిశ్రమలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం ఏపీ ఇండస్ట్రీయల్ డెవలప్ మెంట్ పాలసీ 4.0, ఏపీ ఎంఎస్ఎంఈ, ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్ మెంట్ పాలసీ 4.0, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 గైడ్ లైన్స్ ను మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్ లు విడుదల చేశారు. అలాగే వెబ్ పోర్టల్ ను మంత్రులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎంఎస్ఎంఈడీసీ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ రావు, ఏపీటీపీసీ ఛైర్మన్ వజ్జా బాబూరావు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి గద్దం శేఖర్ బాబు, ఏపీఎంఎస్ఎంఈడీసీ సీఈవో ఎం. విశ్వ, పారిశ్రామికవేత్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ముండ్లమూరు మండలం, పసుపుగల్లు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో శుక్రవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు.

# ఏపీలో వర్షాలు

**అమరావతి, మహానాడు:**

రానున్న మూడు రోజులు కొన్నిచోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. రాష్ట్రంలో వాతావరణ అనిశ్చితి



నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో నేడు, రేపు కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు, కాకినాడలో మోస్తారు వర్షాలు, సోమవారం అల్లూరి, కాకినాడ, తూగో, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదన్నారు.

గురువారం 12 ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయని అలాగే 23 ప్రాంతాల్లో 50 మి.మీ పైగా వర్షపాతం నమోదైందని వెల్లడించారు. మన్యం(డి)జియ్యమ్మవలసలో 39.9C అధిక ఉష్ణోగ్రత నమోదైందని ఆయన తెలిపారు.

# ముస్లింలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

- ముస్లింల మనోభావాలు దెబ్బతినకుండా చూడటమే చంద్రబాబు లక్ష్యం
- జగన్‌వి నీచమైన రాజకీయాలు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా

**మంగళగిరి, మహానాడు:**



గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి 164 సీట్లు వచ్చి అఖండ విజయం సాధించడంలో ముస్లింల పాత్ర ప్రముఖమైనది. రాష్ట్ర జనాభాలో ముస్లింలు12 శాతం ఉన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఆకాంక్షతో అన్ని వర్గాలతో పాటు ముస్లిం సమాజం కూడా కూటమికి అండగా నిలిచింది. ముస్లింలకు తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుంచి అండగా ఉంది. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు పార్లమెంటుకు రాగా.. అందులో ముస్లింలకు మూడు ఇబ్బందికర అంశాలు ఉండగా.. చంద్రబాబు చిత్తశుద్ధితో రెండు రోజులు నిద్రాహారాలు మాని ముస్లిం పెద్దలతో, నాయకులతో ఎంపీలతో, ఎన్డిఏ భాగస్వామి పక్షాలతో మాట్లాడారు.

ఆ మూడింటిని సవరణ చేయటంలో చంద్రబాబు చిత్తశుద్ధిని ముస్లిం సమాజం హృదయపూర్వకంగా అభినందిస్తోంది. 22 మంది సభ్యులు ఉంటే అందులో నలుగురు ఎక్స్ అఫీషియో మెంబర్లుగా ముస్లిమేతరులు ఉండాలన్న అంశంపై తెలుగుదేశం పార్టీ అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. చివరికి కనీసం ఆ నిబంధనని రాష్ట్ర ప్రభుత్వాల ఇష్టానికి వదిలేయండి అని చంద్రబాబు సూచించారు. చంద్రబాబు సూచన మేరకు దాన్ని సూత్రపాయంగా కేంద్రం అంగీ కరించింది. ఎందుకంటే అది చాలా అభ్యంతరకరమైన విషయం. ముస్లింల మనోభావాలకు ఏ రకమైన ఇబ్బంది కలిగిన అందుకు అంగీకరించని వ్యక్తి చంద్రబాబు.

రాష్ట్రంలో ముస్లిం సమాజాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకురావడంలో ఆనాడు ఎన్టీ రామారావు కృషి చేశారు. నేడు చంద్ర బాబు చిత్తశుద్ధితో పని చేస్తున్నారు. ఈ విషయం ముస్లిం సమాజానికి స్పష్టంగా తెలుసు. రాత్రి మూడు గంటల వరకు కూడా చంద్రబాబు ముస్లిం నాయకులతో మాట్లాడారు. నాయకులందరితో తర్జన భర్జనలు జరిగాయి. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ దారుణంగా వ్యవహరిస్తోంది. అసలు జగన్మోహన్ రెడ్డికి మనసు ఉందా అని అనుమానం కలుగుతోంది. ముస్లిం సమాజాన్ని మభ్య పెడితే, అబద్ధాలు చెబితే వినే పరిస్థితుల్లో ముస్లింలు లేరు. సీఏఏ, ఎన్ఆర్సీ గాని, ఆర్టికల్ 370 గాని పార్లమెంట్ లో చట్టాలు చేస్తున్నప్పుడు జగన్ ఏ ఒక్క సవరణ అడిగిన పాపాన పోలేదు. నిర్దాక్షిణంగా వ్యవహరించారు.

జగన్ వైసీపీ ఎంపీలకు వొప్పిచ్చి ఓట్లు వేయించారు. నిన్న జరిగిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై లోక్ సభలో వ్యతిరేకించి, రాజ్యసభలో జగన్ మద్దతు ఇచ్చారు. దీనిని ఏమంటారు? ఇంత నీచమైన రాజకీయాలు చేయాల్సిన అవసరమేమిటి? లోక్ సభలో నీ బలం అవసరం లేదు. రాజ్యసభలో బలం అవసరం అనే ఉద్దేశంతో మద్దతు ఇచ్చిన జగన్ ను... ఈ ముస్లిం సమాజం నమ్మే పరిస్థితి లేదు. వైసీపీ హయాంలో బడ్జెట్లో వేల కోట్లు పత్రికా ముఖంగా చూపించి ఒక్క రూపాయి కూడా మైనారిటీ కార్పొరేషన్ కి ఇవ్వలేదు. ఒక్కముస్లిం బిడ్డను ఉన్నత చదువుల కోసం విదేశాలకు పంపించిన పాపాన పోలేదు. విజయవాడ లో హజ్ హౌస్ కు చంద్రబాబు శంకుస్థాపన చేస్తే ఆ జీవోను కూడా రద్దు చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. ఇది ముస్లింలకు ద్రోహం చేయడం కాదా? ఇదంతా ముస్లిం సమాజానికి తెలిసే 2024 సార్వత్రి ఎన్నికల్లో వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారు.

# కూటమి పాలనలో గ్రామీణ రోడ్లకు మహర్దశ

- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి, మహానాడు:** జగ్గంపేట నియోజకవర్గంలో గ్రామీణ రోడ్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అందిస్తున్న సహకారంతో మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మల్లేపల్లి నుండి సుబ్బయ్యమ్మపేట వెళ్లే కిలోమీటరు రహదారికి 60 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం జరుగుతోంది. శుక్రవారం జ్యోతుల



నెహ్రూ పనులను పరిశీలించారు. పంచాయతీరాజ్ డీఈ ఉమా శంకర్, జేఈ నారాయణ మూర్తిలను పనుల వివరాలను అడిగి తెలుసుకుని నాణ్యత ప్రమాణాలతో రోడ్డు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, సుంకవిల్లి రాజు, దిడ్డి చిన్న శ్రీను, శిలామంతుల వీరబాబు, తెలగ రెడ్డి భద్రరావు, సింగలూరి రామ్ దీప్, గండేపల్లి ఎస్సై శివ నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత అభ్యున్నతే కూటమి ధ్యేయం

- ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**దెందులూరు, మహానాడు:** పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలో రబీ సీజన్లో ఏలూరు జిల్లాలోనే తొలి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాల రైతుల సంక్షేమానికి అండగా ఉంటుందని తెలిపారు. ఏలూరు జిల్లాలోనే తొలి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దుగ్గిరాల గ్రామంలో ప్రారంభించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో ధాన్యానికి కనీస గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడ్డారు. ఆర్బికేల ద్వారా సేకరించిన ధాన్యానికి ఎప్పుడు డబ్బులు పడతాయో తెలియక రైతులు ఆందోళన చెందే వారన్నారు. జగన్ ప్రభుత్వం పోతూ పోతూ రాష్ట్రంలోని రైతులను నిండా ముంచేయాలనే దురుద్దేశంతో ధాన్యాన్ని సేకరించి దాదాపు రూ.864 కోట్ల రూపాయల బకాయిలు పెట్టి ఇంటికి వెళ్లిపోయారని ఎమ్మెల్యే ఆరోపించారు.

అయితే రైతులకు అండగా నిలబడటమే లక్ష్యంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం జగన్ ఎగ్గొట్టిన రూ.864 కోట్ల రూపాయల బకాయిలను చెల్లించిందన్నారు. నేడు 24 గంటల లోపే సొమ్ములు నేరుగా వాళ్ళ ఎకౌంట్లో జమ అవుతున్నాయన్నారు. వ్యవసాయ శాఖ ఉపసంచాలకుడు హబీబ్ భాషా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లోనే రైతులకు గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రూ.864 కోట్ల రూపాయల చెల్లింపులో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారన్నారు. రైతుల కోసం ఆరోజు కూటమి ప్రభుత్వం చూపిన చొరవ ప్రభుత్వానికి సైతం ఎంతో మంచి పేరు తెచ్చిందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షుడు బొప్పన సుధా, సీనియర్ నాయకుడు తాతా సత్యనారాయణ, కమ్మ శివరామ కృష్ణ, వ్యవసాయ శాఖ అదనపు సంచాలకుడు వై.సుబ్బారావు, మండల రెవెన్యూ అధికారి భ్రమరాంబ, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు సహా పలువురు కూటమి నాయకులు, అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి

- రూ.16.53 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- పలు శంకుస్థాపనలు చేసిన కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం

**రామచంద్రపురం:** రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ.16.53 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ నాయుడులు శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, మున్సిపల్ సాధారణ నిధులుతో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. తొలుత వెల్లలోని హెడ్ వాటర్ ట్యాంక్ ముఖద్వారం గేటు, ఇతర మరమ్మత్తుల కోసం రూ. 4.99 లక్షలు, రెండవ వార్డ్ స్టిల్ వెల్ పేటలో రూ.5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి, లలిత నగర్ 16 వార్డులోని సి సి రోడ్డు నిర్మాణానికి రూ.3.30 లక్షలు, అలాగే శాంతినగర్ 9వ వార్డులో సీసీ డ్రైయిన్ నిర్మాణానికి రూ.3.24 లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులుకు శంకుస్థాపన గావించారు .



ఈ సందర్భంగా కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాల్లో ప్రజల మౌలిక సదుపా యాలు కల్పన దిశగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. త్రాగునీరు, సిసి రోడ్ల నిర్మాణం, డ్రైన్స్ నిర్మాణం వంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం తగినన్ని నిధులు మంజూరు చేసిందన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చ క్రమంలో కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ శ్రీకాంత్, ఎఈలు, కూటమి పార్టీ నాయకులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# గుండుగొలను వంతెన పనులు త్వరలో పూర్తి

- ఇబ్బందులను ఎంపీ దృష్టికి తీసుకువెళ్ళిన స్థానికులు
- పుట్టా మహేష్ ఆదేశాలతో సైట్‌ను సందర్శించిన అధికారులు

**భీమడోలు, మహానాడు:**

ప్రభుత్వ శాఖల నడుమ కొరవడిన సమన్వయలోపంతో భీమడోలు మండలం గుండుగొలను వద్ద ఏలూరు కాలువపై అసంపూర్తిగా నిలిచిన వంతెన నిర్మాణ పనులు కొలిక్కి తీసుకువచ్చే దిశగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టి సారించారు. భీమడోలు మండలం గుండుగొలను వైపు వెళ్లే ప్రజలు వ్యతిరేక దిశలో జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తూ తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో గుండుగొలను వద్ద ఏలూరు కాలవపై వంతెన నిర్మాణానికి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రూ.3.40 కోట్లు మంజూరు చేసింది. టెండర్ ప్రక్రియ అనంతరం నిర్మాణ పనుల బాధ్యతలు స్వీకరించిన గుత్తేదారు వంతెన నిర్మాణం ప్రారంభించారు. అయితే ఏలూరు కాలవపై అనుమతి తీసుకోకుండా, తమ శాఖ మార్గదర్శకాల మేరకు వంతెన నిర్మాణం చేపట్టనందున తక్షణం పనులు నిలిపివేయాలని ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇటీవల ఆదేశాలు జారీ చేసింది.

స్లాబ్ దశ వరకు చేరిన వంతెన నిర్మాణ పనులు అసంపూర్తిగా



నిలిచాయి. దీంతో ప్రజలు వ్యతిరేక దిశలోనే జాతీయ రహదారి మీదుగా గుండుగొలను వైపు రాకపోకలు సాగిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. స్థానిక ప్రజలు, నాయకులు సమస్యను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం స్పందించిన ఆయన ఇటీవల ఏలూరు శాంతినగర్‌లోని తన కార్యాలయంలో ఎన్.హెచ్.ఏ.ఐ, ఐడబ్ల్యూఏఐ అధికారులతో చర్చించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి వంతెన నిర్మాణ పనులు నిలిచిపోవడం వల్ల అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.

ఎన్.హెచ్.ఏ.ఐ టెక్నికల్ మేనేజర్ సాల్మన్ అన్సోవి, సైట్ ఇంజనీర్ సాయినాథ్, కన్‌స్ట్రక్టివ్ మేనేజర్ సోమేశ్, ఐడబ్ల్యూఏఐ విజయవాడ డిప్యూటీ డైరెక్టర్ సురేష్ శర్మ, జూనియర్ ఇంజనీర్ ఆర్.లోకేష్, ఎంపీ మహేష్ కుమార్ ఓఎస్డి రాఘవులు, స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి గుండుగొలను వెళ్లి ఏలూరు కాలువపై నిలిచిన వంతెన నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. వంతెన అసంపూర్తిగా ఉండటం వల్ల తాము పడుతున్న ఇబ్బందులను స్థానికులు అధికారులకు వివరించారు.

ఎంపీ ఆదేశాలతో ఇక్కడికి వచ్చిన తాము సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు బదులిచ్చారు. పార్లమెంట్ సమావేశాల దృష్ట్యా ఢిల్లీలో ఉన్న ఎంపీ మహేష్ కుమార్ అధికారులతో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాను ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్‌ను స్వయంగా కలిసి వంతెన నిర్మాణానికి అనుమతి కోరుతానని ఫోన్లోనే అక్కడ ప్రజలకు ఎంపీ భరోసా ఇచ్చారు. తాము చెప్పిందే తడువుగా సమస్య పరిష్కారానికి తన వంతు అవిశ్రాంత కృషి చేస్తున్న ఎంపీ మహేష్ కుమార్ కు స్థానిక ప్రజలు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ శనివారం 05, ఏప్రిల్ 2025 ॥

# కళాకారులకు పండగ!

- కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట
- నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కందుకూరి పురస్కారాలు
- ఏప్రిల్ 7వ తేదీలోగా ఎఫ్ డీసీ కార్యాలయానికి దరఖాస్తులు పంపాలి
- ఏప్రిల్ 16వ తేదీన పురస్కారాలు ప్రదానం
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



అమరావతి, మహానాడు: సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు 177వ జయంతి సందర్భంగా ఈ నెల ఏప్రిల్ 16వ తేదీన తెలుగు నాటక రంగ దినోత్సవం పురస్కరించుకొని కళాకారులకు కందుకూరి ప్రతిష్ఠాత్మక, విశిష్ట పురస్కారాలు ప్రదానం చేయనున్నట్టు మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూరి అవార్డుల అంశాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఈ నేపథ్యంలో సంబంధిత పురస్కారాలను కళాకారులకు అందించేలా పునరుద్ధరించామని మంత్రి గుర్తుచేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర చలన చిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

నాటక రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్రస్థాయిలో కందుకూరి ప్రతిష్ఠాత్మక రంగ స్థల పురస్కారం, జిల్లా స్థాయిలో కందుకూరి విశిష్ట పురస్కారాలు ప్రదానం చేయనున్నామన్నారు. ఈ నేపథ్యంలో కందుకూరి పురస్కారాలకు అర్హులైన రచయితలు, దర్శకులు, కళాకారులు, సాంకేతిక నిపుణులు ఈ నెల ఏడోతేదీ(సోమవారం) లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో జిల్లా స్థాయి అవార్డులు అందుకున్న వారు రాష్ట్రస్థాయి అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గతంలో రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న వారి నుండి దరఖాస్తులు స్వీకరించబోమన్నారు. దరఖాస్తులను విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ ఆవరణలో ఎన్న ఎన్టీఆర్ పరిపాలన భవనం నాలుగో అంతస్థులో నేరుగా అందజేయవచ్చన్నారు. దరఖాస్తు ఫారమ్ లను www.apsftvtdc.in నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చని వివరించారు. కందుకూరి పురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరయ్యే అవకాశం ఉన్నట్టు తెలిపారు.

కనుమరుగైన కళలను, చేయూతకు నోచుకోని కళాకారులకు అండగా నిలిచి నాటక రంగానికి పునరుజ్జీవం తెస్తామన్నారు. కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వంలో ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ఇప్పటికే ఉగాది పురస్కారాలను ప్రదానం చేసినట్టు ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ గుర్తుచేశారు. ఆ వెంటనే కందుకూరి పురస్కా రాలను ప్రదానం చేస్తున్నామని ప్రతి ఒక్క కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేగాక త్వరలోనే నందినాట కోత్సవాల నిర్వహణకు సంబంధించిన విధివిధానాలను ఖరారుచేస్తూ ప్రకటన చేస్తామన్నారు.

భూత, భవిష్యత్, వర్తమానాలకు వారధిగా నిలిచే ఏకైక కళారూపం నాటకమని, ఒకప్పుడు సమాజాన్ని చైతన్యపరిచిన గొప్ప సాధనమని అలాంటి కళలను ప్రదర్శించే ప్రతిభ గల కళాకారులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రంగస్థలంపై హావభావాలతో, సంభాషణా చాతుర్యంతో, పాత్రోచితమైన వేషధారణతో, నవరసాలకు ప్రతినిధులై ప్రేక్షకుల మనోఫలకంపై చిత్రించేవే నాటకంలోని పాత్రలు అని తెలిపిన మంత్రి దుర్గేష్ ఇటీవల తాను ప్రదర్శించిన బాలచంద్రుడి ఏకాపాత్రాభినయ పాత్రను గుర్తుచేసుకున్నారు.

## 7 వేల మంది రైతుల నుండి 74 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు

- రూ.154 కోట్లు చెల్లింపు
- 24 గంటల్లోనే రైతుల ఖాతాలకు సొమ్ము జమ
- రైతు నుండి ప్రతి బస్తా కొనుగోలు చేస్తాం
- రైతుల సంతోషమే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యం
- రైతులకు గిట్టుబాటు ధర కల్పించాం
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



వెంకటగిరి, మహానాడు: రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులు పండించిన ప్రతి బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. వెంకటగిరి మండలం యాతలూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీధర్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘ వేంద్ర మీనా, గ్రామ సర్పంచ్ పెంచాలమ్మలతో కలిసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ రైతు సేవ కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు రబీ సీజన్ 2024 - 25 సంవత్సరానికి సంబంధించి రైతులతో నిర్వహించిన ముఖా ముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటుగా ప్రతి బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ధైర్యంగా ఉండాలన్నారు. రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలలోనే 7 వేల మంది రైతుల నుంచి 74 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 154 కోట్లు రైతుల ఖాతాలకు జమ చేశామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లాలో 134 రైతు సేవా కేంద్రాల ద్వారా రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేస్తామని, గత ప్రభుత్వం రైతులకు బకాయిలు చెల్లించ కుండా పెండింగ్ పెట్టిన 1674 కోట్ల రూపాయల బకాయిలను కూటమి ప్రభుత్వం రైతులకు చెల్లించిందని తెలిపారు.

రైతుల అనుభవాలను, వారి కష్టాలను తెలుసుకొనడానికి యాతలూరు గ్రామానికి వచ్చామని, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వాట్సప్ ద్వారా రైతుల ధాన్యంను కొనుగోలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీని తీసుకొచ్చిందని, రైతులకు నచ్చిన రైసు మిల్లులకు ధాన్యంను వారు అమ్ముకోవచ్చునని రైతులకు సూచించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతులకు డబ్బు చెల్లిస్తున్నట్టు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని నాదెండ్ల తెలిపారు. అయితే 24 గంటల్లోనే 90 శాతం మంది రైతులకు జమవుతుందని తెలిపారు. రైతు నుంచి ప్రతి బస్తాని కొనుగోలు చేస్తామని, ధైర్యంగా ఉండాలన్నారు. 17 శాతం తేమ ఉన్ననూ ధాన్యంను కొనుగోలు చేయాలని మిల్లర్ల కు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు.

గోతాల కొరత వల్ల ఏ రైతు ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో జిల్లా కు ఐదు లక్షల గోతాలను అందజేశామని, రైతుల ఆవేదనను అధికారులు అర్థం చేసుకోవాలన్నారు. అధికారులు కార్యాలయాల్లో కూర్చోకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సాధక బాధలు తెలుసుకొని రైతులకు ధైర్యం నూరిపోయాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చూడాలన్నారు. పండించిన ధాన్యాన్ని ఎప్పుడు తీసుకొచ్చినా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు సకాలంలో అందించనున్నట్టు తెలిపారు.

రైతులు రైతు సేవా కేంద్రంలో అమ్మగానే రైతులకు మీరు అమ్మినట్లుగా, మీకు డబ్బులు పడిందని, మీరు సంతోషంగా ఉన్నారా అని మీ ఫోన్‌కు మెసేజ్‌లు వస్తున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు వస్తున్నాయని, గతంలో రైతులు మిల్లర్ల వద్ద నాలుగైదు రోజులు పడిగాపులు కాచే వారమని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు గంటల లోపల మిల్లర్లకు అప్పజెప్పి రైతులు సంతోషంగా వస్తున్నారని రైతులు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీవో లక్ష్మి, డీఎం సివిల్ సప్లైస్ సుమతీ, మండల తహశీల్దార్, ఎంపీడీవో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీల నేతలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

లింగంగుంట్ల పక్కన వెంకటాద్రి నగర్ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేయనున్న మున్సిపాలిటీ వాటర్ పైప్ లైన్ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శంకుస్థాపన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్న ఎమ్మెల్యేకి ఆ కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ డీఈ, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



- మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలి
- అవసరమైన నిధులు... భవనాలు... నియామకాలపై నివేదిక అందజేయండి
- వైస్ ఛాన్సలర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



# విద్యార్థి కేంద్రంగా యూనివర్సిటీలు పని చేయాలి

హైదరాబాద్,మహానాడు: తెలంగాణలోని విశ్వ విద్యాలయాలన్నీ విద్యార్థుల కేంద్రంగా పని చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే కోర్సులు ఉండాలని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సుల బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐసీసీసీలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు.

ప్రస్తుతం ప్రభుత్వ విశ్వ విద్యాలయాలకు గ్రామీణ ప్రాంతాల నుంచి, ఆర్థిక స్థోమత లేని కుటుంబాల నుంచే విద్యార్థులు వస్తున్నారని.. వారికి సరైన భవిష్యత్ కల్పించేలా మన బోధన ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆర్థిక స్థోమత ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన వారు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులను ఎంచుకొని ప్రైవేటు విశ్వ విద్యాలయాల వైపు వెళ్లిపోతున్నారని.. వారితో ఎదురయ్యే పోటీని ప్రభుత్వ విశ్వ విద్యాలయాల విద్యార్థులు ఎదుర్కోవాలంటే డిమాండ్ ఉన్న కోర్సులనే మనం బోధించాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు.

గతంలో నియమించిన ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారనే భావనతో పలు విశ్వ విద్యాలయాల్లో పెద్దగా ప్రాధాన్యం లేని కోర్సులను బోధిస్తున్నారని, వాటిని రద్దు చేసి నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. ఆయా కోర్సులకు సంబంధించి ఉన్న ప్రొఫెసర్లకు అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలు అప్పగించాలని సీఎం పేర్కొన్నారు. కొందరు ప్రొఫెసర్లకు రిహాబిలిటేషన్



సెంటర్లుగా యూనివర్సిటీలను మార్చొద్దని సీఎం సూచించారు.

ఈ సందర్భంగా ఆయా యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు తమ విశ్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్ల కొరత, భవనాలు, ఇతర వసతుల సమస్యలను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. యూనివర్సిటీల బాగుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం తెలిపారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు అంతా సమావేశమై తమ ఉమ్మడి సమస్యలు, అలాగే యూనివర్సిటీల వారీగా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావుతో సమావేశం కావాలని సీఎం సూచించారు.

అనంతరం యూనివర్సిటీల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని సీఎం సూచించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వరరావు, చారకొండ వెంకటేష్, జ్యోత్స్న శివారెడ్డి, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు ప్రొఫెసర్ కుమార్ మొలుగారం, ప్రొఫెసర్ కె.పత్రాప్ రెడ్డి, డాక్టర్ టి.యాదగిరిరావు, ప్రొ.ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ప్రొ.జి.ఎన్.శ్రీనివాస్, ప్రొ.ఉమేష్ కుమార్, ప్రొ.సూర్య ధనంజయ్, ప్రొ.కిషన్ కుమార్ రెడ్డి, ప్రొ.టి.గంగాధర్, ప్రొ. ఏ.గోవర్ధన్, ప్రొ.వి.నిత్యానందరావు, ప్రొ.ఘంటా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్‌లో కూర్చుంటే కుదరదు సీఎం గారూ?

- ఇంత మంది పోలీసులు ఉన్నా ద ఇన్ని అత్యాచారాలు జరగడం ఏమిటి ?
- మహిళా కమిషన్ ఏం చేస్తోంది ?
- పోలీసులకు మహిళా కమిషన్ ఎందుకు నోటీసులు ఇవ్వలేదు?
- రేవంత్ పాలనలో పోలీసులంటే ప్రజలకు క్రమంగా నమ్మకం పోతోంది
- బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ .ఎస్ .ప్రవీణ్ కుమార్

హైదరాబాద్: ఈ రోజు ఉదయం సాధారణ దుస్తుల్లో ఉన్న పోలీస్ అధికారి తెలంగాణ భవన్‌కు వచ్చారు. దిలీప్ కొణతంకు నోటీసులు ఇచ్చేదుకు వచ్చానని చెప్పారు. హెచ్ సీ యూ కేసుకు సంబంధించి పోస్టు పెడితే నిర్మల్ నుంచి పోలీసులు వచ్చారు. క్రిశాంక్ మీద కూడా కేసులు పెట్టారు

బీ ఆర్ ఎస్ నాయకుల మీద అక్రమ కేసులు యథేచ్ఛగా రేవంత్ రెడ్డి సూచనలతో పెడుతున్నారు. అక్రమ కేసులను ఖండిస్తున్నాం. మహిళలకు రాష్ట్రం లో రక్షణ్ లేకుండా పోయింది. గత వారం రోజుల్లోనే నలుగురు మహిళల పై అత్యాచార ఘటనలు జరిగాయి. మేడ్చల్ ఎం ఎం టీ ఎస్ మహిళా భోగిలో ఉన్నప్పటికీ మహిళ పై అత్యాచారం జరిగింది.

సంగారెడ్డి కంది లో భర్తను కట్టేసి మహిళ పై అత్యాచారం జరిగింది.నాగర్ కర్నూల్ లో ఓ గుడి దగ్గర మహిళపై సామూహిక అత్యాచారం జరిగింది. మార్చి 31 న జర్మనీ మహిళ పై పహాడీ షరీఫ్ లో అత్యాచారం జరిగింది. ఇన్ని అత్యాచారాలు జరగడం మామూలు విషయం కాదు. హెూం మంత్రి గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ఉన్నారు. ఇంత మంది పోలీసులు ఉన్నా ఇన్ని అత్యాచారాలు జరగడం ఏమిటి ? ఘోరమైన ఘటనలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి వాటిపై కనీసం సమీక్షలు పెట్టలేదు. మున్సిపల్ పాలన పై రివ్యూ లు పెడుతున్న సీఎం హెూం శాఖ పై మాత్రం పెట్టడం లేదు.

కమాండ్ కంట్రోల్ సెంటర్ కు వస్తున్న సీఎం, శాంతి భద్రతల పై సమీక్ష పెట్టరా ? బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కేసీఆర్ హయం లో మహిళల రక్షణకు 331 షీ టీమ్ లు ఏర్పాటు చేశారు. 11 లక్షల సీసీ కెమెరా లు పెట్టారు. పోలీసు వ్యవస్థ ఆధునీకరణ కు 770 కోట్ల కేసీఆర్ వెచ్చించారు.

పోలీసులు డయల్ 100 కు ఫోన్ చేసినా ఇపుడు స్పందించడం లేదు. పోలీసులు తమ దృష్టి నంతా బీ ఆర్ ఎస్ నేతల పై కేసులు పెట్టడం పై దృష్టి పెట్టారు రేవంత్ పాలన లో పోలీసులంటే ప్రజలకు క్రమంగా నమ్మకం పోతోంది మహిళలకు రక్షణ కల్పించమంటే రేవంత్ రెడ్డి హెచ్ సీ యూ లో నాలుగు వందల ఎకరాలు ఆక్రమించేందుకు పోలీసులను పంపారు. అక్కడ కూడా విద్యార్థినుల పై పోలీసులు లాఠీలు ప్రయోగించారు

బీ ఆర్ ఎస్ నేతలు ప్రభుత్వ హామీలు అమలు చేయాలనీ అడిగితే కేసులు పెట్టారు. చిన్నారుల మీద అత్యాచారాలు చేసిన వారికి శిక్షలు కూడా పడటం లేదు. కమాండ్ కంట్రోల్ లో కూర్చుంటే కుదరదు సీఎం గారూ ? అత్యాచార భాదితులను హెూమ్ మంత్రిగా రేవంత్ రెడ్డి పరామర్శించాల్సింది. మహిళా కమిషన్ ఏం చేస్తోంది ? అత్యాచార ఘటనలకు సంబంధించి పోలీసులకు మహిళా కమిషన్ ఎందుకు నోటీసులు ఇవ్వలేదు

సీఎం ,మహిళా కమిషన్ మౌనం లో అర్థం ఏమిటీ ? మహిళల మీద అత్యాచారాలు జరుగుతున్నా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెట్టకపోవడం ఏమిటి? ప్రభుత్వం దృష్టి అంతా బీ ఆర్ ఎస్ నేతలను జైలు కు పంపడం పైనే ఉంది. ఎన్నికల్లో హామీలు ఇచ్చి అమలు చేయక మహిళలకు మోసం చేశారు.

ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం మహిళలకు రక్షణ కూడా ఇవ్వలేక పోతోంది. గతం లో దిశ కేసులో కేసీఆర్ కఠినంగా శిక్షించారు. అత్యాచార నిందితులను ఉరికంబం ఎక్కించినా తప్పులేదు నాలుగు అత్యాచార ఘటనలకు సంబంధించి తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెట్టి నిందితులను శిక్షించాలి.

రేవంత్ రెడ్డి మాటలు చెబితే సరిపోదు. మహిళలకు రక్షణ ఇవ్వాలి.

## టీటీడీ సిఫార్సు లేఖల కోసం తెలంగాణ ప్రజాప్రతినిధులకు ప్రత్యేక పోర్టల్

- టీటీడీ దర్శనానికి ప్రత్యేక పోర్టల్ అందుబాటులో
- ప్రజాప్రతినిధులు ఇకపై పోర్టల్ ద్వారానే సిఫార్సు లేఖలు
- పోర్టల్‌లో లేని లేఖలను టీటీడీ అంగీకరించదు

తిరుమల: తెలంగాణ ప్రజాప్రతినిధులు ఇకపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి ఇచ్చే సిఫార్సు లేఖల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పోర్టల్ ద్వారా లేఖలు పంపించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు భక్తులకు ఇచ్చే విఐపి బ్రేక్ దర్శనం, రూ. 300 ప్రత్యేక దర్శన టిక్కెట్లకు సంబంధించిన లేఖలన్నీ ఈ పోర్టల్ ద్వారానే సమర్పించాల్సి ఉంటుందని అధికారికంగా ప్రకటించారు.

భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం ఈ పోర్టల్‌ను ప్రజాప్రతినిధులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇకపై ప్రజాప్రతినిధులు ఈ పోర్టల్ ద్వారానే సిఫార్సు లేఖలను తయారు చేసి, వాటిని సంతకం చేసిన తర్వాత స్కాన్ చేసి అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. అనంతరం భక్తులకు అసలు లేఖను అందజేయవచ్చు. ఈ విధానం ద్వారా ప్రజాప్రతినిధులు ఇచ్చే లేఖలకు ఒక ప్రత్యేకమైన సమర్థమైన విధానం నెలకొంటుందని అధికారులు పేర్కొన్నారు.

ఈ పోర్టల్‌లో నమోదైన లేఖల వివరాల ప్రకారమే టీటీడీ భక్తులకు దర్శన అనుమతులను మంజూరు చేస్తుందని స్పష్టం చేశారు. పోర్టల్‌లో లేనికాని



లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం అంగీకరించదని తెలియజేశారు. ప్రజా ప్రతినిధులకు ఈ పోర్టల్‌ను ఎలా ఉపయోగించాలో వివరించే యూజర్ గైడ్ కూడా అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరూ ఈ కొత్త విధానాన్ని పాటించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.



వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .హాజరైన ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గంటా చక్రపాణి, జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గంగాధర్, విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, తదితరులు.



తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్‌గా నియమితులైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి

## ఓబీసీల దీక్షకు ఎంపీలు సురేష్ రెడ్డి, వద్దిరాజు సంఘీభావం

ఢిల్లీ: దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుండడం తీవ్ర విచారకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి,డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రలు అన్నారు.చట్టసభలలో ఓబీసీలకు రిజర్వేషన్స్ కల్పిస్తూ, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ




శాఖ ఏర్పాటు చేయాలంటూ హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్,రాష్ట్ర శాఖ అధ్యక్షులు పర్వతం సతీష్,ఓబీసీ స్టూడెంట్స్ జేఏసీ ఛైర్మన్ జక్కని సంజయ్ తదితరులు ఆమరణ దీక్ష చేపట్టారు.

ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రాంగణంలో ఈనెల ఒకటవ తేదీ నుంచి కొనసాగుతున్న ఈ దీక్షా శిబిరాన్ని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు శుక్రవారం మధ్యాహ్నం సందర్శించి తమ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓబీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి నివేదించడాన్ని గుర్తు చేశారు.

మహిళలతో పాటుగా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని వారు స్పష్టం చేశారు.అయితే, దీనికి ముందు దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాల్సి ఉంటుందన్నారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80ఏండ్లు సమీపిస్తున్నా కూడా ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం శోచనీయమన్నారు.

రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ సందర్భంలో ఖాళీగా ఉన్న ఆరింటిలో నాలుగు పదవులను బీసీలకే ఇవ్వాలని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు కాంగ్రెస్ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో 42%రిజర్వేషన్స్ అమలునకు కేంద్రంపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడితే తమ పార్టీ బీఆర్ఎస్ రాజ్యసభలో సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు హామీనిచ్చారు.

ఈ దీక్షలో విప్లవ సామాజికవేత్త భండారి గంగాధర్, అంబేద్కర్ అజాదీ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి, సామాజిక విప్లవనేత గడ్డం మోహన్ రెడ్డి,రజక రిజర్వేషన్స్ పోరాట సమితి అధ్యక్షుడు కాపర్తి కుమార్ గార్గే,బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ, ఓబీసీ ఆజాదీకి పలువురు నాయకులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

09

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 05, ఏప్రిల్ 2025 ||

# వక్ఫ్ బిల్లుపై కోర్టుకెక్కిన కాంగ్రెస్, మజ్లిస్



హైదరాబాద్, మహానాడు: కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ ఎంపీ మొహమ్మద్ జావేద్ ఈ చట్టంపై పిటిషన్లు దాఖలు చేశారు. వక్ఫ్ చట్టంలో తెచ్చిన మార్పులు రాజ్యాంగ విరుద్ధమని వారు పేర్కొన్నారు.

ముఖ్యంగా ఆర్టికల్స్ 14, 25, 26, 29, 300ఏలను ఈ సవరణలు ఉల్లంఘించాయని పిటిషనర్లు వాదిస్తున్నారు. అందుకే సుప్రీంకోర్టు తక్షణ జోక్యం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఈ సవరణ చట్టం పార్లమెంట్‌లో ఆమోదం పొందినదే కాని, రాష్ట్రపతి ఆమోదం మాత్రమే మిగిలి ఉంది.

# బీజేపీతో కలిసి బాబు,జగన్,పవన్‌లు పోలవరం ప్రాజెక్ట్‌ను చంపేశారు

- నేను రాజకీయాల్లో ఉన్నది కేవలం జగన్ ను తిట్టడానికి కాదు
- ఫేజ్ 2 అనేది పచ్చి అబద్ధం
- 41.15 మీటర్ల ఎత్తులో పోలవరం అంటే అది ప్రాజెక్ట్ కాదు
- పోలవరం ఇక బ్యారేజ్, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గా మారే ప్రమాదం
- 85 వేల కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా ఎగ్గొట్టేందుకు ఎత్తు తగ్గించారు
- దాదాపు 22 వేల కోట్ల కోసం రాష్ట్ర ప్రయోజనాలను బీజేపీ దెబ్బతీసింది
- ప్రాజెక్ట్ నిర్మాణం 45.7 మీటర్ల ఎత్తులో నిర్మించండి
- అనాడు మోడీ వచ్చి మట్టి కొట్టారు
- ఇప్పుడు సున్నం కొట్టడానికి వస్తున్నారు
- ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి

విజయవాడ: రాష్ట్ర విభజన తర్వాత విభజన హామీలు ఒక్కటి కూడా నెరవేరలేదు. బీజేపీ గత 10 ఏళ్లుగా మోసం చేస్తుంది. ప్రత్యేక హోదా ఏపీకి అతి ముఖ్యమైనది. 2014 లో ప్రత్యేక హోదా 10 ఏళ్లు ఇస్తామని మోడీ హామీ ఇచ్చారు. దిల్లీని మించిన రాజధాని కట్టిస్తాం అన్నారు. పోలవరం మొత్తం కేంద్రమే కడుతుందని చెప్పారు. ఇచ్చిన హామీలు ఒక్కదానికి దిక్కులేదు. హోదా తో పాటు రాష్ట్రానికి పోలవరం అంతే ముఖ్యం.

పోలవరం ఆంధ్ర జీవనాడి. రైతులకు ఊపిరి.



ఇవ్వాల్టి వరకు ప్రాజెక్ట్ పూర్తి కాలేదు. దీనికి భాధ్యత ఎవరు? పోలవరం వైఎస్ కల. వైఎస్ ముఖ్యమంత్రి అయ్యాక అన్ని అనుమతులు తీసుకు వచ్చి పనులు ప్రారంభించారు. 7 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు... 22 లక్షల ఎకరాలు ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యం. వైఎస్ పనులు ప్రారంభించినప్పుడు అంచనా వ్యయం 10,151 కోట్లు. ప్రాజెక్ట్ సామర్థ్యం 194 %ఎష% లు. ప్రాజెక్ట్ ఎత్తు 45.7 మీటర్లు. ఇలా కడితేనే అది పోలవరం ప్రాజెక్ట్. ఇప్పుడు పోలవరం ఎత్తు 41 మీటర్లకు కుదించారు. ఇలా కడితే అది పోలవరం కాదు. పోలవరం జీవనాడి అవ్వదు. వైఎస్ హయంలో 33 శాతం పనులు అయ్యాయి. ఆ తర్వాత ఎవరు కూడా పోలవరం పనులను పట్టించుకోలేదు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ ను జాతీయ ప్రాజెక్టు గా గుర్తించింది. 2019 లో అధికారంలో వచ్చిన బాబు కేవలం 17 శాతం పనులు చేశారు. ప్రాజెక్ట్ అంచనాను అమాంతం పెంచారు. 50 వేల కోట్లకు పెంచేశారు.

జగన్ అధికారం లో వచ్చాకా పోలవరం పనులు 3 శాతం దాటలేదు. తండ్రి ఆశయాన్ని జగన్ ముందుకు తీసుకు వెళ్ళలేదు. రివర్స్ టెండర్ల పేరుతో ప్రాజెక్టను నాశనం చేశారు. మొత్తంగా 10 ఏళ్లలో 50 శాతం పనులు దాటలేదు. ఇప్పుడు బీజేపీ పోలవరం పై గేమ్ ఆడుతుంది. చంద్రబాబు మళ్ళీ బీజేపీ తో పొత్తు పెట్టు కొని పోలవరం ప్రాజెక్ట్‌కి ద్రోహం చేస్తున్నారు. చంద్ర బాబు పగలు పడిన గోతిలో రాత్రి పడ్డారు. అందరు కలిసి పోలవరం ప్రాజెక్ట్ స్వరూపం మార్చేశారు.

జగన్ ,బాబు ఇద్దరు బీజేపీ కి లొంగిపోయారు. ప్రాజెక్ట్ ఫుల్ స్టోరేజ్ కెపాసిటీ 45 నుంచి 41 మీటర్ల కు కుదించారు. 41 మీటర్ల ఎత్తులో మాత్రమే ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని చూస్తున్నారు. ఫేజ్ 1, ఫేజ్ 2 అంటూ మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఫేజ్ 1 ప్రకారం 41 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే ఇది ప్రాజెక్ట్ కాదు. 41 మీటర్ల ఎత్తులో కడితే అది బ్యారేజ్ మాత్రమే. 41 మీటర్ల ఎత్తులో ప్రయోజనాలు ఏంటి అనేది మాత్రం చెప్పడం లేదు.

ఎన్ని ఎకరాలకు ఇస్తారు అనేది క్లారిటీ లేదు. 41 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే ఎన్ని ఎకరాలకు ఇస్తారు...వెంటనే శ్వేత పత్రం ఇవ్వండి. బీజేపీ ఉద్దేశ్యం పోలవరం 41.15 మీటర్ల ఎత్తునే. ఫేజ్ 2 నిర్మాణం అనేది అబద్ధం. మినిమం స్టోరేజ్ ఎత్తులోనే ఇక పోలవరం ప్రాజెక్ట్. 41.15 ఎత్తులో నిర్మాణం అని కేంద్రం పోలవరం వెబ్ సైట్‌లో పెడితే...ఎంపీలు నోరు మూసుకొని కూర్చు న్నారు. ప్రాజెక్టు బ్యారేజ్ గా...లిఫ్ట్ ఇరిగేషన్ గా మిగిలి పోయే ప్రమాదం ఉంది. ఇది రాష్ట్రంపై బీజేపీ చేస్తున్న కుట్ర. ఈ కుట్రలో భాగం బాబు,జగన్,పవన్. 41 మీటర్ల ఎత్తులో నిర్మాణం జరిగితే 30 లక్షల ఎకరాలకు సాగునీరు అందదు. 41 మీటర్ల ఎత్తులో కూడా ప్రయో జనాలు తగ్గవు అనేది కూటమి చెప్తున్నది అబద్ధం. ఫేజ్ 1 లో ఎన్ని ఎకరాలు... ఫేజ్ 2లో ఎన్ని ఎకరాలు.. కూటమి ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. చాలా తెలివిగా ప్రజలను మోసం చేస్తున్నారు. పోలవరంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి అంటే 33 వేల కోట్లు కావాలి.

దాదాపు 96 వేల కుటుంబాలకు ఇంకా రీహాబిలి టేషన్ చేయాలి. 85 వేల కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ఇవ్వకుండా ఎత్తు తగ్గించడం కుట్ర. ఆర్ అండ్ ఆర్ ఎగ్గొట్టే విధంగా ఎత్తు తగ్గించారు. 80 వేల కుటుంబాలకు ప్యాకేజీ ఎగ్గొడుతున్నారు. కేవలం 20 వేల కుటుంబాలకు మాత్రమే ఇచ్చి మోసం చేశారు. మిగతా 80 వేల కుటుంబాలను అన్ని రకాలుగా మోసం చేస్తున్నారు.

పోలవరం ప్రాజెక్ట్ యథావిధిగా ఉండాలి. మిమ్మల్ని చేతులు జోడించి అడుగుతున్నాం. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయండి. 45.7 మీటర్ల ఎత్తు కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుంది. జగన్ చేసిన తప్పును మీరు కరెక్ట్ చేయండి. 45 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే... అంచనా వ్యయం ఎలా తగ్గింది? 55 వేల కోట్ల నుంచి 30 వేల కోట్లకు ఎలా అంచనా వ్యయం తగ్గించారు ? ఆర్ అండ్ ఆర్ ను కుదించారు కాబట్టే అంచనా వ్యయం తగ్గింది..

నేను రాజకీయాల్లో ఉన్నది కేవలం జగన్‌ను తిట్ట డానికి కాదు. నేను ఏపీ కాంగ్రెస్ ప్రెసిడెంట్. రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని అంశాలు మాట్లాడాల్సి ఉంటుంది. కానీ జగన్ మీద తిట్టడానికి కోసమే అనే విధంగా కవరేజ్ ఇవ్వడం బాధాకరం. నన్ను అఫెక్ట్ చేసే స్థాయి ఎప్పుడో జగన్ సరిపోయాడు నా పిల్లలను మోసం చేసిన వాడిగా జగన్‌రెడ్డి మిగిలాడు. మోడీ వస్తే మమ్మల్ని దగ్గరకు రాణిస్తారా? అనుమతి ఇస్తే అడుగుతాం. అనాడు వచ్చి మట్టి కొట్టాడు. ఇప్పుడు సున్నం కొట్టడానికి వస్తున్నాడు.

# సమిష్ఠి నిర్ణయం ప్రకారమే గౌతంరావు ఎంపిక


- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి

హైదరాబాద్: మాజీ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ రాంచందర్ రావు నాయకత్వంలో, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి ఎంపిక ప్రక్రియలో కేంద్ర నాయకత్వం ఆదేశాల మేరకు నగరంలోని పార్టీ కార్పొరేటర్లు, నగర అధ్యక్షులు, సీనియర్ నాయకులతో సంప్రదింపులు జరిపి, వారితో చర్చించడమైంది.

ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక సందర్భంగా కేంద్ర మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ తో కలిసి రాంచందర్ రావు సమాలోచనలు నిర్వహించి, అభ్యర్థి ఎంపికపై కేంద్ర పార్టీకి నివేదించారు.

ఈ నేపథ్యంలో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా డా.ఎన్. గౌతమ్ రావుని పార్టీ అధికారికంగా ప్రకటించింది. హైదరాబాద్ కలెక్టరేట్ పరిధిలోని 84 కార్పొరేటర్ అభ్యర్థులు, 15 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు, నలుగురు పార్లమెంటు సభ్యులు, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ఇద్దరు ఎమ్మెల్సీలు కలుపుకొని సుమారు 117 మంది ఓటర్లు ఈ ఎన్నికలో పాల్గొం టారు. మొదటి నుంచి అఖిల భారత విద్యార్థి పరిషత్ లో చురుగ్గా పాల్గొని, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. 30 ఏళ్లు ఏబీవీపీ లో పనిచేస్తూ, గత 15 ఏళ్లుగా బిజెపిలో పనిచేస్తూ, భాగ్యనగర సంఘటన సహ మంత్రిగా, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులుగా గౌతంరావు సేవలందించారు.

పార్టీ పేరులోనే మతాన్ని ఉంచుకున్న ఎంఐఎం పార్టీ ప్రజావ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా బిజెపి మొదటి నుంచి నిరంతర పోరాటం చేస్తోంది. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో వత్తాసు పలికి అంట కాగడం ఎంఐఎంకు పరిపాటే. సంతుష్టీకరణ రాజకీయాలకు తలవంచేలా కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంకు మద్దతు ఇస్తోంది. నిజాంపాలనలో ఫైర్ సర్వీస్ స్టేషన్‌గా ఉన్న భవనం, కాంగ్రెస్ హయాంలో ఎంఐఎంకు మద్దతు తెలిపే చర్యల కారణంగా, దారుస్సలాం కేంద్రంగా మారింది. 1978లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి పాలనలో, హైదరాబాద్‌లో రమిజాబీ అనే మహిళపై జరిగిన అత్యాచార ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రోజుల పాటు కర్ఫ్యూ విధించబడింది. ఆ సమయంలో ఎంఐఎం దారుస్సలాం ప్రాపర్టీ కేసును తీసుకువచ్చి, కర్ఫ్యూ ఎత్తివేసే ఒప్పందంగా ఉపయో



గించుకుంది. చెన్నారెడ్డిహయాంలో మతోన్మాద ఎంఐఎం పార్టీ దారుస్సలాం ప్రాపర్టీ కేసుపై ఒత్తిడి తీసుకు రావడంతో కేసు ఉపసంహరించబడింది. పీవీ నరసింహా రావు హయాంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఎంఐఎం వ్యవహరించగా, దక్కన్ మెడికల్ కాలేజ్‌ను 100 ఫీట్ల నుంచి 150 ఫీట్ల వరకూ విస్తరించుకునేలా చర్యలు జరిగాయి. ఎంఐఎం పార్టీ బ్లాక్ మెయిలింగ్ విధానాల ద్వారా అనేక అక్రమాలకు పాల్పడిన దాఖలాలు ఉన్నాయి. గత మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లోకరీంనగర్–నిజామాబాద్–అదిలాబాద్–మెదక్ పట్టభద్రుల నియోజక వర్గంలో మాత్రమే కాంగ్రెస్ పార్టీ పోటీ చేసి, మిగతా రెండు నియోజకవర్గాల్లో పోటీ చేయకుండా విరమించు కుంది. కరీంనగర్, మంచిర్యాల, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లో స్వయంగా ముఖ్యమంత్రి సహా మంత్రులు ప్రచారం చేసినా, ప్రజలు రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బిజెపిని గెలిపించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీకి భయపడి కాంగ్రెస్ పోటీ చేయడం లేదు. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ ఓట్ల సంతుష్టీకరణ రాజకీయాల నేపథ్యంలో మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేయడం లేదన్న భావన స్పష్టంగా కనిపిస్తోంది.

రాజ్యసభలో నిన్నటి వరకు వక్ఫ్ బోర్డు బిల్లుపై చర్చ జరిగింది. ముస్లిం మైనారిటీల్లో పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులు అందేలా నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసు కొచ్చిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందింది. ఈ బిల్లు ఆమోదం చెందే ప్రక్రియలో తెలంగాణకు చెందిన 8 మంది బిజెపి పార్లమెంట్ సభ్యులు కీలక భాగస్వామ్యం వహించారు.

370 ఆర్టికల్ రద్దు, అయోధ్యలో రామ మందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ బోర్డు బిల్లు వంటి చారిత్రక నిర్ణయాల్లో తెలంగాణ బిజెపి ఎంపీలు కీల కంగా పాల్గొన్నారు. ఇది తెలంగాణ ప్రజల అదృష్టంగా భావించాల్సిన విషయం.

మతోన్మాద మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రజలందరూ ఒక్కటవ్వాలి. మతాన్ని అడ్డుపెట్టుకుని ఓట్ల కోసం రాజకీయాలు చేసే పార్టీలకు వ్యతిరేకంగా బిజెపి పోరాటం కొనసాగుతుంది. ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలపాలని కోరుతున్నాం. ఏప్రిల్ 23న జరగనున్న హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి డా. ఎన్. గౌతమ్ రావు ని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. దేశ ఐక్యతకు కట్టుబడి ఉన్న భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలపాలని కోరుతున్నాం.

# అంజలి మృతి బాధాకరం

- ఆమె కోలుకోవాలని దేవుడ్ని ప్రార్థించేవాడిని
- అంజలి తలిదండ్రులకు అండగా ఉంటాం
- వ్యక్తిగతంగా మా ట్రస్టు నుంచి రూ.2 లక్షలు అందిస్తాం
- ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం వస్తుంది
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, హెూం మంత్రి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లాం
- అంజలి మృతికి కారకులైన వారిని ఇంటరాగేషన్ చేస్తున్నారు
- పోలీసులు సీసీ టీవీ ఫుటేజీ పరిశీలిస్తున్నారు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం: ఫార్మసీ విద్యార్థిని అంజలి మృతి బాధాకరమని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద అంజలి తల్లిదండ్రులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పరామర్శించి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంజలి సంఘటన తర్వాత తాను ఆసుపత్రికి వెళ్ళి వైద్యులను ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నానని, ఆమె కోలుకోవాలని దేవుడ్ని ప్రార్థించేవాడినని చెప్పారు.

తలిదండ్రులకు ఆమె లేని లోటు ఎవరూ తీర్చలేనిదని,వారికి తాను పూర్తిగా అండగా ఉంటానని ఇచ్చారు. వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు వ్యక్తిగతం తమ ట్రస్టు ద్వారా రూ.2 లక్షలు సాయం ప్రకటించారు. ప్రభుత్వం నుంచి రావాలసిన సాయం వస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే తాను హెూం మంత్రి అనిత దృష్టికి తీసుకు వెళ్లానని, ఆమె విచారం వ్యక్తం చేసి వెంటనే మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడారని వారు ఈ అంశాన్ని సీఎం చంద్రబాబుకు చెప్పి ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకునేందుకు చర్యలు చేపడుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు.

ఈ కేసు విషయంలో పోలీసులు చాలా పారదర్శకంగా పని చేస్తున్నారని, అంజలి మృతికి కారణమైన వ్యక్తిని ఇంటారాగేషన్ చేయడానికి కస్టడీకి అడుగుతున్నారని చెప్పారు.

ఆసుపత్రిలో సీసీ ఫుటేజీని ఐవీఆర్ ద్వారా తీసుకుని పోలీసులు పరిశీలిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వంఅన్ని క్షుణ్ణంగా చూస్తోందని ఆయన చెప్పారు. అంజలి మృతికి కారణమైన వ్యక్తికి శిక్ష పడేలా చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

అంంజలి రూమ్మేట్స్‌ను కూడా ఒక్కొక్కరిని పిలిచి వివరాలు సేకరిస్తున్నారని ఆయన తెలిపారు. అంజలి సామాజిక వర్గానికి చెందిన జనసేన రాజమండ్రి సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ, పెరికి కుల కార్పొరేషన్ చైర్మన్ కూడా దగ్గరే ఉండి ఆ కుటుంబానికి న్యాయం జరిగేందుకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు.

# సెకీ విద్యుత్ ఒప్పందం, యూజర్స్ చార్జీలు రద్దు చేయాలి

- ఒప్పందంపై అమెరికాలో నమోదైన కేసుపై ప్రభుత్వం స్పందించాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



కర్నూలు: రాష్ట్ర ప్రభుత్వం సెకీ విద్యుత్ ఒప్పందం, ప్రజలకు బారమైన యూజర్స్ చార్జీలు వెంటనే రద్దు చేయాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం నగర శివారుల్లో ఉన్న ఏపీఈఆర్సీ కార్యాలయంలో యాక్సస్ఎనర్జీ 400 మెగావాట్ల విద్యుత్ ఎస్సీడీపీఎల్ కొనుగోలు ఒప్పందంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్ర మంలో ఆయన చైర్మెన్ దృష్టికి తీసుకు వచ్చారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదానితో రాజస్తాన్ నుండి ఇక్కడకు విద్యుత్ సరఫరా చేయుటకు ఒప్పందం కుదుర్చు కోవడం దారుణ మన్నారు. ఈ ఒప్పందం వలన రాష్ట్రప్రజలపై 25 సంవత్స రాల్లో లక్షా 20వేల కోట్ల రూపాయల భారం పడుతుం దన్నారు. విద్యుత్ యూనిట్ 25 సంవత్సరాల తరువాత రూ. 6.25 పైసలు పడుతుందన్నారు. ఏపీలో సోలార్ విద్యుత్ అవకాశం ఉంటే ఆనాడు ప్రభుత్వం ఆదానితో ఎందుకు ఒప్పందం చేసుకోవాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఈ ఒప్పందం కోసం ఆదానితో రూ. 1750కోట్ల లంచం తీసుకున్నట్లు అమెరికాలో కేసు నమోదు అయిందని, అదానికి అమెరికా కోర్టు నోటీసులు కూడా ఇచ్చిందన్నారు.

ఏపీలో ఇన్ని వసతులు ఉంటే రాజస్తాన్ నుండి విద్యుత్ తీసుకోవడమేమిటని ప్రశ్నించారు. 2021లో గుజరాత్ రాష్ట్రం యూనిట్ రూ. 1.99 పై ఇస్తుంటే రాజస్తాన్తో యూనిట్ రూ. 2.49 పై ఎందుకు ఒప్పందం చేసుకోవాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. ఇది అతిపెద్దస్కాం అని వెంటనే దీనిని రద్దుచేయాలన్నారు. ఎన్నికల ముందు దీనిపై ఏపీ హైకోర్టులో ప్రస్తుత ఆర్థిక మంత్రి పయ్యావులకేశవ్ కోర్టులో కేసు వేశారని అధికారంవచ్చిన తరువాత పట్టించు కోకపోవడం దారుణమన్నారు.



సీపీఐ తరపున మేము కేసు వేశామన్నారు. ఏపీ ఈఆర్సీ పరువు కాపాడాలని, వెంటనే సెకి ఒప్పందం రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల ముందు అప్పటి ప్రభుత్వం ఇష్టాను సారంగా వేసిన యూజర్చార్జీలు తమ ప్రభుత్వం వస్తే విద్యుత్చార్జీలు పెంచమని,యూజర్స్ చార్జీలు తగ్గిస్తామన్న చంద్రబాబు నాయుడు సెకి ఒప్పందం వెంటనే రద్దుచేయాలని, యూజర్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఏపీఈఆర్సీ చైర్మెన్ పీవీఆర్ రెడ్డికి సమస్యలు వివరించి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారుమహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షకార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి, నగర కార్యదర్శి భారతి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు వెంకటేష్, అటోవర్కర్స్ యూనియన్ నాయకులు ఈశ్వర్, క్రిష్ణారెడ్డి, నల్లన్న రాముడు, కుమార్,, మల్లిఖార్జున ,రామాం జినేయులు, ప్రభాకర్ సీపీఐ,ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.







# ఒక వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం

- సమపాళ్ళలో అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది
- అన్ని వర్గాలు అభివృద్ధి చెందేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి సాగుతుంది
- త్వరలోనే గార్మెంట్స్ పరిశ్రమకు శంకుస్థాపన
- బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత

పెనుకొండ: అభివృద్ధి ఒకవైపు, మరోవైపు సంక్షేమం సమపాళ్ళలో అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి సవిత అన్నారు. పెనుకొండ మండలం నాగులూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మొదటగా జలజీవన్ మిషన్ పథకం కార్యక్రమంలో భాగంగా నాగులూరు గ్రామంలో నూతన బోరు వేయటానికి పూజ చేశారు అనంతరం 1 కోటి 5 లక్షల రూపాయలతో పూర్తి చేసిన సిసి రోడ్డు ప్రారంభించిన మంత్రి సవిత.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజలు కలలకు ప్రతిరూపంగా, వారి ఆశలు నేరవేర్చే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం అని మంత్రి సవిత అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరుస్తూ వస్తున్నామని,ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న గ్రామీణ రహదారులను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాట కోసం రాష్ట్రంలో అనేక రకాల ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మాటకు కట్టుబడి ప్రతి హామీని కూటమి ప్రభుత్వం



అమలు చేస్తోందన్నారు. వృద్దులు, వితంతువులు, వికలాంగులకు ప్రతి సారి టిడిపి హయాంలోనే ఫించన్ పెంచడం జరిగింది.

గతంలో ఎన్టీఆర్ మొదలుకొని ఇప్పుడు చంద్ర బాబు నాయుడు వరకూ 200 నుండి 1000 నుండి 2000 వరకూ ఫించన్ ను పెంచిన ఘనత టిడిపికే దక్కుతుంది. 2వేల నుండి 3వేలు తీసుకుని రావడానికి ఐదేళ్ళు పట్టినప్పటికీ పూర్తిగా అమలు చేయలేక పోయారని తెలిపారు. 3 వేల నుండి 4వేలు పెంచ డంతో పాటుగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకూ 3 నెలలకు వెయ్యి వెయ్యి కలిపి 3 వేల రూపాయలు ఇచ్చి ఫించన్ పంపిణీలో చరిత్ర సృష్టించడం జరిగిందన్నారు.

అన్ని వర్గాల వారిని అభివృద్ధి చేందేలా కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందని మంత్రి తెలిపారు. త్వరలోనే పెనుకొండ ,రొద్దం పరిసర ప్రాంతాలలో మహిళలకు ఉపాధి కోసం గార్మెంట్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తామని పరిశ్రమ స్థాపన కోసం స్థల పరిశీలన కూడా జరుగుతోందని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్ అవార్డు గ్రహీత జెస్సీరాజ్ సీఎం చంద్రబాబు నాయుడుని సచివాలయంలో కలిశారు. ఇటీవల తైవాన్‌లో జరిగిన అంతర్జాతీయ తైవాన్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో రెండు గోల్డ్, ఒక సిల్వర్, ఒక బ్రాంజ్ మెడల్‌ను జెస్సీరాజ్ సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో జెస్సీరాజ్ సీఎంను కలవగా అభినందించారు.చిత్రంలో తెలుగుమహిళ రాష్ట్ర నేత పద్మాచౌదరి కూడా ఉన్నారు.

నరసరావుపేటలో శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు స్థానిక 25వ వార్డు పెద్దచెరువులో పర్యటించారు. సైడ్ కాలువలలో పూడికను తీశారు సైడ్ కాలువల వద్ద పెరిగిన పిచ్చి మొక్కలు గడ్డిని తొలగించారు.



# బట్టబయలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫెవికాల్ బంధం

- మొన్న డీలిమిటేషన్ పేరుతో ఒక్కటయ్యారు
- నిన్న వక్ఫ్ బోర్డు బిల్లుపై కాంగ్రెస్ తో కలిసి కేంద్రానికి వ్యతిరేకంగా ఓటేశారు
- ఈరోజు మజ్లిస్‌ను గెలిపించేందుకు రెండు పార్టీలు పోటీకి దూరమయ్యాయి
- ఇక బీఆర్ఎస్ అవినీతి కేసుల సంగతి సరేసరి... నీరుగార్చేశారు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయంటూ భారతీయ జనతా పార్టీ చేస్తున్న ఆరోపణలు నిజమేనని తేలిపోయింది. ఆ రెండు పార్టీల మధ్య ఫెవికాల్ బంధం కొనసాగుతోంది. డీలిమిటేషన్ పేరుతో మొన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనయ్. త్వరలో తెలంగాణలో కలిసే బహిరంగ సభను నిర్వహించబోతున్నయి.

ఈ బహిరంగ సభ ఏర్పాట్లు రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నయ్. ఎవరిని పిలవాలో కలిసే డిసైడ్ చేస్తున్నాయి. అట్లాగే నిన్న పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై నిర్వహించిన ఓటింగ్ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా



ఓటేసినయ్.

ఈరోజు జీహెచ్ ఎంసీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ కు చివరి రోజు. అయినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను నిలబెట్టకుండా మజ్లిస్ అభ్యర్థికి మద్దతుగా నిలిచాయి. ఇక అవినీతి కేసుల సంగతి సరే సరి. ఎన్నికలకు ముందు కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు అవినీతికి పాల్పడ్డారని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసహా కాంగ్రెస్ నాయకులంతా కోడైకూశారు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందం, ధరణి పోర్టల్ లో వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.

ఫార్ములా ఈ రేసులో కేటీఆర్ అవినీతి చేశారని పదేపదే ప్రచారం చేశారు. అధికారంలోకి రాగానే కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపుతామని కాంగ్రెస్ నేతలు... తీరా గెలిచాక డబ్బు సంచులకు అమ్ముడుపోయి బీఆర్ఎస్ తో కుమ్మకై అవినీతి కేసులన్నీ నీరుగారుస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?

ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడంవల్ల గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీలు పోటీ చేయాల్సిన 30 చోట్ల మజ్లిస్ పోటీ చేసి గెలిచింది.

ఇప్పుడు బీసీ జాబితా ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడంవల్ల విద్య, ఉద్యోగాల్లో బీసీలకు తీరని అన్యాయం జరగబోతోంది. ఈ రెండు పార్టీలు కలిసి హైదరాబాద్‌ను మజ్లిస్ పార్టీ చేతుల్లో పెట్టడానికి సిద్ధమయ్యాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలు, కుమ్మక్కు రాజకీయాలపై తెలంగాణ సమాజం ఆలోచించాలని కోరుతున్నా.

# మంగళగిరిలోని మెజార్టీయే నా బలం!

**మొదటి పేజీ తరువాయి..**

నిర్ణయం తీసుకున్నా. నాకు పరిచయం లేని నియోజకవర్గంలో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నా. ఆ నియోజకవర్గం పేరే మంగళగిరి. ఆనాడు అతి తక్కువ సమయం ఉన్నందున నేనేంటో మీకు తెలియలేదు. మీరేంటో నేను తెలుసుకోలేకపోయా. నేనొచ్చిన 20 రోజులకే ఎన్నికలు ముగిశాయి. 5,300 ఓట్ల తేడాతో ఆనాడు నేను ఓడిపోయా. ఈ ఓటమి బాధకలిగించింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసిపెంచింది. కష్టపడి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని ఆనాడు నిర్ణయించుకున్నా. ఏ మెజార్టీతో ఓడిపోయానో దానిపక్కన సున్నా పెట్టుకుని గెలవాలనే లక్ష్యంతో ఓడిపోయిన మరుసటి రోజు నుంచి మీకోసం పనిచేశా.

### 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం

తెలుగుదేశం పార్టీ నాయకత్వంతో మంగళగిరిలో దాదాపు 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ఎన్టీఆర్ సంజీవని పేరుతో తాడేపల్లి, మంగళగిరితో క్లినిక్ తో పాటు దుగ్గిరాలలో మొబైల్ క్లినిక్ పెట్టి ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాం. ఇప్పటికీ మందులు కూడా అందిస్తున్నాం. నీటి సమస్య ఉంట వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు అందించాం. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణ అందించాం. ఇంట్లో పెళ్లి జరిగితే కొత్త బట్టలు పెట్టాం. నిరుపేద కుటుంబాలు సొంత కాళ్లపై నిలబడాలనే ఆలోచనతో తోపుడు బండ్లు అందించాం. మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం కోసం కుట్టుమిషన్ శిక్షణ అందించడంతో పాటు వారికి కుట్టుమిషన్లు కూడా పంపిణీ చేశాం. కోవిడ్ సమయంలో ఆక్సిజన్, మందులు సరఫరా చేశాం. అమెరికా డాక్టర్ల ద్వారా ఆన్ లైన్ లో చికిత్స కూడా అందించాం. అవసరమైన మందులు ఇచ్చాం.

### ప్రత్యర్థులకు దిమ్మతిరిగేలా 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారు

2024లో జరిగిన ఎన్నికల్లో అందరికీ దిమ్మతిరిగే విధంగా 91వేల ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించారు. శాసన సభకు పంపించారు. 2024 ఎన్నికల ముందు రచ్చబండ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రజలను కలిశాం. అక్కడ పార్టీ జెండాలు, బ్యాక్ డ్రాప్ లు లేవు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని ఆనాడు స్పష్టమైన హామీ ఇచ్చా. రెండున్నర దశాబ్దాల కల అయిన శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఆనాడు ప్రజలు నన్ను కోరారు. మూడు విడతలుగా ఇంటి పట్టాలు అందిస్తామని చెప్పా. సులభంగా చేసే వాటిని ప్రభుత్వ నిర్ణయం మేరకు మొదటి విడతగా అందిస్తాం.ఎండోమెంట్ భూములు, రైల్వే భూముల విషయంలో కొంచెం సమయం పడుతుందని చెప్పా. అతి కష్టమైన పని కాలువ, అటవీ భూముల్లో నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వడం. అందరితో చర్చించేందుకు రెండు, మూడేళ్ల సమయం పడుతుందని, కానీ నేను చేసి తీరతానని ఆనాడు హామీ ఇచ్చా.

### మార్కెట్‌లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై శాశ్వత హక్కు

ప్రజాప్రభుత్వం ఏర్పడి 10 నెలలైంది. పది నెలల్లో మొత్తం ఎన్యూమరేషన్ చేశాం. ఇంటి కొలతలు తీశాం. అధికారులు, అన్ని పార్టీల నాయకులు వచ్చారు. కొలతలు తీసి వివరాలు కనుక్కున్నారు. తర్వాత నేనే స్వయంగా రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ముఖ్యమంత్రి తో అనేకసార్లు చర్చించి, ఏకంగా కేబినెట్ కు తీసుకెళ్లి, కేబినెట్ ఆమోదం తెలిపిన తర్వాతనే ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. అందరూ ఒక్కసారి గుండెపై చేయిపెట్టి ఆలోచించాలి. గత రెండున్నర దశాబ్దాల కల ఇది. అనేక మంది నాయకులను మీరు కలిశారు. జిరాక్స్ ప్రింటింగ్ లకే ఎక్కువ ఖర్చు అయింది. అలాంటిది మేం కష్టపడి, మీ దగ్గర బాటిల్ నీళ్లు కూడా తాగకుండా, మీ కోసం కష్టపడి, అవినీతికి తావులేకుండా ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. మొదటి విడతలో మార్కెట్ లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై శాశ్వత హక్కు కూటమి ప్రభుత్వం అందజేస్తోంది.

### ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పా

నాకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పా. వంద పడకల ఆసుపత్రి కోసం కేబినెట్ లో అడిగితే ఎవరూ కాదనలేకపోయారు. దానికి కారణం.. మీరు నాకిచ్చిన మెజార్టీ. దేవాలయ అభివృద్ధికి నిధులు అడిగితే కాదనలేకపోయారు. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ గ్యాస్, భూగర్భ వాటర్.. చివరకు భూగర్భ కరెంట్ కూడా మంగళగిరిలో వచ్చే రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తాం. దీనికి కారణం మీరు నాకిచ్చిన మెజార్టీ. మీరు నాపైనా భరోసాతో గెలిపించారు. నాపై బాధ్యత పెట్టారు. అహర్నిశలు మీ గురించే ఆలోచిస్తున్నా. మీ తరపున పనిచేస్తున్నా. చేయాల్సిన అనేక కార్యక్రమాలు ఉన్నాయి.

### మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా కూటమి పరిష్కరిస్తుంది

ఓ వైపు సూపర్ సిక్స్ కార్యక్రమాలతో పాటు మంగళగిరిలో పార్క్ లు, చెరువుల అభివృద్ధితో పాటు కల్యాణ మండపాలు, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, హ్యాండ్ లూమ్ క్లస్టర్ ఏర్పాటుచేసి నేనిచ్చిన హామీలు నిలబెట్టుకుంటా. వంద పడకల ఆసుపత్రికి ఏప్రిల్ 13 న శంకుస్థాపన చేసి ఏడాదిలో ఏప్రిల్ 13, 2026న ప్రారంభిస్తాం. కూటమి ప్రభుత్వంలో మేం అందరం మీ కోసం వచ్చాం, మీకు సేవ చేసేందుకు వచ్చాం, మీకోసం పోరాడేందుకు వచ్చాం. అహర్నిశలు మీ కోసం కష్టపడతాం. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

### కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని బాబుకి చెప్పా

ఎన్నికలప్పుడు అందరం సర్వేలు చేస్తాం. సర్వేలో కుప్పం కంటే మంగళగిరి వెనుకబడి ఉంది. ఎంతపని చేశావు.. మంగళగిరి వెనుకబడి ఉందని బాబు చెప్పారు. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని బాబు కి ఆనాడు చెప్పా. అప్పుడు ఎగతాళి చేశారు. కుటంబ సభ్యులం అందరం ఉన్నాం.

మీరెప్పుడైతే మెజార్టీ చూపించారో, బాబు డిసైడ్ అయిపోయి కష్టపడ్డారని ప్రశంసించారు. మీ దగ్గర నుంచి మిగతా నియోజకవర్గాలు నేర్చుకోవాలని చెప్పారు. దానికి కారణం మీరు నాపై చూపించిన ప్రేమ, అభిమానం. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తానని చెప్పారు.

# స్వయం ఉపాధి పథకాలకు 9 వేల కోట్లు కేటాయించడం చరిత్ర

- అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశం, ప్రపంచంతో పోటీపడే విధంగా ప్రణాళికలు
- నిరుద్యోగ యువతీ యువకుల ఆశలు నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వ అండ
- యువతకు ఉద్యోగాలు కల్పించడం వల్లనే తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం
- 59 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిది
- ఫ్యూచర్ సిటీ నిర్మాణం, ఐటీ సెక్టార్ విస్తరణతో లక్షల మంది ఉపాధికి బాటలు
- వై టి పి ఎస్ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తామని మాట ఇచ్చాం, నెరవేర్చాం
- గత పాలకుల నిర్లక్ష్యంతో ఉద్యోగ అవకాశాలు కోల్పోయిన చాలా మంది వై టి పి ఎస్ నిర్వాసితులు
- సైబర్ గార్డెన్లో అర్హులైన వైటిపిఎస్ నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్:** నిరుద్యోగ యువతీ యువకుల ఆశల నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

హైదరాబాద్ సైబర్ గార్డెన్‌లో శుక్రవారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల కోటాలో ఉద్యోగాలు పొందిన జూనియర్ అసిస్టెంట్, జూనియర్ ప్లాంట్ అటెండెన్స్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్, హౌస్ కీపర్స్‌తో పాటు టీజీపీఎస్సీ ద్వారా ఆర్థిక శాఖలో నూతనంగా నియామకమైన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్‌కు నియామక పత్రాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందజేశారు.

"ప్రజా ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ, యువకుల కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే మా అందరికీ ఉద్యోగాలు వస్తాయి. వచ్చినటువంటి ఉద్యోగాల ద్వారా మా కుటుంబాల ఆర్థికంగా నిలబడటమే కాదు, ఆత్మగౌరవంతో బతకడానికి ఒక ఉపాధి దొరుకుతుందని దశాబ్దాల పాటు పోరాటం చేసిన నిరుద్యోగ యువతీ యువకులందరికీ ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, వాళ్ళందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమంలో ముందుంటుందని స్పష్టంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పమని చెప్పిన సందేశాన్ని" మీ అందరికీ ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆశించి పోరాడిన యువతకు ఉద్యోగాలు కల్పించడం వల్లనే తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం ఉంటుందన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 59 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ నియామక పత్రాలు



అందించి ప్రజలకు సేవ చేసే అవకాశం ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందన్నారు.

ఉద్యోగ అవకాశాలు పొందలేని నిరుద్యోగ యువతీ యువకుల కోసం 9 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి పథకాలు అందించడానికి రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించామన్నారు. నా రాజకీయ జీవితంలో, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు ఒకే సంవత్సరం స్వయం ఉపాధి పథకాల కోసం 9 వేల కోట్ల రూపాయలు కేటాయించడం చరిత్రలో లేదన్నారు.గత ప్రభుత్వం మాదిరిగా ప్రకటన చేయడం, వదిలేయడం లాంటి పని చేయకుండా రాజీవ్ యువ వికాస పథకం ప్రకటనకు ముందే దరఖాస్తుల ప్రక్రియ, లబ్ధిదారుల ఎంపిక, సాంక్షన్, గ్రౌండింగ్ చేసేంత వరకు క్యాలెండర్ ఫిక్స్ చేసి ముందుగానే ప్రకటించమన్నారు.

లక్షల మంది యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పించడానికి హైదరాబాద్ నగరంలో ఐటీ సెక్టర్, నాలెడ్జ్ వ్యవస్థలను ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. నాడు కొండలు గుట్టలు ఖాళీ ప్రదేశాలుగా ఉన్న హైటెక్ సిటీ ప్రాంతంలో ఐటి సెక్టార్ నెలకొల్పడానికి ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వేసిన పునాదులు, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు కూడా ఐటి సెక్టార్ ను అభివృద్ధి చేయడంతో ఈరోజు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారడం వల్ల ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు ఉన్న సంస్థలు ఇక్కడికి వచ్చి కంపెనీలు పెట్టడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని వివరించారు.

హైదరాబాద్ నగరాన్ని విస్తరించడానికి ప్రజా ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ నిర్మాణం అందులో స్కిల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు హైదరాబాద్ నగర అభివృద్ధికి మౌలిక వసతులు కల్పన కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు.

ప్రపంచంలో పేరు ప్రఖ్యాతి పొందిన సంస్థలను తీసుకొచ్చి హైదరాబాద్ నగరాన్ని విస్తరించడంతో పాటు లక్షల మంది యువతకు ఉపాధి కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి లక్ష 84 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఎంవోయూ చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఔటర్ రింగ్ రోడ్- రీజినల్ రింగ్‌రోడ్ మధ్యన చేయాల్సిన అభివృద్ధి పట్ల ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రగతి నిరోధకులు చేస్తున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉంటూ నిరుద్యోగ యువతీ యువకులు అభివృద్ధి వైపు ముందుకు వెళ్లాలని సూచించారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశం, ప్రపంచంతో పోటీపడే విధంగా ప్రణాళికలు తయారు చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్తు మంత్రిమండలి ముందుకెళ్తున్నదని వివరించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యో గాలు ఇస్తామని చెప్పిన గత పాలకులు చాలా సంవత్సరా లుగా ఇవ్వకపోవడంతో చాలా మందికి వారి వయసు కూడా దాటిపోయి ఉద్యోగ ఆరాధన కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ప్రొడక్షన్ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్‌కు ప్రజాభిప్రాయ సేకరణ చేయించి, అనుమతులు తీసుకొచ్చి పనులు మొదలుపెట్టి పూర్తి చేశామన్నారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులు పూర్తి చేయడానికి అధికారులకు క్యాలండర్ ఫిక్స్ చేసి వారం, 15 రోజులు, నెల వారీగా సమీక్షలు చేసి పనులు పూర్తి చేయించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్లాంటును ప్రారంభించామన్నారు.



# రోడ్ల ప్రారంభోత్సవం

**దర్శి, మహానాడు:** దర్శి పట్టణంలోని 19, 20 వార్డు, 12 వార్డు లలో కోటి యాభై లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్లను శుక్రవారం దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభోత్సం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యుడు నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, మున్సిపల్ అధికారులు ఉన్నారు.



గుంటూరులో సఖి నివాస్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆహ్వానం మేరకు వారి నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై చర్చించుకున్నారు.



నందిగామ నియోజకవర్గం, చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో ఈనెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన ఉన్న సందర్భంగా ఏర్పాట్లపై స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్యతో కలిసి ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది.

| S No | Constituency | AMC | Name of the Chairman | Party |
|---|---|---|---|---|
| 1 | Tuni | Tuni | Ankamreddy Satya Venkata Suryanarayana (Ramesh) | TDP |
| 2 | Raptadu | Raptadu | B.Sudhakar Chowdary | TDP |
| 3 | Prathipad | Prathipad | Baddi Mani | TDP |
| 4 | Pedana | Pedana | Bhimuni Anantalakshmi | JSP |
| 5 | Gudivada | Gudivada | Chatragadda Ravi Kumar | TDP |
| 6 | Nagari | Puttur | D.S.Ganesh | TDP |
| 7 | Darsi | Darsi | Daram Nagaveni | TDP |
| 8 | Payakaraopet (SC) | Payakaraopeta | Devara Satyanarayana | TDP |
| 9 | Gannavaram | Gannavaram | Garikapati Siva Shankar | JSP |
| 10 | Vemuru (SC) | Vemuru | Gottipati Jaya Venkata Purna Kumari | TDP |
| 11 | Parchur | Parchur | Gunji Venkatrao | TDP |
| 12 | Vinukonda | Ipur | Jarapala Ramulu Bai | TDP |
| 13 | Undi | Undi | Juttuga Nagaraju | JSP |
| 14 | Vizianagaram | Vizianagaram | Karrothu Venkata Narsingarao | TDP |
| 15 | Palacole | Palakole | Kodi Vijaya Bhaskar | TDP |
| 16 | Kothapeta | Alamuru | Kothapalli Venkatalakshmi | JSP |
| 17 | Chirala | Chirala | Kowtharapu Janardhana Rao | TDP |
| 18 | Bhimili | Bheemunipatnam | Kurimina Rama Swamy Naidu | JSP |
| 19 | Santhanuthalapadu (SC) | Maddipadu | Mannam Rajeswari | TDP |
| 20 | Repalle | Repalle | Mathi Anuradha | TDP |
| 21 | Vinukonda | Vinukonda | Meesala Murali Krishna | TDP |
| 22 | Narasaraopet | Rompicherla | Mondithoka Rani | TDP |
| 23 | Peddapuram | Peddapuram | Nune Manga Lakshmi | TDP |
| 24 | Repalle | Kuchinapudi | Ogiboyina Venkateswara Rao | TDP |
| 25 | Gajapathinagaram | Gajapathinagaram | P.V.V.Gopal Raju | TDP |
| 26 | Narasannapeta | Narasannapeta | Pagoti Uma Maheswari | TDP |
| 27 | Rajam | Rajam | Pogiri Krishnaveni | JSP |
| 28 | Giddalur | Cumbum | Punuru Bhupal Reddy | TDP |
| 29 | Jammalamadugu | Yerraguntla | Ramireddypalli Nagaraju | BJP |
| 30 | Tiruvuru (SC) | Tiruvuru | Regalla Lakshmi Anitha | TDP |
| 31 | Kamalapuram | Kamalapuram | Sirigireddy Raghavareddy | TDP |
| 32 | Narasannapeta | Jalumuru | Tarra Balaram | TDP |
| 33 | Addanki | Santamaguluru | Telaprolu Ramesh | TDP |
| 34 | Rayadurgam | Rayadurg | Undala Hanumantha Reddy | TDP |
| 35 | Mangalagiri | Duggirala | Unnam Jhansi Rani | TDP |
| 36 | Nandikotkur (SC) | Nandikotkur | Veeram Prasada Reddy | TDP |
| 37 | Gopalapuram (SC) | Gopalapuram | Yaddanapudi Brahma Raju | TDP |
| 38 | Kanigiri | Kanigiri | Yarava Ramadevi | TDP |

# కొనసాగుతున్న 'నామినేటెడ్'!

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల పంపకం కొనసాగుతోంది. ఇటీవల 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించగా, శుక్రవారం మరో 38 కమిటీలకు ప్రభుత్వం నియామకాలు చేసింది. ఇందులో 31 టీడీపీకి, 6 జనసేనకు, ఒకటి బీజేపీకి దక్కింది. త్వరలోనే మిగతా కమిటీలకు ఛైర్మన్లను ప్రకటిస్తామని కూటమి ప్రభుత్వం వెల్లడించింది. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 218 మార్కెట్ కమిటీలు ఉన్నాయి.


ఢిల్లీ: పార్లమెంట్‌లో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని కలిసిన కాంగ్రెస్ మహిళా ఎంపీలు. ఈ సందర్భంగా ఆమె వారితో చాలాసేపు ముచ్చటించారు. వారి పనితీరు అడిగి తెలుసుకున్నారు. అటు మహిళా కాంగ్రెస్ ఎంపీలు సైతం, తమ పార్టీ ప్రియతమ నేత సోనియాను కలవడం ఆనందంగా ఉందన్నారు. చిత్రంలో వరంగల్ ఎంపి కడియం కావ్య కూడా ఉన్నారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 05, ఏప్రిల్ 2025 ||



## నవీన్‌చంద్ర ఇన్వెస్టిగేటివ్ ఎలా ఉండబోతుందంటే?



తెలుగు, తమిళ సినిమాల్లో ప్రేక్షకాదరణ పొందిన ట్యాలెంటెడ్ యాక్టర్ నవీన్ చంద్ర అప్ కమింగ్ బైలింగ్వల్ థ్రిల్లర్ 'లెవెల్' లో లీడ్ రోల్ లో నటించారు. గతంలో సుందర్ సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మంచి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది. ఎ.ఆర్. ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ వేసవిలో మే 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్ ఒక ఇంటెన్స్ కథనాన్ని ప్రజెంట్ చేస్తోంది. నవీన్ చంద్ర, శశాంక్, ఆడుకలం నరేన్ పోలీసులుగా, ముసుగు ధరించిన వ్యక్తిగా ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్ చాలా క్యురియాసిటీని పెంచుతోంది. సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్‌లో నటించిన రేయా హరి, ఎలెవెన్‌లో కథానాయికగా నటించింది.



## తెలంగాణ గవర్నర్‌తో 'సోదరా' టీం

క్యాన్స్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకం పై సంపూర్ణేష్ బాబు, సంజోష్ హీరోలుగా, బాబు మోహన్, ప్రాచీబంసాల్, ఆర్తి గుప్తా ప్రధాన పాత్రలో మోహన్ మేనం పల్లి దర్శకత్వంలో చంద్ర చాగండ్ల నిర్మిస్తున్న అన్నదమ్ముల అనుబంధ కుటుంబ కథ చిత్రం "సోదరా". ఈ చిత్రం అని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుంది. కాగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మగారిని సంపూర్ణేష్ బాబు, సంజోష్, దర్శకుడు మోహన్ మేనం పల్లి మరియు ఇతర సోదర టీమ్ సభ్యులు ఇటీవల గౌరవప్రదంగా కలిశారు. వారిని కలిసి సోదరా చిత్ర విశేషాలు తెలియజేసి "ఏప్రిల్ 25న మా సోదరా చిత్రం విడుదల అవుతుంది, మా చిత్రాన్ని తప్పక చూడాలి" అని విన్నపించుకున్నారు యూనిట్ సభ్యులు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చిత్ర కథ విన్నీ "ఇలాంటి పల్లెటూరి కుటుంబ కథలు, అన్నదమ్ముల విలువలు ఖచ్చితంగా తెలుగు ప్రేక్షకులకి అందించాలి, ఇలాంటి చిత్రాలు మంచి విజయం సాధించాలి అని కొనియాడారు. ఆయన సోదరా చిత్రాన్ని తప్పక చూస్తాను" అని భరోసా ఇచ్చారు.



## సింగిల్ నుంచి ఫస్ట్ మెలోడీ

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యాఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. వేసవిలో విడుదల కానున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఫస్ట్ సింగిల్- శిల్పి ఎవరో రిలీజ్ చేయడంతో మ్యూజిక్ ప్రమోషన్స్ ని స్టార్ట్ చేశారు. విశాల్ చంద్ర శేఖర్ సంగీత దర్శకుడిగా తన వెర్సటాలిటీని ప్రజెంట్ చేసే ఒక సోల్ ఫుల్ రొమాంటిక్ మెలోడీని కంపోజ్ చేశారు. శ్రీమణి రాసిన సాహిత్యం, హీరో శ్రీ విష్ణు తన జీవితంలోని ఇద్దరు స్పెషల్ అమ్మాయిలు కేతిక శర్మ, ఇవానా ఈ పాటలో కనిపిస్తారు. యాజిన్ నిజార్ సోల్ ఫుల్ వోకల్స్ తో సాంగ్ ని అలపించారు. బ్యూటీఫుల్ విజువల్స్ తో కూడిన ఈ సాంగ్ లో శ్రీ విష్ణు క్యారెక్టర్ చార్మ్ అద్భుతంగా వుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ఆర్ వేల్ రాజ్, ఎడిటింగ్ ప్రవీణ్ కెఎల్. ఆర్ట్ డైరెక్టర్ చంద్రిక గొర్రెపాటి. చసింగిల్ మూవీ మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది.



## కృష్ణకాంత్ లిరిక్స్‌తో 'చౌర్య పాఠం' సాంగ్

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్. నాగ చైతన్య ప్రమోషనల్ సాంగ్ లాంచ్ చేశారు. అలాగే ఆడ పిశాచం సాంగ్ వైరల్ అయ్యింది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఈ సినిమా నుంచి 'ఒక్కసారిగా' సాంగ్ లాంచ్ చేశారు. దావ్‌జాండ్ ఈ సాంగ్ లవ్లీ మెలోడీగా కంపోజ్ చేశారు. అనురాగ్ కులకర్ణి సాంగ్ ని పాడిన విధానం మరింత ఆకట్టుకుంది. కృష్ణ కాంత్ రాసిన లిరిక్స్ బ్యూటీఫుల్ గా వున్నాయి. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. ఈ సాంగ్ ఇన్స్‌టెంట్ హిట్ గా నిలిచింది.

ఈ చిత్రంలో పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటిస్తుండగా, రాజీవ్ కనకాల, మస్త్ అలీ ముఖ్యమైన కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మరో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ ఈ కథను సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని రాశారు.



## 'ఒక బృందావనం" కాన్సెప్ట్ అలరిస్తుందా?

ఈ మధ్య కాలంలో హృదయానికి హత్తుకునే సాహిత్యంతో.. మనసును తాకే స్వరాలతో.. మైమరిపించే నేపథ్య గానంతో వచ్చే పాటలు చాలా అరుదుగా ఉంటున్నాయి. సరిగ్గా ఇలాంటి ఓ బ్యూటిఫుల్ అండ్ హార్ట్‌టచ్చింగ్ సాంగ్ ఒకటి 'ఒక బృందావనం' నుంచి విడుదలైంది. పసి పసి తనమే...ఎలా.. పరుగులు తీసే ఏరులా అని కొనసాగే ఈ పాటకు ప్రముఖ గీత రచయిత ఆస్కార్ అవార్డ్ విన్నర్ చంద్రబోస్ సాహిత్యాన్ని అందించారు. చిన్మయ శ్రీపాద ఆలపించిన ఈ పాటకు సన్ని అండ్ సాకేత్ స్వరాలను అందించారు. నూతన నటీనటులు బాలు, షిన్నోవాలతో పాటు శుభలేక శుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూప లక్ష్మి, సాన్విత, కళ్యాణి రాజు, మహేంద్ర, డి.డి. శ్రీనివాస్ మరియు ఇతర సీనియర్ నటీనటులు ఈ చిత్రంలో నటించారు! బొత్స సత్య దర్శకత్వంలో కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ " అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న చిత్రమిది. తాజాగా విడుదల చేసిన ఈ పాట అందరి హృదయాలకు హత్తుకుంటుంది.

ఎంతో హాయిగా కొనసాగే ఈ పాట థియేటర్‌లో ప్రేక్షకులకు కూడా మంచి అనుభూతినిస్తుంది. ఈ చిత్రంలో వినో దంతో పాటు మంచి అర్థవంతమైన సందేశాన్ని కూడా ఈ చిత్రంలో జోడించాం. నిర్మాణానంతర పనులు జరుపుకుంటోన్న మా చిత్రం ఆడియోను ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. త్వరలోనేట్రైలర్‌ను తీసుకవస్తాం. తప్పకుండా కొత్తదనం కోరుకునే ఆడియన్స్‌కు మా చిత్రం తప్పకుండా నచ్చుతుంది' అన్నారు.

## 'డియర్ ఉమ' ఏ కథతో రాబోతుందంటే?

ఆడియన్స్ ప్రస్తుతం రెగ్యులర్ ఫార్మాట్ చిత్రాల కంటే.. డిఫరెంట్ కంటెంట్, కాన్సెప్ట్ చిత్రాలను చూసేందుకు ఇష్టపడుతున్నారు. కొత్త పాయింట్‌ను ప్రేక్షకులు కోరుకుంటున్నారు. అలాంటి ఓ కొత్త పాయింట్‌తో ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీగా 'డియర్ ఉమ' చిత్రం తెరకెక్కింది. తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా చేసిన ఈ చిత్రం ప్రస్తుతం ఆడియెన్స్ ముందుకు రానుంది. అలా మల్టీ టాలెంటెడ్ తెలుగమ్మాయి సుమయ రెడ్డి ఈ మూవీని సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్ మీద నిర్మించారు. ఇందులో సుమయ రెడ్డి, పృథ్వీ అంబర్ జంటగా నటించారు. ఈ మూవీకి నిర్మాతగా సుమయ రెడ్డి.. లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144